www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 12- 12 - 2024 | సంపుటి : 21 | సంచిక : 83 | పేజీలు : 12 + 12వెల : రూ. 7/-

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



అధికారులకు

## డిప్యూటీ సీఎం స్ట్రాంగ్ వార్నింగ్

**అమరావతి, (నినాదం:** అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బుధవారం జరిగిన ఏపీ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ స్మగ్లింగ్‌పై విజిలెన్స్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.


ఆఖరికి పెట్రోల్‌లో కూడా కల్తీ పెరిగిపోతోందని, స్వయానా మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి సీజ్ చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఇలాంటి కల్తీలపై చర్యలు తీసుకోవాలని, లేదంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుకను స్ట్రీమ్ లైన్ చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఇన్నేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం 10 లక్షల కోట్ల అప్పులు పాలైందని, అధికారులకు కనీసం జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు నాయుడు డైనమిక్ లీడర్ షిప్‌లో ఏపీలో సుస్థిర పాలనను అందిచేందుకు అంతా సహకారం అందించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

# అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశాలు

### విధులపై సలహాలు, సూచనలు
### కలెక్టర్లతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశం

- హార్డ్ వర్క్ ముఖ్యం కాదని.. స్మార్ట్ వర్క్ కావాలి..
- ఇంకా వైఎస్సార్‌సీపీ వాసనలు పనిచేస్తున్నాయి..
- వైజాగ్‌లో గూగుల్ ఏర్పాటు..
- బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట....




**అమరావతి, (నినాదం:**

ప్రతి సంక్షోభంలో అవకాశాలు ఉంటాయని, సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వమని, ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. బుధవారం కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయత్నాలు చేసిన వెంటనే ఫలితాలు రావని, నిరంతరం ప్రయత్నిస్తుంటేనే ఫలితాలు వస్తాయని అన్నారు. విశాఖలో గూగుల్ ఏర్పాటుకు ఎంవోయూ కుదిరిందని, మంత్రి లోకేష్ కృషితో గూగుల్ ఏర్పాటుకు మార్గం సుగమం అయిందని చంద్రబాబు అన్నారు. గూగుల్ ఎంవోయూతో విశాఖలో అధిక అభివృద్ధి జరుగుతుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఇంకా వైఎస్సార్‌సీపీ వాసనలు పనిచేస్తున్నాయి..

ఇంకా వైఎస్సార్‌సీపీ వాసనలు పనిచేస్తున్నాయని, కేంద్రం ఇచ్చిన డబ్బులు డైవర్ట్ చేసారని.. వాటికి యూసి ఇచ్చి డబ్బులు తెస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏపీ రాజధాని అమరావతిని సెట్ చేశామని, కేంద్రం రూ. 15 వేల కోట్లు ఇచ్చిందని, బయటనుండి రూ. 16 వేల కోట్లు తెస్తున్నామని తెలిపారు. అమరావతికి రూ.31 వేల కోట్లు మొబలైజ్ చేశామని, ఫైనల్‌గా తొలిదశకు రూ.50 వేల కట్లు కావాలన్నారు. పెన్షన్‌ను 3 నెలలు పాటు క్యారీ ఫార్వర్డ్ చేస్తున్నామని, దేశంలోనే ఎక్కు వ పెన్షన్‌లు ఇచ్చే రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. రూ. 33 వేల కోట్ల పించన్లు ఇస్తున్నామని, దీపం 2 కింద 40 లక్షల మందికి సొమ్ములు చెల్లించామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### స్మార్ట్ వర్క్ కావాలి

హార్డ్ వర్క్ ముఖ్యం కాదని.. స్మార్ట్ వర్క్ కావాలని.. ఓటే దేశాన్ని కాపాడుతుందని, ప్రజాస్వామ్యం లేకపోతే నియంతృత్వం వస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసక పాలన తర్వాత ఏపీలో పునర్నిర్మాణం జరుగుతోందని, ప్రభుత్వ విజన్ , డైరెక్షన్ కలెక్టర్‌లకు తెలియజేయడం ఈసమావేశం ముఖ్య ఉద్దేశమని అన్నారు. నాశనం జరిగాక దాన్నితిరిగి నిర్మించినప్పుడు, హార్డ్ వర్కు అవసరం అవుతుందన్నారు. క్రైసిస్‌లోనే అవకాశాలు ఉంటాయని.. దాన్ని తాను నమ్ముతానని.. ఎన్నికల కంటే ముందు తమకు ఓ అనుభవం ఉందని సీఎం అన్నారు. అయిదేళ్ళ తరువాత ఇండియాలో తప్పు చేసిన వారిని ఇంటికి పంపుతుందని, ఓటే ఈ దేశాన్ని కాపాడుతోందని, ప్రజాస్వామ్యంలో కరెప్షన్ జరగనప్పుడు నియంతలు పుడతారన్నారు.

### వైజాగ్‌లో గూగుల్ ఏర్పాటు..

ఐటి మంత్రి లోకేష్ అమెరికా వెళ్లి గూగుల్ వారిని సంప్రదించడతో వారు వైజాగ్ రావడానికి ఒప్పుకున్నారని, ఇప్పుడు వారితో ఒప్పందం చేసుకున్నామని చంద్రబాబు తెలిపారు. గూగుల్ తో చేసుకున్న ఒప్పందం విశాఖలో ఎంతో అభివృద్ధికి కారణం అవుతుందన్నారు. విశాఖ మంచి సిటీ అని గుర్తించామని గూగుల్ వాళ్లు చెపుతున్నార న్నారు. విశాఖకు గూగుల్ వాళ్లు వస్తున్నా రంటే అది ఓ గేమ్ చేంజర్ అవుతుంద న్నారు. విశాఖలో డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ కనెక్టివిటీ వస్తే విశాఖ ఓ డీప్ టెక్ డెస్టినేషన్ అవుతుందన్నారు. ప్రజలు హార్డ్ వర్కు కాకుండా స్మార్ట్ వర్కు చేయాలని కొరుతున్నానని, ఆర్టీజీఎస్‌తో గూగుల్ ఓ ఒప్పందం చేశారని, ఆ ఒప్పందం ఎంతో మేలు చేస్తుందన్నారు. విశాఖ పట్నం ఏజెన్సీ ఏరియాలో గంజాయి

02


సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా

## నాగబాబు..!



**అమరావతి, (నినాదం:** ప్రముఖ నటుడు, మెగా బ్రదర్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంలో కీలక పదవి వరించిన విషయం తెలిసిందే. ఏపీ కేబినెట్‌లో ఆయనకు చోటు లభించింది. నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు రెండు రోజుల క్రితం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఏ మంత్రిత్వ శాఖ కేటాయిస్తారనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశం అటు సినీ, ఇటు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. అయితే, తాజాగా

2



బలపడిన

## అల్పపీడనం..

- మరికొన్ని గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం
- నేడు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడి
- ఏపీలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు

**అమరావతి, (నినాదం:** తెలంగాణలో ఆరెంజ్ అలర్ట్ జారీతీవ్ర అల్పపీడనం పశ్చిమ, వాయువ్య దిశగా ప్రయాణించి రానున్న 24 గంటల్లో శ్రీలంక, తమిళనాడు తీరాల వైపు కదులుతూ కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. తీవ్ర అల్పపీడనం మరికొన్ని గంటల్లో వాయుగుండంగా మారనుంది, దీని ప్రభావంతో ఏపీ, తమిళనాడు, యానాంలతో రెండు నుంచి మూడు రోజులపాటు కొన్నిచోట్ల మోస్తరు వర్షాలు కురవనుండగా, మరొకన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. నైరుతి బంగాళాఖాతంలోని అల్పపీడనం తీవ్రరూపం దాల్చింది

2

## అవకాశం ఇస్తే ఇలా చేస్తారా..?


### వైసీపీ పాలనను ఎండగట్టిన బీజేపీ నేత విష్ణుకుమార్

**విజయవాడ:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ ఆర్థిక స్కాంపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.

02

## పది షెడ్యూల్ విడుదల

### మార్చి 17నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు



**అమరావతి, (నినాదం:** ఏపీలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి షెడ్యూల్ ను ప్రభుత్వం విడుదల చేసింది. మార్చి 2025, పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ ను విడుదల చేసినట్లు మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. విద్యార్థులు పబ్లిక్ పరీక్షల షెడ్యూల్ విడుదలైనందున, బాగా చదివి ఉన్నత మార్కులు సాధించాలని లోకేష్ ఆకాంక్షించారు. మార్చి 17వ తేదీ నుండి ప్రారంభమయ్యే పరీక్షలు, మార్చి 31వ తేదీతో ముగియనున్నాయి. మార్చి 17న తెలుగు, 19న హిందీ, 21న ఇంగ్లీష్, 24 లెక్కలు, 26 ఫిజికల్ సైన్స్, 28 బయోలాజికల్ సైన్స్, 31 సోషియల్ సబ్జెక్టుల పరీక్షలను ఆయా తేదీలలో నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుండి 12.45 నిమిషాల పాటు పరీక్ష సమయం ఉంటుందని, ఈ విషయాన్ని విద్యార్థులు సైతం గమనించాలని ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది.

2

అమెరికాతో అదానీ పోర్ట్స్

రుణ ఒప్పందం

## ఉపసంహారణ

### 553 మిలియన్ డాలర్ల ఒప్పందం వెనక్కి




**న్యూఢిల్లీ:** అమెరికా ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డీఎఫ్‌సీ)తో కుదుర్చుకున్న 553 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని భారత బిలియనీర్ అదానీకి చెందిన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనమిక్ జోన్ (ఏపీఎస్‌ఈజడ్) లిమిటెడ్ ఉపసంహరించుకుంది.

2వ పేజిలో..

బియ్యం స్కాంలో పేర్ని నాని సతీమణిపై

## కేసులు నమోదు !

**అమరావతి, (నినాదం:** ఆంధ్రప్రదేశ్ రేషన్ బియ్యం స్మగ్లింగ్ వ్యవహారంపై నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. తాజాగా మాజీ మంత్రి పేర్ని నాని విషయంలో ఫిర్యాదు రావడం సంచలనంగా మారింది. పేర్ని నాని సతీమణి పేరుపై ఉన్న గోడౌన్లలో పౌరసరఫరాల శాఖ పీడీఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచింది. అయితే ఆ బియ్యం మాయమైంది. ఏమయిందో ఎవరికీ తెలియలేదు. బియ్యం పోయాయని కావాలంటే డబ్బులు ఇస్తామని పేర్ని నాని అధికారులకు లేఖ రాశారు. దీంతో కావాలని ఆయనే మాయం చేశారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

02






బర్త్, డెత్ సర్టిఫికేట్‌లకు

## కొత్త వెబ్‌పోర్టల్

### జనవరి 1 నుంచి అందుబాటులోకి పోర్టల్

02



**అమరావతి:** బర్త్ సర్టిఫికేట్, డెత్ సర్టిఫికేట్ పొందేందుకు కొత్త వెబ్ పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానుంది. ఈ పోర్టల్ జనవరి 1 నుంచి అందుబాటులోకి రానుంది. బర్త్ సర్టిఫికేట్, డెత్ సర్టిఫికేట్ పొందడంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగానే సరికొత్త వెబ్ పోర్టల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తుంది. కొత్త సంవత్సరంలో కొత్త వెబ్‌పోర్టల్‌లో జనన, మరణాల ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చు. 2025 జనవరి 1 నుంచి కొత్త వెబ్‌పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఎన్. చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.

ఈవీఎంలపై

ఇండియా కూటమి

## ఆరోపణలు..

సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం

శరద్ పవార్‌తో అరవింద్ కేజ్రీవాల్ భేటీ

02

**న్యూఢిల్లీ:** ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి నేపథ్యంలో ఈవీఎం మెషిన్లపై ఇండియా కూటమి నేతల ఆరోపణలు మరింత తీవ్రమయ్యాయి. అవకతవకలు, అనుమా నాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కూటమి నిర్ణయించింది. మహారాష్ట్ర రాజకీయ దిగ్గజం శరద్ పవార్, ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మధ్య జరిగిన భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.



# రేషన్ కార్డుదారులకు తీపి కబురు

## వైసీపీ ప్రభుత్వంలో రద్దు చేసిన పథకాల పునరుద్ధరణ
## అంబేద్కర్ విద్యా దీవెన పథకం, రద్దైన పథకాల పునరుద్ధరణ
### త్వరలో పునరుద్ధరించేందుకు రంగం సిద్ధం



**అమరావతి, (నినాదం:**

**రాష్ట్రంలో ఎస్సీ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారికి అందిస్తామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నింటినీ తిరిగి పునరుద్ధరిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. గత ప్రభుత్వం కమిటీ హాల్స్ ను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించారని, రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్స్‌ను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.**

త్వరలోనే రాష్ట్రంలోని క్రిస్టియన్స్ అందరికీ క్రిస్మస్ కానుక అందిస్తామన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకాన్ని కూడా పునరుద్ధరిస్తామన్నారు. రాష్ట్రంలో రూ. 340 కోట్లతో నూతన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను నిర్మిస్తామ న్నారు.. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా డిసెంబర్, జనవరి నెలలోనే రుణాలు అందిస్తామ న్నారు. గత ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ని మూడు ముక్కలు చేసి నిధులు అందివ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. లిడ్ కాప్ కు నిధులు అందించి రుణాలు అందిస్తామన్నారు. విజయవాడ ఆటోనగర్ లో విలువైన

2వ పేజిలో..

## పార్లమెంట్‌లో వినూత్న రీతిలో నిరసనలు

**న్యూఢిల్లీ:** అమెరికా బిలియనీర్ జార్జ్ సోరోస్‌తో కాంగ్రెస్‌కు సంబంధాలు, అదానీ అవినీతి అంశాలు పార్లమెంట్‌ను కుదిపేస్తున్నాయి. సోరోస్ అంశంపై కాంగ్రెస్‌ను అధికార పార్టీ ఎంపీలు ప్రశ్నిస్తుండగా.. అదానీ వ్యవహారంపై బీజేపీని విపక్ష కూటమి ఎంపీలు నిలదీస్తున్నారు. దీంతో సమావేశాలు అట్టుడుకుతున్నాయి. అదానీ అంశంపై కాంగ్రెస్ ఎంపీలు బుధవారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. పార్లమెంట్ ఆవరణలో గులాబీలు, జాతీయ జెండాలను అందించారు. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా ఇండియా కూటమి ఎంపీలంతా పార్లమెంట్ ఆవరణలో నిల్చొని.. సమావేశాలకు హాజరైన బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులకు వీటిని అందించారు. అదే సమయంలో వచ్చిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు కూడా రాహుల్ గులాబీని, జాతీయజెండాను ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

## సొంతింటి నిర్మాణానికి సాయం

### పక్కా ఇళ్లు నిర్మాణానికి దరఖాస్తుల ఆహ్వానం

**అమరావతి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పక్కా ఇల్లు లేనివారికి గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) 2.0 కింద రాష్ట్రంలో పక్కా ఇళ్లు నిర్మాణానికి దరఖాస్తులను ఆహ్వానించింది. బెనిఫిషయరీ ల్యాండ్ కన్‌స్ట్రక్షన్ (బీఎల్‌సీ) కింద అంటే భూమి ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారి వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. దరఖాస్తులను దాఖలు చేసుకునేందుకు ఈ నెల 14 వరకే గడువు ఉందని ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పటి వరకు ఎటువంటి గడువు నిబంధన ఇవ్వలేదని సచివాలయ ఉద్యోగులు తెలిపారు. కేవలం దరఖాస్తుల స్వీకరణకు మాత్రమే ఆదేశాలు వచ్చాయని అన్నారు. అలాగే ఎన్ని ఇళ్లు మంజూరు చేస్తారనే దానిపై కూడా ఇంకా మార్గదర్శకాలు విడుదల కాలేదని, ఎన్ని దరఖాస్తులు దాఖలు అయితే అన్నింటికి మంజూరు చేసే అవకాశం ఉందని సచివాలయ ఉద్యోగులు తెలిపారు. ఒక వేళ తరువాత మార్గదర్శకాలు విడుదల అయితే, ఆ మార్గదర్శకాలు ప్రకారం ఇళ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతానికి అటువంటి మార్గదర్శకాలు ఏమీ విడుదల కాలేదని హిందుస్తాన్ టైమ్స్ తెలుగుకి తెలిపారు.

### ఏపీలో బర్త్, డెత్ సర్టిఫికేట్‌లకు

## కొత్త వెబ్‌పోర్టల్

### 1 నుంచి అందుబాటులోకి పోర్టల్

**అమరావతి:** బర్త్ సర్టిఫికేట్, డెత్ సర్టిఫికేట్ పొందేందుకు కొత్త వెబ్ పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానుంది. ఈ పోర్టల్ జనవరి 1 నుంచి అందుబాటులోకి రానుంది. బర్త్ సర్టిఫికేట్, డెత్ సర్టిఫికేట్ పొందడంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందులో భాగంగానే సరికొత్త వెబ్ పోర్టల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తుంది. కొత్త సంవత్సరంలో కొత్త వెబ్‌పోర్టల్‌లో జనన, మరణాల ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చు. 2025 జనవరి 1 నుంచి కొత్త వెబ్‌పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఎన్. చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆర్‌టీజీఎస్ అధికారులకు ఈ మేరకు మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. బర్త్ సర్టిఫికేట్, డెత్ సర్టిఫికేట్ పొందడంలో ఉత్పన్నమవుతున్న ఇబ్బందులను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఈ కొత్త వెబ్‌పోర్టల్ ఉపయోగపడాలని సూచించారు. ఈ పోర్టల్‌ను పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ సమన్వయంతో కొనసాగాలన్నారు. వాట్సాప్ ఆధారంగా కుల ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఇతర సర్టిఫికేట్లు ఏవైనా ఇచ్చే విధంగా వ్యవస్థను తీసుకురావాలని సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే ప్రజలకు సేవలందాలని సీఎం చంద్రబాబు తెలిపారు. వీలైనంత త్వరగా మరో వెయ్యి గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆధార్ సేవలను మరింత ప్రజలకు చేరువ చేయాలని ఆదేశించారు. దీని కోసం వెయ్యి ఆధార్ కిట్ల కొనుగోలుకు సంబంధించి రూ.20 కోట్లు మంజూరు చేసేందుకు సీఎం చంద్రబాబు అనుమతి ఇచ్చారు. ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ (ఏఐ), డీప్‌టెక్ వంటి సాంకేతిక సేవలు వినియోగించుకోవాలని సూచించారు. తద్వారా ఆ వినతులను, ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. డ్రోన్ల ద్వారా రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలను అన్వేషించాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించాలని తెలిపారు. గంజాయి తోటలను గూగుల్ మ్యాప్‌ల ద్వారా, డ్రోన్ల సాయంతో గుర్తించి, వారిని ధ్వంసం చేయాలని అన్నారు. రానున్న రోజుల్లో రైతులు పండించే పంటల తెగుళ్లను గుర్తించేందుకు కూడా డ్రోన్లు వినియోగిస్తామని అన్నారు. ఇటీవలి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ ఎలా జరిగింది? సక్రమంగా జరిగిందా? లేదా? అనేది మరోసారి అధికారులు సరి చూసుకోవాలని అధికారాలకు సీఎం చంద్రబాబు సూచించారు.

### అమెరికాతో అదానీ పోర్ట్స్

## రుణ ఒప్పందం ఉపసంహరణ

శ్రీలంక రాజధాని కొలంబోలో ఓడ రేవు అభివృద్ధికి గాను ఈ రుణం ఒప్పందం కుదుర్చుకుంది. అయితే, ఇప్పుడీ ఒప్పందం నుంచి వెనక్కి తగ్గినట్టు సోమవారం రాత్రి ఏపీఎస్‌ఈజడ్ ఫైలింగ్‌ను బట్టి తెలిసింది. రుణ ఒప్పందం నుంచి వెనక్కి తగ్గిన నేపథ్యంలో కంపెనీ తన ఆదాయం, ఇతర మూలాల నుంచి వచ్చిన డబ్బు, మూలధనం నుంచి ఖర్చు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. కాగా, అదానీపై ఇటీవల అమెరికాలో తీవ్ర అభియోగాలు నమోదయ్యాయి. సోలార్ ప్రాజెక్టుల కోసం భారత్‌లో ప్రభుత్వ అధికారులకు ముడుపులు ఇచ్చేందుకు అమెరికాలోని పెట్టుబడిదారుల నుంచి 265 మిలియన్ డాలర్లు సేకరించినట్టు కేసు నమోదైంది. అయితే, అమెరికా ఆరోపణలను అదానీ గ్రూప్ కొట్టిపడేసింది. అదానీ ప్రస్తుతం ఆసియా కుబేరుల్లో రెండోస్థానంలో ఉన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ తొలి స్థానంలో కొనసాగుతున్నారు.

## 16 నుంచి ధనుర్మాసం

## స్వామివారికి ప్రత్యేక సుప్రభాతం

**తిరుపతి:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో ధనుర్మాసం కీలకమైంది. ఈ నెల 16 నుంచి ధర్మాసం ప్రారంభం కానున్నది. ఆ రోజు ఉదయం 6.57 గంటలకు ధనుర్మాస ఘడియలు మొదలవనున్నాయి. జనవరి 14 వరకు ధనుర్మాస ఘడియలు ముగుస్తాయి. ఈ క్రమంలో 17వ తేదీ నుంచి స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష కైంకర్యాలు నిర్వహించనున్నారు. బిల్వ పత్రాలతో సహస్ర నామార్చన చేస్తారు. శ్రీవిల్లి పుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామివారికి అలంకరిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష నైవేద్యాలుగా దోశ, బెల్లం దోశ, సుండలు, సీరా, పొంగల్ తదితర ప్రసాదాలను నివేదిస్తారు. పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంట ముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నది. 12 మంది ఆళ్వార్లలో శ్రీ ఆండాళ్(గోదాదేవి) ఒకరు. ఆమెను నాచియార్ అని కూడా పిలుస్తారు.

# అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎక్కడ ఉందనేది గ్రహించామని, గూగుల్ శాటిలైట్ ద్వారా గుర్తించి డ్రోన్లు పంపి నాశనం చేయగలుగుతామని, గూగుల్‌తో ఒప్పందం రాష్ట్రంలోని యువతకు గుడ్ న్యూస్ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**ఒకటిన జీతాలు, పెన్షన్లు..**

గతంలో 1న జీతాలు రాలేదని... ఇప్పుడు ఒకటో తారీఖునే జీతాలు, పెన్షన్‌లు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గతంలో అనేక తప్పులు జరిగాయని, తనకు కోపం, కసి ఉందని.. అయితే తొందరపడకుండా ముందుకు వెళ్ళాలని అన్నారు. రాష్ట్రం బ్రాండ్ అయిదేళ్ళలో దెబ్బతిన్నదని.. నమ్మకం పోయిందని, ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకువచ్చామని.. ఎవరయితే ల్యాండ్‌ను గ్రాబ్ చేసారో వారే దాన్ని ప్రూ చేసుకోవాలని చంద్రబాబు అన్నారు.

**బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట....** అయిదేళ్లలో నాశనం అయిన రోడ్లు అన్ని పాత్ హెూల్ ఫ్రీగా చేస్తున్నామని, రాష్ట్రంలో రేషన్ బియ్యం మాఫియాకు అడ్డుకట్టపడాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఏ నేరం జరిగినా దాని వెనుక గంజాయి, డ్రగ్స్ బ్యాచ్‌లు ఉన్నట్టు వెలుగులోకి వస్తోందన్నారు. గంజాయి, డ్రగ్స్ మాఫియా కట్టడికి అంతా కలిసి పనిచేయా ల్సిందేనని, జిల్లాల్లో ఈ మాఫియాను కూకటి వేళ్లను పెకిలించేయాలని కలెక్టర్లను ఆదేశిస్తున్నా నని అన్నారు. గతంలో భూముల్ని మాత్రమే కబ్జా చేసేవాళ్లు, ఇప్పుడు పోర్టులు, సెజ్‌లను కూడా కబ్జా చేసేస్తున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అక్రమాలను అడ్డుకునేందుకే ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అందుకే తీసుకువచ్చామ న్నారు. 2047 విజన్ సాధన కోసమే రాష్ట్రంలో 20కి పైగా పాలసీలను తీసుకువచ్చామని, రాష్ట్రస్థాయితో పాటు జిల్లా, నియోజకవర్గ స్థాయిలోనూ ఈ విజన్ ప్లాన్ అమలు కావాలి న్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వ టమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలి పారు. అమరా వతిని 31 వేల కోట్ల రూపా యల మేర నిధులతో నిర్మాణం చేపట్టబోతున్నామని, 2027కు పోలవ రం పూర్తి చేసేందుకు గడువు నిర్దేశించుకుని ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు 16 వేల పైచిలుకు టీచర్ పోస్టుల భర్తీ చేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఏపీ నూతన పర్యాటక పాలసీ 2024-29 రిలీజ్

***అమరావతి:*** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన పర్యాటక పాలసీ 2024 – 29 జీవో (ఎం.ఎస్. నంబర్ 17) ను బుధవారం ప్రభుత్వం విడుదల చేసింది. 2025, మార్చి 31తో పాత టూరిజం పాలసీ ముగియనుడటంతో నూతన పర్యాటక పాలసీని సర్కార్ రూపొందింది. స్వర్ణాంధ్ర టూరిజం పాలసీ – 2029లో పలు ముఖ్యాంశాలను పొందుపర్చారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హెూదా కల్పనతో రాష్ట్ర పర్యాటకానికి ఊతం లభించనుంది. రాష్ట్రంలో పర్యాటకాభి.వృద్ధి, ఆర్థిక పురోభివృద్ధికి ప్రోత్సాహం, ఉద్యోగాల కల్పన, సాంస్కృతిక మార్పిడి సులభతరం చేసేలా పాలసీ రూపకల్పన చేశారు. రాష్ట్ర గ్రాస్ వ్యాల్యూ యాడెడ్ (జీవీఏ)లో పర్యాటక రంగం వాటా 4.6 శాతం నుంచి 8 శాతానికి పెంచడంతో.. 20 శాతం పైబడి జీవీఏను కంట్రిబ్యూట్ చేయాల న్నది సర్కార్ యోచన. పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలను 12 శాతం నుంచి 15 శాతానికి పెంపొందించాలని నిర్ణ యించారు. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడం, విదేశీ పర్యాటకుల రాకలో టాప్ 10 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని చేర్చేలా పర్యాటక పాలసీని రూపొందించారు. పర్యాటకుడు పెట్టే ఖర్చును(సగటు వ్యయం) రూ.1700 నుంచి రూ.25000 కు పెంచారు. ఏదైనా పర్యాటక ప్రాంతంలో పర్యాట కులు 1 నుంచి 5 రోజులు ఉండేలా మౌలిక వసతులను కల్పించేలా ఏర్పాట్లు చేయనున్నారు. రాష్ట్రంలో పర్యాటకులకు వసతి సామర్థ్యం పెంచే ప్రక్రియలో భాగంగా హెూటళ్లలో గదుల సంఖ్యను 3,500 నుంచి 10,000కు పెంచుతూ నిర్ణయం తీసుకు న్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ విధానంలో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం, స్థానిక పర్యాటకాన్ని, జనసమూహాలను బలోపేతం చేసేందుకు కృషి చేయనున్నారు. దీర్ఘకాలిక పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు. సుస్థిరమైన పర్యాటకాభివృద్ధికి బాటలు వేస్తూ.. పర్యాటక రంగంలో ఉండే వారికి శిక్షణ ఇచ్చి.. వారిలో నైపుణ్యాలు పెంపొందేలా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోనున్నారు. పర్యాటక ప్రాంతాల్లో అంతర్జాతీయ మౌలిక వసతుల కల్పన.. ప్రపంచ స్థాయి అనుభవాలను పర్యాటకులకు అందించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్ది అగ్ర స్థానంలో నిలబెట్టాలే చర్యలు తీసుకోనున్నారు. స్థిరమైన పర్యాటకాభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు. బాధ్యతాయుతమైన పర్యాటకానికి శ్రీకారం చుట్టారు. రివర్ క్రూయిజ్‌లు, ఆధ్యాత్మిక పర్యాటకం, ఎకో, వెల్‌నెస్, హెరిటేజ్, అడ్వెంచర్, బీచ్ టూరిజంలను అభివృద్ధి చేయనున్నారు. విశాఖపట్టణం, తిరుపతి, అరకు వ్యాలీ, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, గండికోట ప్రాంతాల్లో యాంకర్ హబ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 25కు పైగా థీమాటిక్ సర్క్యూ ట్‌లు.. అందులో 2 బుద్దిస్ట్ సర్క్యూట్‌లు, 10 టెంపుల్ సర్క్యూట్‌లు, 5 బీచ్ సర్క్యూట్‌లు, 4 రివర్ క్రూయిజ్ సర్క్యూట్‌లు, 3 ఎకో టూరిజం సర్క్యూట్‌లు, 2 సీ క్రూయిజ్ సర్క్యూట్‌లు, సీప్లేన్ సర్క్యూట్‌లు ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో 40 బౌద్ధ స్మారక చిహ్నాలు, చారిత్రక మహాయాన బౌద్ధ మతం జన్మస్థలంగా ప్రాముఖ్యత, గొప్ప బౌద్ధ వారసత్వంను, చారిత్రక, పురావస్తు అభివృద్ధి చేసేందుకు చర్యలు.. అందులో భాగంగా విశాఖపట్టణం, శాలిహుం డం, తొట్ల కొండ, బొజ్జన కొండ, అమరావతి స్థూపం, ఉండవల్లి గుహలు, నాగార్జున కొండ ప్రధానమైనవి. జ్యోతిర్లింగాలు, శక్తిపీఠాలు, శైవక్షేత్రాలు తదితర ఆలయాలు కలిసేలా సర్క్యూట్‌లు.. సింహాచలం, శ్రీశైలం, అహెూబిలం, అన్నవరం, తిరుపతి, కాణిపాకం, లేపాక్షి, విజయవాడ, ద్వారకాతిరుమల, శక్తి పీఠాల అభివృద్ధి చేయనున్నారు.

## బలపడిన అల్పపీడనం..

మరికొన్ని గంటల్లో తీవ్ర అల్పపీడం ప్రభావంతో డిసెంబర్ 12న గురువారం నాడు ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటు కర్నూలు, నంద్యాల, శ్రీ సత్య సాయి, అనంతపురం, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. వీటిని ఆనుకున్న ఉన్న జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడతాయని అమరావతి వాతావరణ కేంద్రం అంచనా వేసింది. రైతులు ధాన్యం తడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వాటిపై కప్పి ఉంచాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో ఉన్న ధాన్యం నిల్వలను జాగ్రత్త చేసుకోవాలన్నారు. తెలంగాణలో కొన్ని రోజులుగా చలి తీవ్రత తగ్గింది. నిన్నటి నుంచి చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కొన్ని రోజుల కిందట 10 కిందకి దిగొచ్చిన కనిష్ట ఉష్ణోగ్రతలు మళ్లీ దాదాపు 20 డిగ్రీలుగా నమోదయ్యాయి. అయితే మంగళవారం నాడు తెలంగాణలో రాత్రి ఉష్ణోగ్రతలు దిగొచ్చాయి. ఆదిలాబాద్‌లో 9.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఖమ్మంలో 33.6, భద్రాచలంలో 32 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం పొగమంచు కారణంగా చలి తీవ్రత అధికం కానుంది. వాయుగుండంగా మారనుంది. దీని ప్రభావంతో డిసెంబర్ 12న వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో రాత్రివేల ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ వాతావరణ కేంద్రం సూచించింది. హైదరాబాద్‌లో వాతావరణంలో అంతగా మార్పులు లేవు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉదయం పూట పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని నగర వాసులు చలి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో గరిష్ట ఉష్ణోగ్రత 29.8 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోత్ర 17.7 డిగ్రీలు నమోదు కాగా, గాలిలో తేమ శాతం 59 గా ఉందని తెలిపారు.

## బియ్యం స్కాంలో పేర్నినాని సతీమణిపై కేసులు నమోదు !

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రేషన్ బియ్యం స్మగ్లింగ్ వ్యవహారంపై నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. తాజాగా మాజీ మంత్రి పేర్ని నాని విషయంలో ఫిర్యాదు రావడం సంచలనంగా మారింది. పేర్ని నాని సతీమణి పేరుపై ఉన్న గోడౌన్లలో పౌరసరఫ రాల శాఖ పీడీఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచింది. అయితే ఆ బియ్యం మాయమైంది. ఏమయిందో ఎవరికీ తెలియలేదు. బియ్యం పోయాయని కావా లంటే డబ్బులు ఇస్తామని పేర్ని నాని అధికారులకు లేఖ రాశారు. దీంతో కావాలని ఆయనే మాయం చేశారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పేర్ని నానిగా అందరూ పిలిచే పేర్ని వెంకట్రామ య్య మచిలీపట్నం మాజీ ఎమ్మెల్యే. మంత్రిగా పని చేశారు. ఆయన భార్య జయసుధ పేరుతో ఆయన గోడెన్లను నిర్మించారు. దీనిని పౌర సరఫరాల శాఖకు బఫర్ గోడౌన్‌గా ఆయన అద్దెకు ఇచ్చారు. అయితే వార్షిక తనిఖీల్లో భాగంగా పది రోజుల క్రితం పేర్ని జయసుధకు చెందిన గోడౌన్‌ను పౌర సరఫరాల శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. గోడౌన్‌లో నిల్వ ఉన్న సరుకులో తీవ్ర వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు ఈ సందర్భంగా గుర్తించారు. ఆ క్రమంలో 185 టన్నుల పీడీఎఫ్ బియ్యం మాయమైనట్టు పౌరసరఫరాల ఉన్నతాధికారులు గుర్తించారు. దీంతో పౌరసరఫరాల శాఖ అధి కారి కోటిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పేర్ని నాని సతీమణి జయసుధతోపాటు గోడౌన్ మేనేజర్ మానస తేజపై సై కోటిరెడ్డి పోలీసు లకు ఫిర్యాదు చేశారు. బియ్యం మాయం కాలే దని పేర్ని నాని, ఆయన భార్య చెబుతున్నారు. వేబ్రిడ్జ్ సరిగ్గా పని చేయక పోవడం వల్లే సరుకు నిల్వలో షార్టేజ్ వచ్చిందని వాదిస్తున్నారు. షార్టేజ్‌కి సంబంధించి ధాన్యం విలువ ఎంత అయితే అంత ప్రభుత్వానికి చెల్లిస్తామని అధికారులకు పేర్ని జయసధ అధికారులకు లేఖ రాశారు.

పేర్ని నాని వ్యవహారంపై దుమారం రేగుతోంది. గోడౌన్లు ఆయన భార్య పేరు మీద ఉండటంతో ఆయన కేసులు తప్పించుకున్నారు. అయితే వే బ్రిడ్జి సరిగ్గా పని చేయకపోతే ఏదో కొంత తేడా వస్తుంది కానీ ఏకంగా 185 టన్నులు తేడా వస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. డబ్బులు ఇచ్చేందుకు సిద్ధపడ్డారంటే కావాలనే బియ్యం మాయం చేశారని అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. ఆ బియ్యం ఎక్కడకు తరలించాలన్న విషయాన్ని దర్యాప్తు చేసే అవకాశం ఉంది.

# రద్దీ సమయాల్లోనూ స్పర్శ దర్శనం

### స్పర్శదర్శనంపై శ్రీశైలం దేవస్థానం కీలక నిర్ణయం




**శ్రీశైలం:** స్పర్శదర్శనంపై శ్రీశైలం దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న రోజుల్లోనూ భక్తులకు స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు శ్రీశైలం దేవస్థానం నూతన ఈవో శ్రీనివాసరావు కీలక ప్రకటన చేశారు. శని, ఆది, సోమవారాలు, పండుగ రోజుల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఆయా సమయాల్లో స్పర్శదర్శనాలు, అభిషేకాలు నిలిపివేస్తూ శ్రీశైలం దేవస్థానం గతంలో నిర్ణయం తీసుకుంది. అయితే.. భక్తుల విజ్ఞప్తితో దేవస్థానం వైదిక కమిటీ, అధికారులతో చర్చించి రద్దీ సమయాల్లోనూ స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. రద్దీ రోజుల్లో నాలుగు విడతల్లో అలంకార దర్శనం, మూడు విడతల్లో స్పర్శ దర్శనం కల్పించనున్నట్లు చెప్పారు. అలాగే.. సర్వదర్శనం క్యూలైన్లలో సాధారణ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రోజుకు మూడు విడుతల్లో స్వామివారి స్పర్శ దర్శనానికి అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. గతంలో మాదిరిగానే స్పర్శదర్శనం టికెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలని.. కరెంట్ బుకింగ్‌కు అవకాశం లేదని స్పష్టం చేశారు. శ్రీశైలం ఆలయ దర్శన వేళల్లోనూ మార్పులు చేశామన్నారు ఈవో శ్రీనివాసరావు. ఇక.. కొద్దిరోజుల క్రితమే ఈవోగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు.. శ్రీశైల దేవస్థానం సిబ్బంది సహకారంతో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ఈ క్రమంలోనే.. సర్వదర్శనం విషయంలో భక్తుల విజ్ఞప్తులు, సూచనల మేరకు నాలుగు రోజుల క్రితం వైదిక కమిటీ సభ్యులు, దేవస్థానం విభాగాల అధికారులు, పర్యవేక్షకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలోనే.. భక్తులకు విడతలవారీగా మల్లన్న స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అటు.. శ్రీశైలం మల్లన్నను నిత్యం వేల సంఖ్యలో భక్తులు దర్శించుకుంటారు. పండుగల సమయాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా.. కార్తీక మాసం, మహాశివరాత్రి రోజుల్లో శ్రీశైలం భక్తులతో కిటకిటలాడుతూ ఉంటుంది.

## అవకాశం ఇస్తే ఇలా చేస్తారా..?

మహారాష్ట్రలోని హడప్సర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఎన్సీపీ–శరద్ పవార్ నేత ప్రశాంత్ జగ్తాప్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ అఘాడికి అనూహ్య పరాభవం ఎదురైంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈసారి ముందస్తు ప్రణాళిక అవసరమని భావిస్తున్నట్టు కూటమి వర్గాలు చెబుతున్నాయి. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీ గెలిచింది. అయితే, ఈసారి ఏకపక్ష విజయం సాధ్యం కాకపోవచ్చనే విశ్లేషణలు ఉన్నాయి. ఆప్ నేతలపై అవినీతి ఆరోపణలు ఉండడంతో ఈసారి విపక్ష బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈవీఎం యంత్రాలను సుప్రీంకోర్టు గట్టిగా సమర్థిస్తోంది. సమర్థవంతంగానే పనిచేస్తున్నాయని చెబుతోంది. తమరు ఓడిపోతేనే సందేహాలా?, గెలిచినప్పుడు ట్యాంపరింగ్ జరగలేదా? అని విపక్ష పార్టీలను ఇటీవలి విచారణ సందర్భంగా సుప్రీంకోర్ట్ న్యాయమూర్తులు మందలించారు. మరి ఇండియా కూటమి పిటిషన్లు దాఖలైతే సుప్రీంకోర్ట్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

## అనంతపురంలో నాగుపాము హల్‌చల్



**అనంతపురం:** అనంతపురం నగర శివారుల్లోని టీవీ టవర్ సమీపంలో ఓ మందుబాబు నాగుపాముతో ఆటలాడుతూ హల్‌చల్ చేశాడు. కదిరి–అనంతపురం హైవే పక్కన కూర్చొని పామును చేతిలో పట్టుకోవడం స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. పాము పడగ విప్పగా చేత్తో అటూ ఇటూ ఆడిస్తూ పట్టుకున్నాడు. మెడలో వేసుకుని అటూ ఇటూ తిరిగాడు. దగ్గరకు వస్తే పాము విసిరేస్తానంటూ స్థానికులను భయపెట్టాడు. అయినా ఆ పాము ఇతడిని కాటు వేయకపోవడం గమనార్హం. ఇంతలో కొంత మంది మందుబాబును మందలించి పామును సమీపంలోని చెట్లపొదల్లోకి విడిచి పెట్టేలా చేయించారు.

## అవకాశం ఇస్తే ఇలా చేస్తారా..?

### వైసీపీ పాలనను ఎండగట్టిన బీజేపీ నేత విష్ణుకుమార్

**విజయవాడ:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ ఆర్థిక స్కాంపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. 2019–24 మధ్య ఏపీని అన్ని విధాలా నాశనం చేశారని మండిపడ్డారు. వైఎస్ బిడ్డగా అవకాశం ఇస్తే అడ్డగోలుగా దోచేశారని ఆరోపించారు. ఈసారి రెండు స్థానాలు కూడా జగన్‌కు వచ్చే అవకాశం లేదన్నారు. జగన్ చేసిన అన్ని స్కాంల పైన ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను పెట్టాలని సీఎంను కోరుతున్నామన్నారు. వైసీపీ నాయకులు చాలా మంది దుర్మార్గంగా వ్యవహరించారన్నారు. కాకినాడ పోర్ట్‌ను కేవీ రావును బెదిరించి లాక్కున్నారన్నారు. వాటిపై విచారణ చేసి కేవీ రావుకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. జగన్ – అదానీ మధ్య జరిగిన ఒప్పందంలో రూ.1750 కోట్లు అవినీతి జరిగిందన్నారు. జగన్ డబ్బులు తీసుకున్నట్లు దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయన్నారు. ఈ స్కాంపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దోపిడీలు చేసి ఎవరికి వారు ఆర్థికంగా దోచుకుంటే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సొమ్ములను కొట్టేసిన వారిని శిక్షించాలన్నారు. జగన్ ధన దాహానికి ఇప్పుడు ప్రజలపై విద్యుత్ భారం పడిందన్నారు. రూ.650 కోట్లకు గంగవరం ప్రాజెక్టును ఎలా అప్పగించారని ప్రశ్నించారు. "అదానీ ఏమైనా నీ తల మీద తుపాకీ పెట్టి ఇవ్వమన్నారా" అని జగన్‌ను ప్రశ్నించారు. జగన్ హయాంలో అత్యంత దారుణంగా, నిస్సిగ్గుగా దోపిడీ చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఒక్కో విషయం తెలుస్తుంటే మతిపోతోం దన్నారు. విశాఖలో అడ్డగోలుగా భూములను భయపెట్టి దోచుకున్నారని విమర్శించారు. ప్రైవేటు ఆస్తులను కూడా బలవంతంగా లాక్కున్నారన్నారు. జగన్ తన ఇంటిని మొత్తం పూర్తిగా మూసి వేశారని.. ఒకసారి వాస్తును కూడా పరిశీలిం చాలని హితవు పలికారు. "వచ్చే ఎన్నికలలో ఎలాగూ వైసీపీ ఓటమి ఖాయమని.. కనీసం మీరైనా అసెంబ్లీకి వచ్చేలా పని చేసుకోండి" అంటూ బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.

## ఇరవై ఏళ్ల నుండి కొనసాగుతున్న అక్రమ సంబంధం

### మహిళను గొంతు నులిమి చంపేసిన వ్యక్తి

**సత్తెనపల్లి:** అనుమానంతో ప్రియురాలిని హత్య చేసి పోలీసులకు ప్రియుడు లొంగిపోయాడు. అసలు ఏం జరిగింది? 20 ఏండ్లు రిలేషన్‌లో ఉండి ఎందుకు ఆమెను చంపాడు? సత్తెనపల్లి రంగా కాలనీలో నివాసం ఉండే రమాదేవికి వివాహమైంది.. ఇద్దరు పిల్లలున్నారు. అయితే రాజుపాలెం మండలం కొత్తూరుకు చెందిన వెంకట్రావుతో రమాదేవికి వివాహేతర సంబంధం ఉంది. వెంకట్రావుకి వివాహమై ఇద్దరూ పిల్లలున్నారు. రమాదేవి, వెంకట్రావులకు పెళ్లై పిల్లలున్నా వీరిద్దరి మధ్య గుట్టు చప్పుడు కాకుండా వివాహేతర సంబంధం కొనసాగుతోంది. దాదాపు ఇరవై ఏళ్ల నుండి వీరిద్దరి మధ్య రిలేషన్ కొనసాగుతుంది. ఈ క్రమంలోనే రమాదేవి తన బంగారాన్ని వెంకట్రావు చేత బ్యాంక్‌లో తాకట్టు పెట్టించింది. అయితే ఇద్దరూ మధ్య ఎటువంటి పొరపొచ్చాలు లేకపోవడంతో అంతా సవ్యంగానే సాగుతోంది. అయితే ఈ మధ్య కాలంలో రమాదేవి సోదరి చనిపోవటం ఇద్దరి మధ్య తగువుకు కారణమైంది. రమాదేవి సోదరి రంగాకాలనీలోనే ఉంటుంది. పక్షవాతంతో మంచం పట్టిన రమాదేవి సోదరి ఈ మధ్య కాలంలో చనిపోయింది. అయితే రమాదేవి సోదరి భర్తతో చనువుగా ఉంటున్నట్లు పుకార్లు వచ్చాయి. అవి వెంకట్రావు దృష్టికి వెళ్లాయి. అయితే మొదట్లో వాటిని కొట్టి పారేసిన వెంకట్రావు.. తర్వాత జరిగిన ఘటనలతో అనుమానం పెంచుకున్నాడు. రమాదేవి తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించుకొని రమ్మని ఈ మధ్య కాలంలో తరుచూ చెబుతూ వస్తుంది. మరోవైపు మన మధ్య ఉన్న సంబంధాన్ని ఇక కొనసాగించవద్దని చెప్పింది. దీంతో వెంకట్రావు రమాదేవి ఉద్దేశపూర్వకంగానే తనను దూరం పెట్టే ప్రయత్నం చేస్తోందని భావించాడు. బంగారాన్ని విడిపించుకురావాలని పదే పదే అడగటంతో ఈ అనుమానం మరింత బలపడింది. ఈ విషయాన్నే సాకుగా తీసుకున్న వెంకట్రావు రాజుపాలెం రావాలని రమాదేవికి చెప్పాడు. రమాదేవి రాజుపాలెం వచ్చిన తర్వాత ఇద్దరూ కలిసి అచ్చంపేట రోడ్డులోని గండ్లూరు అడ్డరోడ్డులో ఉన్న పొలాల వద్దకు చేరుకున్నారు. మద్యం సేవిస్తూ వెంకట్రావు రమాదేవికి నచ్చజెప్పే ప్రయత్నం చేశాడు. అయితే ఆమె మాత్రం బంగారాన్ని విడిపించి ఇక నుండి దూరంగా ఉండాలనే పట్టుబట్టింది. దీంతో కోపాన్ని అణుచుకోలేని వెంకట్రావు ఆమె గొంతు నులిమి చంపేశాడు. ఆతర్వాత వెంకట్రావు వెళ్లి పోలీసులకు లొంగిపోయాడు. మరో వైపు రమాదేవి ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులకు రమాదేవి మృతదేహం ఉన్న చోటు గురించి తెలిసింది. వెంకట్రావు తానే చంపానని చెప్పడంతో పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా..

అందుతున్న సమాచారం మేరకు నాగబాబుకు సినిమాటోగ్రఫీ శాఖను కూటమి ప్రభుత్వం అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం జనసేన పార్టీ నేత కందుల దుర్గేశ్ ఈ శాఖను నిర్వర్తిస్తున్నారు. దీంతోపాటు టూరిజం శాఖ కూడా దుర్గేశ్ వద్దే ఉంది. అయితే, దుర్గేశ్ నుంచి సినిమాటోగ్రఫీ శాఖను నాగబాబుకు అప్పగించాలని కూటమి ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. దుర్గేశ్ సొంత పార్టీ నేతే కావడంతో ఆయన నుంచి ఈ శాఖను నాగబాబుకు బదిలీ చేయడం సులభతరం అవుతుందనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఇక చిత్రపరిశ్రమకు చెందిన నాగబాబుకు ఈశాఖ కేటాయించడం వల్ల ఇటు ఇండస్ట్రీ, అటు ప్రభుత్వం మధ్య వారధిగా ఉంటారని అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో గనుల శాఖ ఇస్తారనే ప్రచారం కూడా జరుగుతోంది. ఈ అంశంపై మరో రెండు లేదా మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## రేషన్ కార్డుదారులకు తీపి కబురు



భూములను అన్యాక్రాంతం చేశారని, అక్కడ పిపిపి మోడల్‌లో వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్ రిపేరుకు రూ.140 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. ఐదు నెలల పాలనలో హాస్టల్ విద్యార్థులకు కార్పొరేట్ వైద్యం అందించి, వారి ఆరోగ్యానికి కాపాడే చర్యలు తీసుకున్నట్టు వివరించారు. అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయిస్తే గత ప్రభుత్వం స్థలాన్ని మార్చి విజయవాడ స్వరాజ్ మైదానంలో ఆ విగ్రహం పెట్టారన్నారు.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాజెక్టుకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న హాల్స్, తదితర పనులను పూర్తి చేస్తామన్నారు.. విజయవాడ నగరంలో ఉన్న హాస్టల్స్ రిపేర్ కి రూ. 42 లక్షల నిధులు కేటాయించామన్నా రు. గత ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన హాస్టల్ బకాయిలను కూడా చెల్లించకుండా విద్యార్థులను పట్టించుకోలేదని, విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా డిసెంబర్ నెలలోనే బకాయిలు చెల్లిస్తామన్నారు. నాణ్యతతో కూడిన యూనిఫామ్స్, బ్యాగులను పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులకు అందిస్తామన్నారు.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతోపాటు శానిటేషన్ కి అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు.. రాబోయే కాలంలో సాంఘిక సంక్షేమ శాఖ లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తామన్నారు.



# మానవాళిని కబళిస్తున్న కర్బన ఉద్గారాలు

సంపాదకీయం

కర్బన ఉద్గారాలు అనేక రకగాల అనర్థాలకు హేతువు అవుతున్నాయి. భూతాపం పెరిగిపోవడానికి, వరదలు, తుపానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించడానికి ప్రధాన కారణం వాతావరణంలోకి వెలువడుతున్న ఈ కర్బన ఉద్గారాలే. అడవుల నరికివేత, గనుల తవ్వకం, బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలు, ఉక్కు, సిమెంట్ కర్మాగారాలు, వంటచెరకు వినియోగం..ఇవన్నీ కర్బన ఉద్గారాలు పెరగడానికి కారణమవుతున్నాయి. ఫలితంగా, వాతావరణ సమతుల్యత రోజు రోజుకు మరింతగా దెబ్బతింటోంది. ఈ కర్బన ఉద్గారాల వల్ల భూమి పొడిబారుతోందంటూ వెలువడిన ఓ తాజా అధ్యయనం.. మానవాళికి పొంచి ఉన్న పెనుముప్పును కళ్లకు కడుతోంది. సౌదీ అరేబియాలోని రియాద్‌లో రెండు రోజుల క్రితం ఎడారీకరణ నిరోధానికి తీసుకోవలసిన చర్యలపై జరిగిన ఐక్య రాజ్యసమితి సదస్సు (యుఎన్‌సిసిడి) ఓ నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం..గత 30 ఏళ్లలో 77 శాతం భూమి పొడి వాతావరణ పరిస్థితులను ఎదుర్కొందని, భూగోళంపై పొడి నేలల సంఖ్య 43 లక్షల చదరపు కిలోమీటర్లు పెరిగింది. ఇది మొత్తం భూభాగంలో 40 శాతం పైమాటే. కర్బన ఉద్గారాల విడుదలను అరికట్టకపోతే పెద్దయెత్తున భూములు పొడిబారిపోతాయంటూ నివేదిక హెచ్చరించింది. ఆసియా, మధ్య ఆసియా, పశ్చిమ అమెరికా, బ్రెజిల్, యూరప్‌లోని ప్రాంతాలకు ఎడారీకరణ ముప్పు పొంచి ఉందంటూ చేసిన హెచ్చరిక కలవరం కలిగించేదే. కర్బన ఉద్గారాల కారణంగా పొడిబారి, ఎడారీకరణకు గురవుతున్న నేలల్లో నివసించే వారి సంఖ్య ఇప్పటికే 230 కోట్లకు చేరుకుంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే 2100 నాటికి బాధిత జనాభా సంఖ్య 500 కోట్లకు చేరుకునే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే దక్షిణ సూడాన్, టాంజానియా దేశాలు పొడిబారిన నేలల వల్ల తలెత్తే దుష్పరిణామాలకు లోనవుతున్నాయి. కరవుకు గురైన ప్రాంతాలలో వర్షం పడితే అక్కడి నేలలు మళ్లీ సారవంతం కావచ్చు. కానీ పొడి వాతావరణం భూములను కబళిస్తే అవి సాధారణ స్థితికి వచ్చే అవకాశం లేదని సదరు సదస్సు హెచ్చరించిన నేపథ్యంలో కర్బన ఉద్గారాల విడుదలకు ప్రపంచ దేశాలు తక్షణమే నడుం బిగించవలసి ఉంది. కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా భూతాపాన్ని 1.5 డిగ్రీల సెల్సియస్‌కే పరిమితం చేయాలని ప్రపంచ దేశాలు చాలా ఏళ్ల క్రితమే పారిస్ ఒప్పందం ద్వారా ప్రతినబూనాయి. కానీ ఈ లక్ష్యసాధన దిశగా చేస్తున్న కృషి మాత్రం అంతంతమాత్రంగానే ఉంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే, ఈ శతాబ్దాంతానికి భూతాపం 3.1 డిగ్రీల సెల్సియస్ మేరకు పెరిగే ప్రమాదం గోచరిస్తోంది. కర్బన కాలుష్యం పెచ్చుమీరడానికి ధనిక దేశాలే కారణం. వీటిలో చైనా, అమెరికా, ఇండియా మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇండియా విషయానికొస్తే, శిలాజ ఇంధనాల ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్న కారణంగా 48 శాతం మేరకు కర్బన ఉద్గారాలు వాతావరణంలోకి విడుదలవుతున్నాయి. దీనికి పరిష్కారం సౌర, పవన విద్యుత్ వైపు మొగ్గు చూపడమే. మన దేశం ఈ దిశగా ఇప్పుడిప్పుడే వడివడిగా అడుగులు వేస్తోంది. మరో ఆరేళ్లలో కర్బన ఉద్గారాలను 45 మేరకు తగ్గించుకోవడం, శిలాజేతర ఇంధన వనరుల నుంచి 50 శాతం విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని అందిపుచ్చు కోవడం లక్ష్యంగా నిర్దేశిరచుకుంది. వాతావరణ కాలుష్యం పెచ్చుమీరుతున్న నేపథ్యంలో ప్రభు త్వాలు శాస్త్రవేత్తల సహకారంతో ముందడుగు వేయవలసిన అవసరం ఉంది. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని అరికట్టేందుకు జీవ ఇంధనాలవైపు దృష్టి సారించడం మన ముందున్న ఓ పరిష్కార మార్గం. ఇంధన వినియోగంలో హైడ్రోజన్ వాటా పెంచడం మరో పరిష్కారం. అలాగే గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి, భూగర్భంలో నిక్షిప్తం చేసేందుకు శాస్త్రవేత్తలు పేర్కొంటున్న 'కార్బన్ కాప్చర్, స్టోరేజీ' పరిజ్ఞానాన్ని కూడా ప్రభుత్వాలు పరిశీలించాలి. ఎడారీకరణతో తలెత్తే అనర్థాలను ఐక్యరాజ్య సమితి సదస్సు స్పష్టంగా చెప్పిన నేపథ్యంలో ప్రపంచ దేశాలు ఇకనైనా కళ్లు తెరవాలి.

# 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్

**కేంద్ర సెన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్**

న్యూఢిల్లీ, నినాదం:

2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని కేంద్ర సెన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడిరచారు. సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించుకోబోతున్నామన్నారు. అలాగే, 2040 నాటికి చంద్రుడిపై భారతీయుడు కాలుమోపుతారన్నారు. ఫిబ్రవరి 27న తిరువనంతపురంలో గగన్‌యాన్ మిషన్‌ను సంబంధించిన వ్యోమగాముల పేర్లను ప్రకటించిన అనంతరం.. ప్రధాని నరేంద్ర మోదీ 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని చెప్పారు. ఇప్పుడు ఈ కల త్వరలోనే నెరవేరబోతున్నది. ప్రస్తుతం దేశాలకు స్పేస్‌స్టేషన్స్ ఉన్నాయి. భారత్ సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తే.. చారిత్రాత్మక విజయంతో పాటు సొంత స్పేస్‌స్టేషన్ ఉన్న మూడోదేశంగా నిలువనున్నది. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ భారత్ స్పేస్ స్టేషన్ కోసం ప్రణాళికలు రూపొందించింది. 52 టన్నుల బీఏఎస్ తొలుత ముగ్గురు వ్యోమగాములు వెళ్లొచ్చు. భవిష్యత్‌లో దాని సామర్థ్యాన్ని ఆరుకి పెంచే యోచనలో ఉన్నది. బెంగళూరులోని యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో జరిగిన కన్నడ సాంకేతిక సదస్సులో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. బీఏఎస్ అనేది లైఫ్ సైన్సెస్, మెడిసిన్ రంగాల్లో శాస్త్రీయ పరిశోధనలకు మద్దతు ఇచ్చేందుకు, అంతరిక్ష పరిశోధనలను మెరుగుపరిచేందుకు భారత్ అభివృద్ధి చేస్తున్న మాడ్యులర్ స్పేస్ స్టేషన్. తొలి మాడ్యుల్ 2028లో ఎల్‌వీఎం3 వాహకనౌక ద్వారా ప్రారంభించనున్నట్లు భావిస్తున్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత స్పేస్‌స్టేషన్ రూపుదిద్దుకుంటుంది. స్పేస్‌స్టేషన్ మాడ్యుల్స్‌ని పలు దశల్లో నింగిలోకి పంపి.. ఆ తర్వాత అంతరిక్షంలోనే వాటిని అనుసంధానిస్తారు. 2035 నాటికి స్పేస్‌స్టేషన్ పూర్తవుతుంది. ప్రస్తుతం విశ్వంలో ఒకే స్పేస్‌స్టేషన్ ఉన్నది. దీన్ని నానా అనేక దేశాల సహకారంతో నిర్మించింది. ప్రస్తుతం చైనా సైతం సొంతంగా ఇంటర్‌నేషనల్ స్పేస్‌స్టేషన్‌ను నిర్మిస్తున్నది. భారత్ సైతం బీఏఎస్‌ని నిర్మిస్తే మూడోదేశంగా నిలువనున్నది. ఈ స్టేషన్‌కు భారత అంతరిక్ష కేంద్రంగా నామకరణం చేశారు. ఇది భవిష్యత్తులో అంతరిక్ష యాత్రల కోసం మైక్రోగ్రావిటీ, మానవ ఆరోగ్యం, లైఫ్ సస్టెయినింగ్ టెక్నాలజీస్‌పై అధ్యయనానికి అనుమతి ఇస్తుంది. అమెరికా, చైనా దేశాలు ఇప్పటికే తమ వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపుతున్నాయి. తాజాగా ఆ జాబితాలో భారత్ పేరు సైతం చేరనున్నది. చంద్రయాన్-1తో చంద్రుడిపై తొలిసారిగా నీటిజాడలను గుర్తించింది. ఆ తర్వాత చంద్రయాన్-3తో దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలిదేశంగా ఇస్రో నిలిచింది.

# మీడియాపై మోహన్ బాబు దాడి

**హైదరాబాద్, డిసెంబర్11(నినాదం):**

మంచు మోహన్ బాబు ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఇప్పటికే ఆయన ఇంటి వద్ద భారీగా పోలీసులను మోహరించారు. మరోవైపు మోహన్ బాబు, మనోజ్, విష్ణు లైసెన్స్ తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈరోజు ఉదయం 10.30గంటలకు విచారణకు హజరు కావాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే మంచు ఫ్యామిలీలోని గొడవను కవరేజ్ చేయడానికి వెళ్లిన మీడియాపై మోహన్ బాబు దాడి చేయడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో టీవీ9 ప్రతినిధి రంజిత్ తీవ్రంగా గాయపడ్డారు. అతడి కంటికి, చెవికి మధ్య మూడు చోట్ల జైగోమాటిక్ ఎముక విరిగినట్లు వైద్యులు తెలిపారు. టీవీ9 మీడియా ప్రతినిధి రంజిత్ పై దాడి చేసిన అనంతరం అక్కడి నుంచి మోహన్ బాబు, విష్ణు వెళ్లిపోయారు. ప్రస్తుతం మంచు మనోజ్ జల్ పల్లిలోని మోహన్ బాబు ఇంటిలోనే ఉన్నారు. మోహన్ బాబు ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే మోహన్ బాబు, మంచు విష్ణు, మంచు మనోజ్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారు.మీడియాపై మోహన్ బాబు దాడి చేసిన ఘటనపై పోలీస్ శాఖ సీరియస్ అయ్యింది. ఈ క్రమంలోనే మోహన్‌బాబు బౌన్సర్లను బైండోవర్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అలాగే మోహన్‌బాబు, విష్ణు గన్‌లను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫిల్మ్ నగర్ పోలీసులు మంచు మోహన్ బాబు, విష్ణు నుంచి తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బుధవారం ఉదయం 10:30 గంటలకు విచారణకు హాజరుకావాలని రాచకొండ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే మోహన్ బాబు నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. జర్నలిస్టుపై దాడికి దిగడంతో మోహన్ బాబుకు వ్యతిరేకంగా పలువురు జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. మీడియాపై దాడికి నిరసనగా ఆయన ఇంటి వద్ద బైఠాయించి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు మోహన్ బాబు ఆసుపత్రిలో చేరారు. గచ్చిబౌలిలోని కాంటినెంటర్ ఆసుపత్రిలో ప్రస్తుతం ఆయనకు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. ఆయన వెంట పెద్ద కుమారుడు విష్ణు ఉన్నారు. టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌పై సినీ నటుడు మోహన్‌బాబు దాడిని ఖండిస్తూ హైదరాబాద్ ఫిల్మ్ చాంబర్ దగ్గర జర్నలిస్ట్ సంఘాలు ఆందోళనకు దిగాయి. సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులంతా ఫిల్మ్ చాంబర్ దగ్గర బైఠాయించి నిరసన తెలిపారు.



హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్ ముందు నిరసన తెలిపారు జర్నలిస్టులు. టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌పై దాడిని ఖండిస్తూ ఆందోళన నిర్వహించారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు టీవీ9 ఉద్యోగులు. ఈ నిరసనలో పాల్గొన్న టీవీ9 మేనేజింగ్ ఎడిటర్ రజినీకాంత్.. మోహన్ బాబు ప్రవర్తనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 70 ఏళ్లు పైబడిన వ్యక్తి.. ఇంత జీవితం చూసిన వ్యక్తి నుంచి ఈ ప్రవర్తన ఊహించలేదన్నారు. గతంలో కూడా మంచు ఫ్యామిలీ ఇలా ప్రవర్తించిన దాఖలాలు ఉన్నాయని.. అప్పటిలానే ఇప్పుడు కూడా పశ్చిత్తాపం కనిపించడం లేదన్నారు రజినీకాంత్. మీడియా కెమెరాలు, మైకులు.. ప్రజలు గొంతకను చూపించే, వినిపించే సాధనాలు అని.. వాటినే వినియోగించి జర్నలిస్టులపై దాడి చేయడం దారుణమన్నారు. గాయపడిన టీవీ9 కుటుంబ సభ్యుడు రంజిత్‌కు సర్జరీ జరుగుతుందని.. అతనికి నెల రోజులు పాటు తిండి తినే ఆస్కారం కూడా లేదన్నారు. పైప్ వేసి ఆహారం అందించాల్సి ఉంటుందన్నారు. రంజిత్‌కు టీవీ9 కుటుంబం మొత్తం అండగా ఉంటుందన్నారు. దాడి సమయంలో మోహన్ బాబు ప్రవర్తనను చూస్తే.. కక్ష పెట్టుకుని కసితీరా కొట్టినట్లుందన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సీరియస్ యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలన్నారు టీవీ9 మేనేజర్ ఎడిటర్ రజినీకాంత్. ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులకు రక్షణ కల్పించేలా చట్టం తీసుకురావాలని కోరారు. కాగా మోహన్ బాబు హెల్త్ అప్డేట్ విడుదల చేసిన తర్వాత మంచు విష్ణు తాజాగా ప్రెస్ మీట్ పెట్టారు. ఈ క్రమంలోనే మీడియాపై దాడి ఘటనను ఇంకా సెన్సేషన్ చెయ్యొద్దని క్షణికావేశంలో మాత్రమే ఆ ఘటన జరిగిందని అన్నారు. మీడియాతో విష్ణు మాట్లాడుతూ.. ''మాది ఉమ్మడి కుటుంబం. మేము కలిసిమెలసి ఉంటామని అనుకున్నాను.. కానీ దురదృష్టవశాత్తూ ఇలా జరిగింది. మేము మళ్లీ తిరిగి కలుస్తామని ఆశిస్తున్నాను. మా నాన్న చేసిన తప్పు మమ్మల్ని అతిగా విపరీతంగా ప్రేమించడం. ప్రతీ కుటుంబంలోనూ ఇలాంటి గొడవలు ఉంటాయి. కాబట్టి, ఈ విషయాన్ని సెన్సేషన్ చేయ్యొద్దు. ప్రజలలో మాకు గుర్తింపు ఉంది. ప్రజల్లోకి తీసుకెళ్లడం కరెక్టే కానీ కొంతమంది హద్దులు మీరి వ్యవహరిస్తున్నారు. మీడియాపై దాడి అనేది కేవలం క్షణికావేశంలో జరిగింది. మా నాన్న ఉద్దేశపూర్వకంగా దాడి చేయలేదు. ఈ జరిగిన ఘర్షణలో నాన్నకు గాయాలయ్యాయి. కన్నప్ప సినిమా కోసం పోస్ట్ ప్రొడక్షన్ కోసం లాస్ ఏంజెల్స్ లో ఉన్నప్పుడు ఇంట్లో జరుగుతున్నాయని నాకు ఫోన్ వచ్చింది. అన్నీ అక్కడే వదిలేసి వచ్చేశాను. నిన్న ఉదయాన్నే వచ్చాను. ఏం జరుగుతుందో అర్థంకాలేదు. వినయ్ నాకు ఒక అన్న లాంటి వాడు. పోలీసులు మాకు నోటీసులు ముందు ఇవ్వక ముందు ప్రెస్ కు రిలీజ్ చేస్తున్నారు. కమిషనర్ ముందు హాజరవుతాను. నిన్న జరిగిన గొడవలో ఓ రిపోర్టర్ కు గాయాలయ్యాయి. అది దురదృష్టకరం. ఆయన ముందు నమస్కారం పెడుతూ ముందుకు వచ్చారు. కానీ ఆ హీట్ మూమెంట్ లో అలా జరిగింది. ఉద్దేశపూర్వకంగా మేము చేయలేదు '' అని అంటూ తన తండ్రి తప్పేం లేదన్నట్లుగా మాట్లాడారు. మంచు విష్ణు మాటలపై జర్నలిస్టు సంఘాలు మండిపడుతున్నాయి. నిన్న మీడియా ప్రతినిధులపై జరిగిన దాడిపై మీడియాకు క్షమాపణ చెప్పకుండానే వెళ్లిపోయారు. దీంతో విష్ణు తీరుపై జర్నలిస్టు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మోహన్‌బాబు ఉన్మాదంతోనే దాడి చేశారని.. మైక్ తీసుకుని కసితీరా దాడి చేయడం చిన్న ఘటనా..? కవరేజ్‌కి వెళ్లిన మీడియాపై దాడి చేసి సమర్థించుకుంటారా..? అంటూ జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు. మంచు మోహన్‌బాబు, విష్ణు తీరుపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. మీడియా ప్రతినిధులపై దాడిని సెన్సేషన్ చెయ్యొద్దని విష్ణు ఉచిత సలహా ఇవ్వడంపై సీరియస్ అవుతున్నారు జర్నలిస్టులు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణం స్పందించి యాక్షన్ తీసుకోవాలని జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నారు. హీరో మంచు మనోజ్‌పై దాడి కేసులో విష్ణు ప్రధాన అనుచరుడు కిరణ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. 3 రోజుల క్రితం తనపై దాడి చేశారని నటుడు మనోజ్ పహడీషరీఫ్ పోలీసులకు కంప్లైంట్? చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన పోలీసులు బుధవారం ఈ అరెస్ట్ చేశారు. జల్‌పల్లిలో తనపై దాడి చేయడమే కాకుండా సీసీటీవీ ఫుటేజ్‌ను మాయం చేశారన్న మనోజ్ కంప్లైంట్? మేరకు మోహన్‌బాబు మేనేజర్ కిరణ్, విజయ్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లుగా సమాచారం. ఇదే కేసులో నలుగురు మోహన్ బాబు సెక్యూరిటీ సిబ్బంది కూడా ఉన్నట్లు సమాచారం.

# ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు..

**సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం**

**శరద్ పవార్ తో అరవింద్ కేజ్రీవాల్ భేటీ**

న్యూఢిల్లీ:

ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి నేపథ్యంలో ఈవీఎం మెషిన్లపై ఇండియా కూటమి నేతల ఆరోపణలు మరింత తీవ్రమయ్యాయి. అవకతవకలు, అనుమానాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కూటమి నిర్ణయించింది. మహారాష్ట్ర రాజకీయ దిగ్గజం శరద్ పవార్, ఢల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మధ్య మంగళవారం జరిగిన భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మహారాష్ట్రలోని హడప్సర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఎన్సీపీ-శరద్ పవార్ నేత ప్రశాంత్ జగ్తాప్ ఈ నిర్ణయాన్ని వెల్లడిరచారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ అఘాడికి అనూహ్య పరాభవం ఎదురైంది. ఢల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈసారి ముందస్తు ప్రణాళిక అవసరమని భావిస్తున్నట్లు కూటమి వర్గాలు చెబుతున్నాయి. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీ గెలిచింది. అయితే, ఈసారి ఏకపక్ష విజయం సాధ్యం కాకపోవచ్చనే విశ్లేషణలు ఉన్నాయి. ఆప్ నేతలపై అవినీతి ఆరోపణలు ఉండడంతో ఈసారి విపక్ష బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈవీఎం యంత్రాలను సుప్రీంకోర్టు గట్టిగా సమర్థిస్తోంది. సమర్థవంతంగానే పనిచేస్తున్నాయని చెబుతోంది. తమరు ఓడిపోతేనే సందేహాలా?, గెలిచినప్పుడు ట్యాంపరింగ్ జరగలేదా? అని విపక్ష పార్టీలను ఇటీవలి విచారణ సందర్భంగా సుప్రీంకోర్ట్ న్యాయమూర్తులు మందలించారు. మరి ఇండియా కూటమి పిటిషన్లు దాఖలైతే సుప్రీంకోర్ట్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

# మోహన్ బాబు దాడిలో గాయపడ్డ జర్నలిస్టుకు సర్జరీ పూర్తి

హైదరాబాద్:



టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు చేసిన దాడిలో గాయపడిన జర్నలిస్టుకు వైద్యులు సర్జరీ చేశారు. జర్నలిస్ట్ రంజిత్‌కు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో డాక్టర్లు సర్జరీ పూర్తి చేశారు. రెండు, మూడుచోట్ల ఫ్రాక్చర్ అయిన జైగోమాటిక్ ఎముకకు వైద్యులు సర్జరీ చేశారు. మరో మూడు, నాలుగు రోజులు ఆ జర్నలిస్టును అబ్జర్వేషన్‌లో ఉంచాలని వైద్యులు తెలిపారు. జర్నలిస్టుకు మెదడు, తలలో అంతర్గతంగా ఏమైనా డ్యామేజీ జరిగిందా అని ఆయన కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. భవిష్యత్తులో ఏమైనా సమస్య తలెత్తుతుందా అని టెన్షన్ పడుతున్నారని సమాచారం. న్యూస్ కవరేజ్ కోసం జల్‌పల్లిలోని మంచు మోహన్ బాబు నివాసానికి మంగళవారం సాయంత్రం వెళ్లిన సమయంలో మీడియా ప్రతినిధి రంజిత్‌పై నటుడు ఒక్కసారిగా దాడి చేయడం కలకలం రేపింది. నమస్తే అంటూ జర్నలిస్ట్ వద్దకు వచ్చిన మోహన్ బాబు ఒక్కసారిగా రంజిత్ చేతిలో ఉన్న న్యూస్ కవర్ చేస్తున్న మైకును లాక్కున్నారు. అంతటితో ఆగకుండా తీవ్ర ఆవేశంతో జర్నలిస్టు తలపై కొట్టడంతో అంతర్గతంగా గాయాలయ్యాయి. చికిత్స కోసం జర్నలిస్టును హాస్పిటల్ తరలించగా పరీక్షించిన డాక్టర్లు ఆయనకు జైగోమాటిక్ బోన్ ఫ్యాక్చర్ అయినట్టుగా నిర్ధారించారు. సర్జరీ సైతం చేయాల్సి ఉంటుందన్నారు. ఈ క్రమంలో బుధవారం నాడు డాక్టర్లు ఆ జర్నలిస్టుకు సర్జరీ చేసి బోన్ ఫ్రాక్చర్ సరి చేశారు. అయితే మూడు, నాలుగు రోజులు వైద్య పర్యవేక్షణలో ఉండాల్సి ఉంటుందని, కోలుకోవడానికి సమయం పడుతుందని డాక్టర్లు తెలిపారు. మీడియా ప్రతినిధిపై మోహన్ బాబు చేసిన దాడిని జర్నలిస్టు సంఘాలతో పాటు పలు సొసైటీలు, నేతలు సైతం తీవ్రంగా ఖండిరచారు. ప్రజల కోసం నిరంతరం వార్తలు చేరువ చేసే వారిపై దాడులకు దిగడం హేయమైన చర్య అని విమర్శిస్తున్నారు. జర్నలిస్టులకు మోహన్ బాబు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. వయసులో అంత పెద్ద వ్యక్తి, సుదీర్ఘమైన అనుభవం ఉన్న మోహన్ బాబు ఆవేశానికి లోనై జర్నలిస్టులతో దురుసుగా ప్రవర్తించి, దాడులు చేయడం సమంజసమేనా అని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై డిసెంబర్ 24 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులకు సూచించింది. మోహన్ బాబు దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ పై బుధవారం విచారించిన హైకోర్టు ఈ తీర్పు వెలువరించింది. మోహన్ బాబు ప్రస్తుతం గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారని తెలిసిందే. నిన్న జల్‌పల్లిలోని ఆయన ఫాం హౌస్ వద్ద జరిగిన ఘటనలో ఆయనకు కంటి కింద స్వల్ప గాయం కాగా, మరోవైపు హై బీపీతో బాధపడుతున్నారని వైద్యులు తెలిపారు. రెండు రోజుల పాటు ఆస్పత్రిలో ఉండాలని, అబ్జర్వేషన్‌లో ఉంచామని వైద్యులు ప్రకటించారు. మంచు వివాదంలో మోహన్ బాబు, మంచు విష్ణు, మనోజ్‌లకు రాచకొండ పోలీసులు నోటీసులు జారీ చేశారు. సీపీ కార్యాలయంలో హాజరైన మనోజ్ శాంతిభద్రతల సమస్య సృష్టించబోనని రూ.1 లక్ష రూపాయలకు బాండ్ ఇచ్చారు. పోలీసుల ఎదుట తాను హాజరు కావాల్సిన అవసరం లేదని మంచు విష్ణు పేర్కొన్నారు.

# యాసంగిలో సన్నాల సాగు కలిసొచ్చేనా..?

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

**రాష్ట్ర వ్యాప్తంగా రైతన్నలు రబీ పంట సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఇందుకోసం రైతులు దుక్కులు దున్ని నారుమడులు రెఢీ చేసుకుంటున్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ప్రకటించింది. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు బోనస్ చెల్లించడంతో యాసంగి సీజన్ కలిసి వస్తుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి ఖరీఫ్‌లో రైతులు సన్నరకం వడ్లను ఎక్కువగా సాగుచేస్తారు. యాసంగి సీజన్‌లో మాత్రం దొడ్డు రకానికే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. ఎందుకంటే యాసంగిలో నీటి కొరత, చీడ పీడలు, చలి తీవ్రత కారణంగా తక్కువ సమయంలో పంట దిగుబడినిచ్చే దొడ్డురకం వడ్లనే సాగుచేస్తుంటారు. కానీ ఖరీఫ్ సీజన్‌లో సన్నరకం వడ్లు పండించిన రైతులకు ప్రభుత్వం బోనస్ అందించడంతో యాసంగి సీజన్‌లో సైతం సన్ రకం సాగుచేసేందుకు మొగ్గు చూపుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఖరీఫ్ కోతలు దగ్గర పడడంతో యాసంగి సీజన్ సాగుకు సన్నద్ధమవుతున్నారు. రైతులు తమ పొలాలను దుక్కిదున్ని నారుమడులు రెఢీ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో యాసంగి సీజన్‌లో సన్నరకం వడ్లకు వాతావరణం అనుకూలిస్తుందా అనే అనుమానాలు రైతుల్లో ఆందోళన కలిగిస్తోంది.**

రాష్ట్రంలో 31లక్షల ఎకరాల్లో వరి అంచనా

రాష్ట్రంలో యాసంగి పంటల సాగు విస్తీర్ణపు ప్రాథమిక లక్ష్యాలను ప్రభుత్వం ఖరారు చేసింది. అన్నిరకాల పంటలు కలిపి 46,49,676 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయించాలని ప్రాథమిక ప్రణాళిక రూపొందించింది. ఈ ప్రణాళికలో ప్రధానంగా అత్యధిక శాతం వరిసాగు విస్తీర్ణమే ఆక్రమించింది. గత ఏడాది యాసంగితో పోలిస్తే ఈ యాసంగిలో సుమారు 10లక్షల ఎకరాల్లో వరిపంట సాగుకు అధికంగా అంచనా వేసింది. గత యాసంగిలో పంట సాగు విస్తీర్ణం 36,43,770 ఎకరాలుగా ప్రాథమిక అంచనా వేసింది. వరి పంట 31,01,258 ఎకరాల్లో సాగు చేయించాలని ప్రాథమిక లక్ష్యాలు ఎంపిక చేసింది. గత యాసంగిలో వరిసాగు 22,19,326 ఎకరాలుగా ప్రాథమిక అంచనా వేసింది. ఈసారి వరిసాగు విస్తీర్ణంపై ఎటువంటి ఆంక్షలు లేకపోవడంతో వ్యవసాయ శాఖ కూడా సాగు విస్తీర్ణపు అంచనాలను మరో 10లక్షల ఎకరాలకు పెంచింది. ధాన్యపు పంటల్లో వరి తర్వాత మొక్కజొన్న పంట 4,32, 281 ఎకరాల్లో సాగుకు ప్రణాళిక రూపొందించింది. గోధుమ 12, 375 ఎకరాలు, జొన్న 75, 174 ఎకరాలు, సజ్జ 22, 967ఎకరాలు, రాగి 689ఎకరాల విస్తీర్ణంలో సాగు అంచనాలు రూపొందించింది. చిరుధాన్య పంటల్లో కొర్ర 148 ఎకరాలు, ఇతర పంటలు 17ఎకరాల్లో సాగుకు అంచనా వేసింది.

### బోనస్‌పై రైతుల ఆశలు..

ఖరీఫ్ సీజన్‌లో సన్నరకం వడ్లకు ప్రభుత్వం బోనస్ చెల్లించడంతో యాసంగి సీజన్‌పై రైతుల ఆశలు నెలకొన్నాయి. యాసంగి సీజన్‌లో సన్నరకం వరిసాగు చేస్తే బోనస్ వస్తుందని ఆ వైపే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. గతంలో యాసంగి సీజన్‌లో దొడ్డు రకం సాగుచేసిన రైతులు సైతం సన్నరకం వరి పంటను సాగు చేసేందుకు సిద్ధం అవుతున్నారు. నీటి వసతి సమృద్ధిగా ఉండటంతో వానాకాలం వరి పంట కోసిన వెంటనే నారు మడులను సిద్ధం చేసుకుంటున్నారు. కొంత మంది రైతులు నారు ఏపు దశకు రాక ముందే బురద దుక్కులను సైతం సిద్ధం చేసుకుంటున్నారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సౌకర్యంతో పాటుగా నీటి వనరులు ఉండటంతో సన్నాల వైపు రైతులు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.

### యాసంగిలో దిగుబడి వచ్చేనా...

సాధారణంగా యాసంగి సీజన్‌లో పంట దిగుబడి ఒక్కో విధంగా ఉంటుంది. ఒక్కోసారి పంట దిగుబడి వస్తే ఒక్కోసారి పూర్తిగా పంటను కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి.



అలాగే ఈ సీజన్‌లో ఎక్కువగా దొడ్డు రకం వరి పంటను సాగు చేసి అధిక దిగుబడి సాధించిన రైతులు ఉన్నాయి, కానీ సన్నరకం పంటకు దిగుబడి వచ్చే అవకాశాలు చాలా అరుదుగానే ఉంటాయి, ముఖ్యంగా నీటి కొరత, చీడపీడలతో దిగుబడి తగ్గే అవకాశాలే ఎక్కువగా ఉంటాయి, ఈ క్రమంలో యాసంగి సీజన్‌లో దొడ్డు రకం పంటనే ఎక్కువగా సాగు చేసే వారు. కానీ ఈసారి మాత్రం అందుకు బిన్నంగా సన్నరకం వరి పంటను సాగు చేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

### దొడ్డు రకం సాగు చేస్తే...

యాసంగి సీజన్‌లో దొడ్డు రకం వరి పంటను సాగు చేస్తే వచ్చిన దిగుబడిని ఏమి చేయాలనే ఆలోచన రైతుల్లో నెలకొంది. గతంలో దొడ్డు రకం వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసేది. కానీ ఈసారి సన్నరకం వడ్లకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుండటంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. దొడ్లు రకం వడ్లను కొనుగోలుచేసి ప్రజాపంపిణీ వ్యవస్త ద్వారా ప్రజలకు బియ్యం అందించేవారు. కానీ ఈసారి రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో ఏ పంట సాగు చేయాలనే ఆలోచన రైతుల్లో నెలకొంది.

### అవగాహన కల్పించని అధికారులు...

గతంలో ఏ సీజన్‌లో ఏ పంటలు సాగు చేయాలనే విషయంపై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించేవారు. ప్రభుత్వం సైతం ముందుగానే వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలనే సూచనలు చేసేది. అలాగే యాసంగితో ఎక్కువగా ఆరుతడి పంటలను సాగుచేయాలని విస్తృత ప్రచారం కూడా చేసింది. కానీ ఈసారి ఖరీఫ్ ముగిసి యాసంగి పంటలు సాగు చేసునే సమయం ఆసన్నమైనా ఇప్పటి వరకు రైతులకు అవగాహన మాత్రం కల్పించిన దాఖలాలు లేవు. దీంతో ఈ యాసంగిలో ఏ పంట సాగు చేయాలనే సందిగ్దం రైతుల్లో నెలకొంది.

శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రత్యేక విభాగమే

# శ్రీ చైతన్య నాలెడ్జ్ హబ్

**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** విద్యారంగంలో 40 ఏళ్లుగా సంచలన విజయాలు సాధిస్తూ ఎందరో విద్యార్థులను ఇంజనీర్లుగా, డాక్టర్లుగా జాతికి అందించిన ఘన చరిత్ర కలిగిన శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రత్యేక విభాగమే శ్రీ చైతన్య నాలెడ్జ్ హబ్. ఈ నాలెడ్జ్ హబ్ ఐఐటీ జెఈఈ నీట్, ఒలింపియాడ్స్ మరియు జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడంపై దృష్టి పెడుతుంది. ఏవడ నుండి పదవ తరగతులకు ఫౌండేషన్ కోర్సులు అందిస్తూ, ప్రణాళికబద్ధమైన పోటీ పరీక్షలకు పాఠశాల విద్యలోనే సిద్ధం చేయడం ద్వారా ప్రతి విద్యార్థితో అత్యుత్తమ ర్యాంకులు సాధింపజేస్తుంది. తద్వారా ప్రతి విద్యార్థి విలువైన సమయాన్ని వృధా కానీయకుండా పటిష్టమైన కార్యాచరణ రూపొందిస్తుంది.

**నాలెడ్జ్ హబ్ సెంటర్లలో అత్యుత్తమ ఫలితాలు:** నీట్ 2024లో 18 మంది విద్యార్థులు 700/720 కంటే ఎక్కువ స్కోర్ చేశారు మరియు 85% మంది విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించారు. జెఈఈ -మెయిన్ 2024లో ఏఐఆర్ 100 కింద 7 మంది విద్యార్థులు సాధించారు మరియు 72% మంది విద్యార్థులు జె ఈ ఈ కి అర్హత సాధించారు. 40% కంటే ఎక్కువ మంది విద్యార్థులు భారతదేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన వైద్య మరియు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశాలు పొందారు. నాలెడ్జ్ హబ్ గురించి శ్రీ చైతన్య విద్యా సంస్థల అకాడమిక్ డైరెక్టర్ సుషమ మాట్లాడుతూ.. మా శ్రీ చైతన్య నాలెడ్జ్ హబ్ ద్వారా విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు గీటురాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తూ, సమయాన్ని ఆదా చేస్తూ టాప్ ర్యాంకులు సాధించగలిగే కరికులం అందిస్తున్నాం. మేము మా నాలెడ్జ్ హబ్ ద్వారా సాధిస్తున్న విజయాలు శ్రీ చైతన్య యొక్క అసమాన బోధన, నిర్మాణాత్మక పాఠ్యాంశాలు మరియు ఉన్నత శిక్షణ పొందిన మా అధ్యాపకుల నిరంతర కృషికి నిదర్శనం. చైతన్య నాలెడ్జ్ హబ్ లో, విద్యార్థుల ఆకాంక్షలను విజయాలుగా మార్చడానికి మేము కట్టుబడి ఉన్నాము. మా నిరూపితమైన పద్ధతులు మరియు 40-సంవత్సరాల వారసత్వం యొక్క ఏకీకరణతో, విద్యార్థులు బోర్డు పరీక్షలు మరియు పోటీ పరీక్షలలో రాణించడానికి ఉత్తమ విద్యా ప్రమాణాలను అందిస్తున్నాం. నాలెడ్జ్ హబ్ సెంటర్లలో సాధించిన అద్భుతమైన విజయం తరతరాలుగా సాధకులను శక్తివంతం చేయడంలో మా అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు

22వ వార్షికోత్సవం సందర్భంగా

# బిగ్ 'సి'లో వినూత్న ఆఫర్లు




**హైదరాబాద్,(నినాదం న్యూస్):** దక్షిణ భారతదేశం లోనే నెంబర్ వన్ మొబైల్ రిటైల్ విక్రయ సంస్థ బిగ్ సి తన 22వ వార్షికోత్సవం సందర్భంగా వినూత్న ఆఫర్లను ప్రకటించింది. సంస్థ ఫౌండర్, సీఎండి ఎం. బాలు చౌదరి ఈ ఆఫర్ల వివరాలను వెల్లడించారు. తమ బిగ్ 'ప్రారంభించి.. 22 వసంతాలు పూర్తయ్యాయని, ఆరంభించిన అనతి కాలంలోనే బిగ్ 10 మొబైల్ ఫోన్లకు సంబంధించిన ప్రతి రంగంలోనూ నెంబర్ వన్ స్థానానికి ఎదిగిందని ఆయన తెలిపారు. ప్రతి పండుగను, ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించడం తమ బిగ్ ఆనవాయితీ అని. అదే విధంగా ఈ 22వ వార్షికోత్సవం సందర్భంగా కూడా వినూత్న ఆఫర్లను ప్రకటిస్తున్నామని ఆయన తెలిపారు. స్మార్ట్ ఫోన్ కొనుగోలు పై రూ.5,999/- విలువగల స్మార్ట్ వాచ్ లేదా రూ.1,700/- విలువ గల బియర్ బర్డ్స్‌ను కేవలం రూ. 22/- కే అంది స్తామని ఆయన తెలిపారు. అంతేకాక. 10% వరకు తక్షణ క్యాష్ బ్యాక్, మొబైల్ కొనుగోలు కొరకు జీరో డౌన్ పేమెంట్, నో కాస్ట్ ఈఎంఐ ఆఫర్లను కూడా అందిస్తున్నామని. ఆయన వివరించారు. అవి మాత్రమే కాక ప్రతి మొబైల్ కొనుగోలుపై ఒక ఖచ్చితమైన బహుమతిని కూడా అందిస్తామని ఆయన తెలిపారు. ఏ.టి.యం కార్డుపై ఎలాంటి వడ్డీ, డౌన్ పేమెంట్ లేకుండానే మొబైల్, స్మార్ట్ టీవీ, ల్యాప్టాప్, ఎయిర్ కండీషనర్‌లు కొనుగోలు చేసే ఆకర్షణీయమైన సదుపాయాన్ని కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. బిగ్ " అంటే మొబైల్... మొబైల్ అంటే బిగ్ 'అని చెప్పుకునే రీతిలో తమ బిగ్" అభివృద్ధి చెందిందని, మొబైల్ ఫోన్లకు సంబంధించిన ప్రతి రంగం లోనూ బిగ్ 'సి' నెంబర్ వన్‌గా కొనసాగుతోందని ఆయన అన్నారు. తమ ప్రణాళిక, శ్రమ ఉన్నత వ్యాపార విలువలకు.. ప్రజానీకం ఆదరాభిమానాలు తోడవడంతోనే... తమకు ఈ అత్యున్నత స్థాయి, స్థానం లభించాయని ఆయన పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలలోని ప్రజానీకమంతా ఆగ్ నీ అందిస్తున్న ఈ అమిత ఆకర్షణీయమైన ఆఫర్లను వినియోగించుకొని, అత్యుత్తమమొబైల్స్ ను సొంతం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923KL2010PLC039179
యూనిట్ 301 - 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093,
సంప్రదించు నెం. 022-68194000/022-66211000.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు )

అది అలావుండగా, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("MAHOFIN") వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలను** కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇచ్చట దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **వాస్తవముగా స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేస్తూ నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జికి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | పంపిన డిమాండ్ నోటీస్ తేది & రావలసిన బకాయి మొత్తం | వాస్తవముగా స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | శివరాత్రి వీరాస్వామి, ఉప్పలమ్మ శివరాత్రి, శివరాత్రి నాగరాజు & గుంజ సాయి/ NLAP0112004956/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్- 506101, వరంగల్, పి.ఓ. రాజోల్, మహబూబాబాద్ జిల్లా, మెయిన్ రోడ్, కురవి మండలం, రాజోల్ గ్రామం, ఇం.నెం. 4-49 యావదాస్తి. | 08-01-2024 & Rs.4,46,256/- | 09-12-2024 |

తేది: 12-డిసెంబర్-2024, ప్రదేశము: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093,
సంప్రదించు నెం.: 022-68194000/022-66211000.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN")** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలను** కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇచ్చట దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **వాస్తవంగా స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేస్తూ నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జికి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నెంబర్ / బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | అసలైన స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | ఉట్కూర్ గంగాధర్ గౌడ్, ఉట్కూర్ గోదావరి, ఉట్కూర్ గౌతమ్ గౌడ్, ఉట్నూర్ రక్షిత & ఇందూర్ భూషణం/ NLAP0111005705/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్-503206, నిజామాబాద్, మోస్రా పిఓ, అజీమ్ కిరాణా షాప్ దగ్గర, వర్ని మండలం మరియు మోస్రా గ్రామంలోని, జి పి నెం. 4-67 గల యావదాస్తి. | 19-02-2024 & Rs.4,55,406/- | 06-12-2024 |

తేది: 12 డిసెంబర్, 2024, ప్రదేశము: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# గాయత్రిలో గీతా జయంతి వేడుకలు




**పెద్దపల్లి డిసెంబర్ 11 నినాదం:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో గీతా జయంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణుని విగ్రహానికి గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ - కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు పూలమాల వేశారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, కర్తవ్య నిర్వహణలో ఎదురయ్యే సమస్యలకి, సందిగ్ధతకి సమాధానంగా భగవద్గీత ఈ నాటికీ,ఏ నాటికీ ప్రమాణంగా నిలుస్తుంది అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో అద్భుత ఆవిష్కరణలు చేసిన పలువురు విజ్ఞాన శాస్త్రవేత్తలు సైతం తమ ఆవిష్కరణలకు ప్రేరణ భగవద్గీత లోని కొన్ని వాక్యాలే అని చెప్పడం భగవద్గీత యొక్క గొప్పదనాన్ని తెలియజేస్తుందన్నారు. ఇది సుమారు 5500 సంవత్సరాల పూర్వం ఉపదేశించబడినా కూడా ప్రస్తుత కాలపు మానవులకు ఉపయోగపడడం విశేషము.ఇది మానవుల్ని మానవత్వం కలిగిన మంచి మార్గంలో నడిపిస్తుంది. సాక్షాత్తు కృష్ణ భగవానుడు బోధించిన జ్ఞానము గనుక ఇది హిందువుల పరమ పవిత్ర గ్రంథాలలో ఒకటి. కాబట్టి విద్యార్థులంతా గీతా పారాయణం చేయడం వల్ల ఎన్నో గొప్ప విషయాల పట్ల జ్ఞానం పొంది, మంచి మార్గం లో జీవితాన్ని సాగించడానికి దోహదపడుతుందని అన్నారు. ఇది కేవలం ఒక మతానికి సంబంధించిన గ్రంథంగా భావించకుండా, మన జీవన గమనంలో గొప్పగా రాణించడానికి ఇందులో శ్రీ కృష్ణ భగవానునిచే చెప్పబడిన ఉపదేశాలు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. అందువల్లనే భగవద్గీత పుట్టిన రోజుని మనం గీతా జయంతిగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.అనంతరం ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ చూపిన పూరెల్ల హన్విత 9వ, కొమురవెల్లి కార్తీక్ 7వ,లకు ఛైర్మన్ దంపతులు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఆలపించిన భగవద్గీత శ్లోకాలు అందరినీ ఆశ్చర్యచకితులను చేశాయి.అనంతరం తక్కువ సమయంలోనే ఎక్కువ మంది విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను కంఠస్థం చేసి,రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చూపడంలో విశేష కృషి చేసిన ఉపాధ్యాయురాళ్ళు సృజన, శాంత లక్ష్మి,రాజమణి లను శ్రీనివాస్ - రజనీ దేవి దంపతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

UNITY Small Finance Bank
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయము: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098
స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును.
సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | తనఖా ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి (ల) వివరణ | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|---|
| 1.త్రినాథ్ సెంటరింగ్ వర్క్స్ 2. వేట త్రినాథ్ 3. వేట రాంబాబు 4. వేట సత్యవతి రుణ ఖాతా సంబర్: USFB-VJWLOAN000005009452 స్వాధీనత రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 10-12-2024 | నూజివీడు సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ముసునూరు మండలం, అక్కిరెడ్డిగూడెం గ్రామం & గ్రామ పంచాయతీలోని ఆర్.ఎస్.నెం. 104/1లో అస్సెస్‌మెంట్ నెం. 517 (పన్ను రశీదు ప్రకారం), డోర్ నెం. 3-135 గల ఆస్తిలో 460 చ.గ.ల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: గద్దె వేష్ణుటేశ్వర రావ్ మరియు ఈ ఆస్తికి దారి, దక్షిణం: ఉలాస చిన్న రామయ్య ఆస్తి, తూర్పు: రవి భాస్కర రావు మరియు ఇతరుల ఆస్తి, పడమర: వేట రాంబాబు ఆస్తి. ఉత్తరం వైపున 5.0 చ.గ.ల పంచాయతీ రోడ్ వైపుగా పాత్‌వే విస్తీర్ణం: 460.0 చ.గ.ల ఆస్తి. | డిమాండ్ నోటీసు. తేదీ: 12.09.2024 మొత్తం 12/09/2024 నాటికి రూ. 30,95,445.85/- (రూపాయలు ముప్పై లక్షల తొంబై ఐదు వేల నాలుగు వందల నలభై ఐదు మరియు పైసలు ఎనభై ఐదు మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు |

తేది: 12.12.2024 సం/- (అధీకృత అధికారి)
ప్రదేశం: కృష్ణా జిల్లా, ఆం.ప్ర. యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

80 లక్షల ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల

# వివరాలు నెలాఖరులోపు సేకరించాలి


- రాష్ట్ర రెవెన్యూ, సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనకు ఒక సర్వేయర్ నియామకం
- పకడ్బందీగా గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు చర్యలు
- డిసెంబర్ 14న డైట్ చార్జీల పెంపు లాంచ్




**పెద్దపల్లి,డిసెంబర్ 11(నినాదం):** రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న సుమారు 80 లక్షల మంది వివరాలను డిసెంబర్ నెలాఖరు లోగా సంపూర్ణంగా సేకరించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి,తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు,గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, సంక్షేమ హాస్టల్స్,తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో మనం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ డిసెంబర్ 9 వరకు ఘనంగా వేడుకలు జరిపిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.డిసెంబర్ 5న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని,డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమంతో పాటు ఈ విద్యా సంస్థలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని,ఈ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అంది దిశగా కృషి చేయాలని అన్నారు. హాస్టల్స్ కు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని,ఇందులో అధికంగా నూక వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని వీటిని పరిశీలించి కలెక్టర్లు నాణ్యమైన బియ్యం, విద్యాసంస్థలకు చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు.రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ప్రజా పాలన ద్వారా సేకరించిన దరఖాస్తు లలో ఇందిరమ్మ ఇండ్ల కింద ప్రభుత్వానికి 80 లక్షల దరఖాస్తులు వచ్చాయని,వీటిని సర్వేయర్ ద్వారా ఇంటింటికి తిరుగుతూ క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తులు సర్వే కొసం ఒక సర్వేయర్ చొప్పున సర్వే చేసేందుకు అవసరమైన సిబ్బంది గుర్తించి వారికి శిక్షణ కార్యక్రమం 2 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. సర్వే కోసం నగరంలోని వార్డు అధికారులు, బిల్ కలెక్టర్,జూనియర్ అసిస్టెంట్,రూరల్ ప్రాంతాల్లో గ్రామస్థాయి సిబ్బంది సర్వేయర్ లుగా నియమించాలని అన్నారు.ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొసం దరఖాస్తు చేసుకున్న ప్రజలకు యాప్ ద్వారా సిబ్బంది వివరాల సేకరణకు వస్తున్నారని ముందస్తు సమాచారం అందించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతన దరఖాస్తులు తీసుకోవడానికి వీలు లేదని, పాత దరఖాస్తుల పరిశీలన కొసం మాత్రమే సర్వే చేస్తున్నామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ప్రతి సర్వేయర్ రొజుకు 20 ఇండ్ల దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలని అన్నారు. గ్రూప్ 2 పరీక్షలను ఎటువంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సీఎస్ అధికారులకు సూచించారు. డిసెంబర్ 14న జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, మాడల్ స్కూల్స్,ఆశ్రమ పాఠశాలలు,కేజీబీవి లో 40% డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని సీఎస్ ఆదేశించారు. డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించాలని, ముఖ్యంగా తల్లి హాజరయ్యే విధంగా చూసుకోవాలని అన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమం జరగాలని, ఆ రోజు విద్యార్థులకు స్పెషల్ ఆహారం అందించాలని, ప్రతి విద్యా సంస్థలు మెన్యు కు సంబంధించి వివరాల ఫ్లెక్సీ ప్రచురణ చేయాలని అన్నారు. పాఠశాలల్లో వంట గది నిర్వహణ, పిల్లలకు అందించాల్సిన నాణ్యమైన ఆహారం తదితర అంశాలపై స్టాఫ్‌కు అవగాహన కల్పించాలని అన్నారు. డైట్ చార్జీల పెంపు కార్యక్ర మంలో మంత్రులు, జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యేలు పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు ఉన్నతాధికారులు పాల్గొనేలా చూడాలని సీఎస్ తెలిపారు. ప్రతి పరీక్ష చాలా కీలకమని, ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు జరగకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని చైర్మన్ కలెక్టర్లను కోరారు. ప్రతి అభ్యర్థికి ఓఎంఆర్ షీట్ ప్రత్యేకంగా ఉన్నందున పరీక్ష హాలలో అభ్యర్థి రాకపోయినా అతని స్థానంలో ఓఎంఆర్ షీట్ ప్రశ్నాపత్రం అలాగే పెట్టాలని, ఒకరి ఓఎంఆర్ షీట్ మరొకరికి ఇవ్వడానికి వీలు లేదని, పరీక్షా కేంద్రాలకు అభ్యర్థుల సకాలంలో చేరుకునేలా ముందుగానే విస్తృత ప్రచారం జిల్లాలలో కల్పించాలని,పరీక్ష సమయాలు, గేటు ఏ సమయంలో మూసి వేస్తాం వాటి అంశాలు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య, సురేష్,ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నాగలేశ్వర్,జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో నూతన టూరిజం పాలసీ

- రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పనే లక్ష్యం
- కొత్త టూరిజం పాలసీని అమల్లోకి
- టూరిజానికి సరైన ప్రోత్సాహం, నిధుల కేటాయింపు
- ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం




**అమరావతి:**రాష్ట్రాలకు ఆదాయాన్ని తెచ్చే శాఖల్లో టూరిజం ఒకటి. సరైన మౌలిక సదుపాయాలు కల్పిస్తే టూరిజం నుంచి అధిక ఆదాయం పొందవచ్చు నేదానికి కేరళ ఒక ఉదాహరణ నిలుస్తోంది. ఆ రాష్ట్ర ఆదాయంలో టూరిజంకు ప్రత్యేక స్థానం ఉంది. అలాగే ఆంధ్రప్రదేశ్ లో సైతం టూరిజం అభివృద్ధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. దేశంలోనే ప్రసిద్ధి చెందిన ఆలయాలు, బీచ్‌లు, టూరిస్ట్ ప్రదేశాలకు ఏపీ కేంద్రంగా ఉంది. అయితే సరైన ప్రోత్సాహం లేక పర్యాటక అభివృద్ధికి నోచుకోవడం లేదు. గత ప్రభుత్వాలు సంక్షేమంపై దృష్టి పెట్టి, టూరిజాన్ని నిర్లక్ష్యం చేశాయ నేది నిపుణుల అభిప్రాయం. టూరిజాన్ని ఆదాయ మార్గంతో పాటు ఉపాధి కల్పన వనరుగా చూడాలని ప్రభుత్వాలకు సూచిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుమల, శ్రీశైలం, విశాఖ బీచ్ లు, అరకు లోయ, కోనసీమ అందాలు ఇలా ఎన్నో పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. అయితే అవసరమైన నిధులు కేటాయించి ప్రోత్సహిస్తే... కేరళ తరహాలో ఏపీ కూడా పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందనే వాస్తవం. ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది. రానున్న ఐదేళ్లు (2024-29) ఏపీ టూరిజం పాలసీని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పన అంశాలే లక్ష్యంగా నూతన టూరిజం పాలసీని అమల్లోకి తెస్తున్నట్లు స్పష్టం చేసింది. ఏపీలో పర్యాటక ప్రాజెక్టులకు సంబంధించి మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా నూతన పాలసీ ఉంటుందని పేర్కొంది. ఎకో టూరిజం, క్రూయిజ్ టూరిజం, బీచ్ సర్క్యూట్‌లు, బ్యాక్ వాటర్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు నూతన పాలసీ అనువుగా ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఈ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు పర్యాటక పాలసీ ఉంటుందని తెలిపింది. పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించడం, పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయడం, విదేశీ టూరిస్టులను ఆకర్షించేందుకు నూతన పాలసీని రూపొందించింది. విశాఖపట్నం, అరకు వ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి ప్రాంతాల్లో ఏడు యాంకర్ హబ్ లు ఏర్పాటు చేయబోతున్నట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఇటీవల తెలిపారు. అమరావతి-నాగార్జున కొండ, విశాఖపట్నం- తొట్లకొండ ప్రాంతాల్లో బుద్ధిస్ట్ సర్క్యూట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు, శైవక్షేత్రాలు ఆలయాలను కలిపేలా 10 సర్క్యూట్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. కోస్టల్ టూరిజం సర్క్యూట్ లో భాగంగా విశాఖ, కాకినాడ, శ్రీకాకుళం, నెల్లూరు, మచిలీపట్నం ప్రాంతాల్లో ఐదు బీచ్ సర్క్యూట్ లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రివర్ టూరిజం సర్క్యూట్, 2 క్రూయిజ్ టూరిజం సర్క్యూట్ లను అభివృద్ధి చేస్తామన్నారు. శ్రీకాకుళం-విశాఖ, తూర్పుగోదావరి- గుంటూరు, కర్నూలు- నెల్లూరులలో ఎకో టూరిజం సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో టూరిజం అభివృద్ధి మరిన్ని అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. సుదీర్ఘమైన సముద్ర తీరం, పచ్చని వాతావరణం, ప్రముఖ ఆలయాలు, నదుల్లో బోటింగ్, ఇతర రాష్ట్రాలు దేశాలతో సులభమైన కనెక్టివిటీ.. ఇలా టూరిజానికి అనుకూలమైన ఎన్నో అంశాలు ఏపీలో ఉన్నాయి. వీటన్నింటికీ ప్రభుత్వ ప్రోత్సాహం, నిధుల కేటాయింపు ఉంటే ఏపీలో టూరిజం మరో అడుగు ముందుకు వేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# విశాఖలో గూగుల్ ఆఫీస్

ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం - కలెక్టర్ల సమావేశంలో ప్రకటించిన సిఎం చంద్రబాబు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు మరో ప్రతిష్టాత్మకంగా సంస్థ రానుంది. ప్రపంచంలోనే దిగ్గజ సంస్థగా పేరున్న గూగుల్ తన కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించబోతోంది. ఆ సంస్థ ప్రతినిధులు సీఎం చంద్రబాబుతో సమావేశమై చర్చలు జరిపారు. విశాఖ కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభించేందుకు కూడా ఒప్పందం చేసుకున్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. నిరంతరం శ్రమిస్తుంటేనే ఫలితాలు వస్తాయని ప్రయత్నాన్ని ఆపకూడదని వారికి సూచించారు. విశాఖ కేంద్రంగా గూగుల్ కంపెనీ తన కార్యకలాపాలను ప్రారంభించబోతోందని చెప్పారు. ఇది మంత్రి లోకేష్ పట్టుదలతో సాధ్యమైందన్నారు. గూగుల్ ఆఫీస్ యాక్టివిటీస్ ప్రారంభమైతే విశాఖ చరిత్ర మారిపోతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. అందుకే నిరంతరం ప్రయత్నిస్తూ ఉంటే కచ్చితంగా మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ప్రస్తుతం కాలంలో హార్డ్ వర్క్‌తో సాధ్యం కాని పనులు స్మార్ట్ వర్క్‌తో పూర్తి అవుతున్నాయని చెప్పుకొచ్చారు. మొదటి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కి రాష్ట్రంలో చీకటి అమలుకొని ఉందని ఇప్పుడు రెండో కాన్ఫరెన్స్ నాటికి వెలుగు వస్తున్నాయని అన్నారు చంద్రబాబు. గవర్నమెంట్ విజన్ తెలియజేయడానికి ఈ కాన్ఫరెన్స్ ఉపయోగపడుతుందని చెప్పారు. టెక్నాలజీ ద్వారా రాష్ట్రంలో గంజాయి నీ నిర్మూలిస్తున్నామన్నారు. గతంలో పదో తేదీకి కూడా జీతాలు రాని పరిస్థితి ఉండేదని ఇప్పుడు ఒకటో తేదీకి జీతాలు పడుతున్నాయని వివరించారు.

# సమ్మె బాట పట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగులు







- సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెతో మూతపడిన మండల విద్యా వనరుల కేంద్రం
- ఆకలి పోరాటం... ఆఖరి పోరాటమే
- పని భారం ఎక్కువ.. జీతాలు తక్కువ
- సమగ్ర శిక్ష ఉద్యోగుల రోదన

**ఆళ్లపల్లి, డిసెంబర్ 11 (నినాదం న్యూస్):** లిసమగ్ర శిక్ష కాంట్రాక్టర్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఎంటిఎస్ సాధన కొరకు దాదాపు 5 రోజులుగా వివిధ రూపాలలో నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం కనికరించాలని వేడుకుంటున్నారు. పని భారం ఎక్కువ జీతాలు తక్కువ అంటురోదిస్తున్నారు. బానిస బతుకులు బతుకుతున్నామని ఇంత పెద్ద మొత్తంలో చదువుకొని, ఇంత తక్కువ జీతాలకు పనిచేయడం అవమానాలు పడటం, పరిపాటిగా మారిందని, తగ్గొద్దు తగ్గేది లేదు అన్నట్టుగా అమీ తుమీ తేల్చుకునేందుకు సమగ్ర శిక్ష కుటుంబ సభ్యులు సమ్మెకు సయ్యంటూ సిద్ధమై రాష్ట్రవ్యాప్తంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆళ్లపల్లి, పలు మండలాల నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా కేంద్రం కొచ్చి సమ్మె కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం పెద్దలు అధికారులు చర్చలకు పిలిచిన సఫలీకృతం అవ్వలేదు. యధావిధిగా సమ్మెను కొనసాగించాలని కొందరు తమ తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూనే సమ్మె రెండో రోజు చేరుకుంది. ఆకలి పోరాటం.. ఆఖరిపోరాటం కావాల్సిందేనని సమగ్ర శిక్ష కుటుంబ సభ్యులు సమగ్ర శిక్ష కాంట్రాక్టర్ ఉద్యోగుల సంఘం పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు.

సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. ఈనెల 6 తేదీ నుండి 9వ తేదీ వరకు సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు చేపట్టారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో మంగళవారం నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆళ్లపల్లి మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు సిఆర్పి రామయ్య మీడియా మిత్రులతో ఓ ప్రకటనలో మాట్లాడుతూ... సమ్మెలో కేజీబీవీ బోధన, బోధ నేతర సిబ్బంది, యూఆర్ ఎస్ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సనులు, మెసెంజర్ లో ఈ సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు. కేజీబీవీ లలో బోధన నిలిచిపోయిందని, రానున్న రెండు నెలల నుంచి మూడు నెలల్లో ఇంటర్మీడియట్ పదవ తరగతి పరీక్షలు ఉన్నాయని, సమగ్ర శిక్ష ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. మండలానికి సంబంధించిన విద్యాపరమైన విషయాలు క్రోడీకరించేవారు లేక మండల విద్యాధికారులు తికమక పడుతున్నారని. సమగ్ర శిక్ష ఉద్యోగులు లేకపోతే విద్యాశాఖలో ఒక్క పని కూడా ముందుకు సాగదని తెలిపారు. కంప్యూటర్ పై అవగాహన ఉన్న ఉపాధ్యాయులను బతిమిలాడుతూ పనిచేయించుకునే ప్రయత్నం చేస్తున్నారని, వారికి ఈ పనులపై సరైన అవగాహన లేక విద్యార్థులకు ఆధార్ అప్డేషన్ పనులు ఆగిపోయాయని తెలిపారు. ఏళ్లుగా పని చేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేశారు. అప్పటివరకు కనీసం పే స్కేల్ ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి 20 లక్షల జీవిత బీమా, పది లక్షల ఆరోగ్య భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ ప్రయోజనాల కింద 25 లక్షలు చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో వెయిటేజ్ ఇవ్వాలని పిటిఐలకు 12 నెలల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఉత్సాహంగా కొనసాగిన సీఎం కప్ క్రీడా పోటీలు



**ఆళ్లపల్లి, డిసెంబర్ 11 (నినాదం న్యూస్):** గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిందని ఎంపీడీవో తేజావత్ శ్రీను, మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ శాంతరావు అన్నారు. మండల పరిధిలోని బుధవారం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో వివిధ పాఠశాల విద్యార్థులచే మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులు మర్కోడు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఖో-ఖో, వాలీబాల్, రన్నింగ్ పోటీలో విజయం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. తదనంతరం ఘన విజయం సాధించిన క్రీడాకారులకు స్థానిక ఎస్సై రతీస్ చేతుల మీదుగా షీల్డ్ అందజేసి బహుమతులు అందజేశారు. ఈ ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈసం ముత్తయ్య, మండల ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ స్థలాలు కాపాడండి

- తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన యువజన కాంగ్రెస్ నాయకుడు అరుణ్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 11 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ మండలం లోని అతి విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి వాటిని కాపాడి ప్రజా ప్రయోజనాలకు వినియో గించేలా చూడాలని యువజన కాంగ్రెస్ నాయకుడు దొర అరుణ్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం కుత్బుల్లాపూర్ మండలం పెట్ బషీరాబాద్ 25/1 సర్వే నంబర్‌లో ఉన్న 4.1 ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమంగా నర్సరీ పేరుతో ఆక్రమణలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి నకిలీ పత్రాలను తయారు చేసి హైకోర్టులో సమర్పించినట్లు తెలిసింది. ఈ అంశంపై దొర అరుణ్ కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ) కు బుధవారం ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆక్రమణలను వెంటనే తొలగించి, ప్రభుత్వ భూమిని పునరుద్ధరించి, ప్రజల ఉపయోగానికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

# వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ


- విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు
- గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలను తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో



**కారేపల్లి, డిసెంబర్ 11 (నినాదం న్యూస్):** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని పాఠశాలలో విద్యలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బీ.రాహుల్ అన్నారు. బుధవారం కారేపల్లి మండలంలోని గాంధీనగర్ యూఆర్‌జేసీ కళాశాల, భల్లునగర్ గిరిజన ప్రాథమిక పాఠశాలను పీవో తనిఖీ చేశారు. గాంధీనగర్ యూఆర్‌జేసీలో ఎస్-ఎస్‌సీ, ఇంటర్ విద్యార్థుల ప్రతిభను తనిఖీ చేశారు. భల్లునగర్ పాఠశాలలో ఐటీడీఏ ఆధ్వర్యంలో పంపిణి చేసిన ఉద్దీపకం పుస్తకం లోని పాఠ్యాంశాలను విద్యార్థులతో చదివించి, బోర్డుపై రాయించారు. ఈసందర్భంగా పీవో మాట్లాడుతూ 3వ తరగతి నుండి 5వ తరగతి వరకు గిరిజన విద్యార్థులు ఇంగ్లీష్, గణితం చదవడం రాయడంలో వెనుకబడి పోతున్నందున కలత్యాలు మరియు చిత్రాలతో ఆనందంగా ఆహ్లాదంగా నేర్చుకొనుటకు అనుకూలంగా రూపొందించామన్నారు. ఆధ్యాపకులు విద్యార్థులకు యూనిచ్ టెస్టులు నిర్వహించిన తర్వాత వాటిని దిద్ది దానికి సంబంధించి విద్యార్థుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సూచించారు. ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోలన్నారు. వండిన పదార్థాలను వార్డెన్, స్టాఫ్ నర్స్ తనిఖి చేయాలని ఆదేశించారు. కళాశాలలో మరమ్మత్తులు ఉంటే ప్రతిపాధనలు పంపాలన్నారు. విధులపట్ల నిర్లక్ష్యంగా వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పీవో వెంట ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి, ఆర్సీవో నాగార్జునరావు, ప్రిన్సిపాల్ హరికృష్ణ, డిప్యూటీ వార్డెన్ పాషా, గామయ్య తదితరులు ఉన్నారు.

## నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు ప్రారంభించాలి

- 19 సర్వేనంబర్ భూ బాధితులు
- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



**కోడంగల్, డిసెంబర్ 11(నినాదం న్యూస్):** కోడంగల్ మండలం అప్పాయి పల్లి గ్రామం లోని 19 సర్వే నెంబర్ భూమిలో మెడికల్ కళాశాల, వెటర్నరీ కళాశాలల నిర్మాణం కోసం తీసుకున్న భూమికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు ప్రారంభించాలని అప్పాయిపల్లి 19 సర్వే నెంబర్ రైతులు మండల తహసీల్దార్ విజయ్ కుమార్ కు మెమోరండం అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 4 నెలల క్రితం ప్రభుత్వం ఎకరాకు 10 లక్షల రూపాయలతో పాటు 125 చదరపు గజాల లే అవుట్ తో కూడిన ప్లాటు, ప్రతి రైతు కుటుంబానికి ఒకరికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు, రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసి, పూర్వకల బొందల స్థలాన్ని విడిచిపెడతామని ప్రభుత్వం చెప్పిందని అన్నారు, పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తూ పనులు ప్రారంభించడం సరైన పద్ధతి కాదన్నారు, రికార్డు ప్రకారం పాస్ పుస్తకాలు ఉన్న రైతులకు వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని అన్నారు, పూర్తిస్థాయిలో నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు ప్రారంభించాలని లేనియెడల పనులను అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్. పకీరప్ప. మూతి భాయి. రాములు గౌడ్. తెలుగు వెంకటమ్మ. అగ్గనూరు మల్లప్ప. శేఖర్ గౌడ్. గిర్మీ కిష్టప్ప. దుబ్బ బసప్ప. వెంకటప్ప. బాలరాజ్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## మోహన్‌బాబు మీడియాపై చేసిన దాడిని నిరసిస్తూ ధర్నా




**అల్వాల్, డిసెంబర్ 11( నినాదం న్యూస్)** సిని నటుడు మోహన్ బాబు మీడియాపై చేసిన దాడిని నిరసిస్తూ బుధవారం మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్ - 518/2023 ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం బైక్ ర్యాలీలో నేరేడ్‌మెట్‌లోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి చేరుకుని అక్కడ కూడ ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మోహన్ బాబు కుటుంబ వ్యవహారం వారి ఇంట్లో జరిగితే ఎవరు పట్టించుకోరని, ఎప్పుడైతే పోలీస్ స్టేషన్‌కు చేరిందో అప్పుడు పబ్లిక్ ఇష్యూ క్రింద మారిందని, జరిగిన విషయాన్ని తెలుసుకునేందుకు మీడియా ప్రయత్నించే క్రమంలో మోహన్ బాబు అసహనానికి లోన్కై ఎలక్ట్రానిక్ మీడియా లోగోను గుంజుకుని దాడి చేయడం సరికాదన్నారు. రాజ్య సభ సభ్యునిగా చేసిన ఆయనకు కనీసం విలువలు లేకుండా వ్యవహరించడం దారుణమన్నారు. ఈయనపై కేవలం ఎఫ్.ఐ.ఆర్‌తో సరిపుచ్చుకోకుండా తక్షణమే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, విశాల్ యాదవ్, సున్నేల్ రెడ్డి, లవ కుమార్, రహమాన్, సంగమేష్, శ్రీకాంత్, కుమ్మరి రాజు, నాగరాజు గౌడ్, ప్రభాకర్, జాన్, దుర్గా ప్రసాద్, ఎన్.వి.రమణ, జ్యోతి కుమార్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోహన్ బాబుపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల డిమాండ్



**వైరా, డిసెంబర్ 11 (నినాదం న్యూస్):** వైరా నియోజకవర్గ కేంద్రంలో హైదరాబాదులో సినీ నటుడు మోహన్ బాబు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులపై దాడి చేయడాన్ని ఖండిస్తూ తాసిల్దార్ కార్యాలయం వద్ద జర్నలిస్టులు నిరసన తెలిపారు ఈ సందర్భంగా మోహన్ బాబు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్లో జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న మీడియా ప్రతినిధులపై దాడి చేయటం హేయమైన చర్యని అన్నారు మోహన్ బాబు పై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు నిరసన కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఏపూరి రాజారావు ఎక్కిరాల శ్రీనివాసరావు పులికృష్ణార్జునరావు సూతకాని ప్రేమ్ చంద్ దాసరి శ్రీనివాసరావు సూతకాని శ్రీకాంత్ షేక్ అతావుల్లా మహేష్ ప్రశాంత్ గొల్లమందల విజయ్ షేక్ రఫీ సత్తనపల్లి నరసింహ ఆత్మకూరు శేషగిరి చారి ఇజ్జ గాని మురళీకృష్ణ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

- టేకులపల్లి సిఐ సురేష్



**ఆళ్లపల్లి, డిసెంబర్ 11 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని అనంతోగు, ముత్తాపురం జీకే గొత్తికోయ గుంపు గ్రామాలను బుధవారం టేకులపల్లి సిఐ సురేష్, స్థానిక ఎస్సై రతీస్ సందర్శించి ప్రజల ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకుని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తదనంతరం గొత్తి కోయ గ్రామస్తులతో మాట్లాడుతూ... ఎవరు కూడా చెడు అలవాట్లకు గంజాయి మత్తు పదార్థాలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండాలని, మావోయిస్టు వారోత్సవాలు సందర్భంగా మీ గ్రామాలలో కొత్త వ్యక్తులు ఎవరైనా తారాసపడితే వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని కోరారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా సీసీఐ చెల్లింపులు



**కారేపల్లి, డిసెంబర్ 11 (నినాదం న్యూస్):** సీసీఐ కేంద్రంలో పత్తి ని అమ్మిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారం రోజులలో చెల్లింపులు జరుపుతున్నట్లు ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బీ.రాంబాబు, కార్యదర్శి నరేష్‌కుమార్ లు తెలిపారు. బుధవారం కారేపల్లి సీసీఐ కేంద్రాన్ని వారు పరిశీలించారు. ఈసందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ కారేపల్లి సీసీఐ కేంద్రంలో 870 రైతులు వద్ద 23 వేల 804 క్వింటాల పత్తిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన పత్తికి సంబంధించి రైతులకు డిసెంబర్ 2 వరకు చెల్లించాల్సిన పూర్తి బకాయిలను బ్యాంకుల ద్వారా చెల్లింపులు జరిపినట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు చేస్తూ తగిన మద్దతు ధర ఇస్తున్నామన్నారు. రైతులు నాణ్యత గల పత్తిని సీసీఐ కేంద్రానికి తీసుకరావాలని కోరారు.

## గురుకులంలో భోజనం తనిఖీ చేసిన డీసీవో



**కారేపల్లి, డిసెంబర్ 11 (నినాదం న్యూస్):** కారేపల్లి మండలం గాంధీనగర్‌లోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా సహకార అధికారి మండల స్పెషల్ ఆఫీస%ు% గంగధర్ బుధవారం తనిఖీ చేశారు. గురుకులంలో పరిసరాలను, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి భోజన నాణ్యతను పరిశీలించారు. స్టోర్ రూమ్, వంట గదులను పరిశీలించి సూచనలు చేశారు. వసతులు, మెనూ అమలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

# గ్రూప్ 2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- పట్టణంలో 8790 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశాం
- అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి
- పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది
- ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- ఎస్వీ డిగ్రీ కళాశాలలో బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ల శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ


సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ (నినాదం న్యూస్) : ఈనెల 15, 16వ తేదీలలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు ఎస్పి మేక నాగేశ్వరరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ల శిక్షణ కార్యక్రమాన్ని గ్రూప్ 2 పరీక్షల రీజనల్ కోఆర్డినేటర్ వి. వెంకటేషులు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో 30 పరీక్షా కేంద్రాల లో 8970 మంది అభ్యర్థులు పరీక్షకు



హాజరుకానున్నారని అన్నారు. మొత్తం రెండు రోజులపాటు పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని సూచించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచించిన మేరకు అభ్యర్థులు ఏదైనా గుర్తింపు కార్డును వెంట తెచ్చుకోవాలని తెలిపారు. అరగంట ముందే పరీక్ష కేంద్రాల గేట్లను మూసివేస్తామని ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శంగా నిలిచిన యశ్వంత్ నాయక్

- గవర్నర్ గణేశన్



డోర్నకల్ /మరిపెడ డిసెంబర్ 11(నినాదం న్యూస్ ) : అతి చిన్న వయసులో మారుమూల గ్రామం నిరుపేద కుటుంబంలో జన్మించిన భూక్యా యశ్వంత్ నాయక్ ప్రపంచంలో ఎత్తయిన ఏడు పర్వతాలను అధిరోహించిన అతి చిన్న వయసుకుడిగా రికార్డ్ సృష్టించారు. నాగాలాండ్ గవర్నర్ గణేశాన్ ను రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి అధిరోహించిన ఏడు పర్వతాల ఫోటోలను అందజేశారు.గవర్నర్ యశ్వంత్ నాయక్ అందజేసిన ఫోటోలను తిలకించి అభినందనలు తెలియజేశారు.ఎంతో సాహసపేతమైన సాహసం చేసి పర్వతాలను అధిరోహించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని,భవిష్యత్తులో మరిన్ని పర్వతాలను అధిరోహించి దేశం గర్వించే స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



చింతపల్లి, డిసెంబర్ 11(నినాదం న్యూస్) : మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన మెరిక రాములు , బుజ్జమ్మ ల కుమారుడు సతీష్ వివాహ వేడుకల్లో బుధవారం నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో పి.ఏ.సియస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య,బిఆర్ఎస్ నాయకులు టి.వి.న్ రెడ్డి, ఉలుపాల పురుషోత్తం రెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్,మర్రు శ్రీనివాసరావు,మర్రు సురెందర్ రావు,వీరమల్ల వెంకటయ్య,రాశిక పాండయ్య,మెరిక శంకర్,జూలురి శ్రీధర్, జనార్ధన్ రావు,శివర్ల రాములు,మెండె రాములు,రాశిక పరమేష్,రెడ్డి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తున్నాం

- టీవైజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్



నర్సంపేట డిసెంబరు 11 (నినాదం న్యూస్) : జర్నలిస్ట్ లపై సినీ నటుడు మెహన్ బాబు దాడి చేయడాన్ని తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టీవైజెఎఫ్ ) వరంగల్ జిల్లా అధ్యక్షులు బి. మల్లేష్ గౌడ్ ఖండించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సినీ నటులైన మంచు మోహన్ బాబు ఇంటి దగ్గర గత మూడు రోజులుగా జరుగుతున్న గొడవల నేపథ్యంలో కవరేజ్ కోసం వెళ్లిన వీడియో జర్నలిస్టు పై మైక్ లాక్కుని మోహన్ బాబు దాడి చేసి కొట్టడం దుర్మార్గపు చర్య అని అన్నారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగేలా వ్యవహరించడం తో పాటు జర్నలిస్టు పై దాడి చేసిన నటుడు మోహన్ బాబు పై జర్నలిస్టుల రక్షణ కోసం సుప్రీం కోర్టు పేర్కొన్న సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై బెదిరింపులు, దాడులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## ప్రమాదకరంగా రోడ్డు ప్రయాణం.. పట్టించుకోని పాలకులు

**నర్సంపేట, డిసెంబరు 11(నినాదం న్యూస్) :** పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి మల్లంపెల్లి రోడ్డున గల దర్గా దగ్గర రోడ్డు శిథిలమై ప్రమాదకరంగా మారినప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి మల్లంపల్లి రోడ్డు జాతీయ రహదారి 365 వెళ్ళే రహదారి దర్గాకు పక్కనే ఉన్న కల్వర్టు వర్షాలకు కోతకు గురైంది. అధికారులు నామమాత్రంగా రిపేరు చేశారు. క్రమక్రమంగా కల్వర్టుపై ఉన్న కంకర మట్టి జారి కాలువలో పడిపోవడంతో ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఈ రోడ్డు చీకట్లో కనిపించని గుంత కారణంగా చాలా వాహనాలు గుంతలో పడి ప్రయాణికులు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. రోడ్డు ఇరుకుగా మారి పెద్ద పెద్ద వాహనాలు వచ్చినప్పుడు ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. ఇటివల ఒక లారీ కల్వర్టుపై రిపేరు వచ్చి ఆగిపోవడంతో గంట పాటు



వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్ డిమాండ్ చేశారు.

## సేవా భూషణ్ అవార్డు అందుకున్న బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ స్విమ్మర్ రాజు



**నర్సంపేట, డిసెంబర్11 (నినాదం న్యూస్) :** గత 20 సంవత్సరాలుగా రక్తదానం పై చేస్తున్న సేవలను గుర్తించి సేవా భూషణ్ అవార్డు - 2024 ను బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) అందుకున్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కాకినాడ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ డి కన్వెన్షన్ హాల్ లో తెలంగాణ ఒరిస్సా రాష్ట్రాలలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్ధంగా స్వచ్ఛందంగా సామాజిక మార్పు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మానవతావాదులను వివిధ రంగాలలో అత్యున్నతమైన సేవలు అందించిన వారికి సేవా భూషణ్ అవార్డు - 2024 అవార్డ్స్ అందజేశారు. ఇందులో రక్తదానంపై సేవలందించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ రిజర్వు (ఏ ఆర్) పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు). గత 20 సంవత్సరాలుగా స్వయంగా 35 సార్లు రక్తదానం చేయడం తలసేమియా చిన్నారుల కోసం 63 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారికి 17,665 మందికి ఉచితంగా రక్తం అందించడం 5రాష్ట్రాలలో రక్తదాన పై అవగాహన కల్పించడం జరిగింది. అన్నదానం అవయవదానం విద్యాదానం హరితహారం స్వచ్ఛ - భారత్ కరోనా (కోవిడ్ - 19) కష్టకాలంలో ప్లాస్మాదానం ఇలా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రక్తదానం బ్లడ్ మోటివేటర్ సామాజిక కార్యక్రమాలు చేసినందుకు ఈ అవార్డ్ కు ఎంపిక చేసి అవార్డ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ కాకినాడ జడ్జి రఘుపతి వసంత కుమార్ డిప్యూటీ సూపరిటెంట్ ఆఫ్ పోలీస్ కాకినాడ విష్ణు రఘువీర్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ (ప్రెసిడెంట్) బొడ్డపాటి దాసు క్రి భామి రెడ్డి స్వామి నాయుడు తబిత రత్న కుమారి సత్యనారాయణ చేతుల మీదుగా " సేవా భూషణ్ అవార్డు - 2024 " ను అందుకున్నారు. ఈ అవార్డ్ రక్తదాతలందరికి అంకితం చేస్తున్నాను. అదేవిధంగా నాకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, నా యొక్క గురువులకు వరంగల్ పోలీస్ శాఖ వారికి రక్తదాతలకు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అని స్విమ్మర్ రాజు తెలిపారు.

## మీడియా ప్రతినిధులపై దాడులు హేయమైన చర్య : బాచినేని ప్రవీణ్







**వెంకటాపురం (నూగూరు) డిసెంబర్ 11(నినాదం న్యూస్) :** సీనినటుడు మోహన్ బాబు వార్త సేకరణ కి వెళ్లిన మీడియా ప్రతినిధుల పై దాడి చేయడాన్ని నిరసిస్తూ టీ యూ డబ్ల్యూ జె(ఐ జే యూ 143) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వాజేడు, వెంకటాపురం కి చెందిన మీడియా ప్రతినిధులు బుధవారం నాడు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా ముందుగా ప్రధాన రహదారి వెంబడి ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, సీఐ బండారి కుమార్ లకి వినతి పత్రాలూ అందజేశారు ఈకార్యక్రమానికి కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ, సిపిఎం పార్టీలు మద్దతు తెలిపాయి.ఈసందర్భంగా యూ డబ్ల్యూ జె(ఐ జే యూ 143) రాష్ట్ర నాయకులు బాచినేని ప్రవీణ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా వార్త సేకరణ వెళ్లిన మీడియా ప్రతినిధులపై భౌతికంగా దాడులు చేయడం హేయమైన చర్య అని ఇటువంటి దాడులకి పాల్పడిన వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు. భవిష్యత్ లో ఇటువంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం చూడాలన్నారు విధినిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధులపై దాడులకి పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు గంప రాంబాబు, చిడెం మోహన్ రావు, సయ్యద్ హుస్సేన్, కుమ్మరి శ్రీను, రాజశేఖర్ మీడియా ప్రతినిధులు పోలోజు రాజేంద్రప్రసాద్, కలకోట సంతోష్, నర్సింహాచారి, శ్రీకాంత్, అశోక్, ముత్యాలరావు, చంటి, సాంబాశివరావు, వికాస్, రవికిరణ్,రాంబాబు, మహేష్, సత్యనారాయణ, సాయి పవన్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే.. రాజ మార్గం

- జాతీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేసుకోవాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పీ నారాయణ బాబు



**జయశంకర్? భూపాలపల్లి బ్యూరో (నినాదం):** రాజీ మార్గమే రాజా మార్గం అనే నినాదంతో జాతీయ లోక్ అదాలత్?లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో డిసెంబర్ 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్?లో కేసులు పరిష్కరించుకోవాలన్నారు. ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజి మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. దీంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలీస్? స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని సూచించారు. పలు కేసుల్లో ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సౌత్ జోన్ కోకో పోటీలకు ఎంపిక



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 11 (నినాదం న్యూస్) :** తమిళనాడు రాష్ట్రం మద్రాస్ సెంట్రల్ యూనివర్సిటీ లో ఈనెల 24 నుండి 27 వరకు జరగనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కోకో పోటీలకు సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు చెందిన బిఎ హెచ్ పి ఈ విద్యార్థి గజ్జెల మణికంత ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వి. వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా సౌత్ జోన్ కు ఎంపికైన క్రీడాకారుడిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకన్న పాల్గొన్నారు.

## మీడియా మీద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- అనంతగిరి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ



**కోదాడ(అనంతగిరి), డిసెంబర్ 11(నినాదం న్యూస్):** హైదరాబాదులో మీడియా ప్రతినిధులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అనంతగిరి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ అన్నారు. బుధవారం ఆయన నినాదంతో మాట్లాడుతూ... గత మూడు రోజులుగా ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు ఇంట్లో జరుగుతున్న గొడవలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా చర్చినియాంసమైంది. ఈ క్రమంలో కవరేజీ కోసం వెళ్లిన టీవీ9 రిపోర్టర్ పై, మోహన్ బాబు ఆయన వ్యక్తిగత సిబ్బంది దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ విధమైన దాడులను ప్రభుత్వం ప్రోత్సహించకుండా తక్షణమే కఠిన చట్టాలను అమలు చేయాలని కోరారు.

## కోరం లేక వాయిదా పడ్డ వీవోఏ ఎన్నిక

**కోదాడ, డిసెంబర్ 11(నినాదం న్యూస్) :** అనంతగిరి మండలం వాయిలసింగారం గ్రామంలోని సంఘ బంధం-1 లో ఖాళీగా ఉన్న వివో ఏ పోస్టుకు ఏడుగురు దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం సంఘబంధం లీడర్లతో ఎన్నిక జరిపేందుకు గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కోరం లేకపోవడంతో వాయిదా పడినట్లు ఏపీఎం లక్ష్మీ తెలిపారు. పోస్ట్ కు ఏడుగురు దరఖాస్తు చేసుకోగా ఒకరు నిబంధన ప్రకారం అర్హత లేనట్లుగా తెలిపారు. మిగిలిన ఆరుగురికి 27వ తారీఖున సంఘ బంధం లీడర్ల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి వివోఏ పోస్టుకు ఒకరిని తీసుకొనున్నట్లుగా తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మోకుదెబ్బ నాయకులు రమేష్ గౌడ్

**నర్సంపేట డిసెంబరు 11(నినాదం న్యూస్ ) :** పలు వివాహాలకు హాజరైన మోకుదెబ్బ నాయకులు రమేష్ గౌడ్ నూతన వదూవరులను ఆశీర్వదించారు. నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికి చెందిన కక్కెర్ల సౌందర్య -భాస్కర్ గౌడ్ ల కనిష్ఠ పుత్రుడు ప్రశాంత్ గౌడ్ వివాహం గూడూరు మండలానికి చెందిన బాలగాని రజిత -దేవేందర్ గౌడ్ ల ప్రధమ పుత్రిక జ్యోతిప్రియ గౌడ్ తో నర్సంపేట లోని సత్యం ఫంక్షన్ హల్ లో బుధవారం జరిగింది. ఈ వివాహనికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. అలాగేశనిగరం మాజీ వార్డ్ మెంబెర్ దండు కవిత -శ్రీనివాస్ ల ఏకైక పుత్రిక పూజ వివాహం సిద్ధ శ్రావణ్ కుమార్ తో బుధవారం జరిగింది. ఈ వివాహనికి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై నూతన



వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో నల్లబెల్లి మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, లెంకపల్లి మాజీ ఉప సర్పంచ్ కక్కెర్ల శ్రీనివాస్, తోటకూరి మనోహర్ స్వామి, ఊటుకూరి అశోక్, గొల్లపల్లి రమణా చారి, ఓరుగంటి రాజు గౌడ్, కక్కెర్ల శోభన్ గౌడ్, శ్రీధర్ గౌడ్, గోపగాని సంటయ్య గౌడ్,ముత్యాల సాంబయ్య గౌడ్, ఊటుకూరి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం జన జాతర బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన చెరుపల్లి సీతారాములు



**చౌటుప్పల్, డిసెంబరు11 (నినాదం న్యూస్):** ఈనెల 15న చౌటుప్పల్ మున్సిపాలిటీలో జరిగే సీపీఎం జన జాతర బహిరంగ సభ స్థలాన్ని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు , మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికై ఈనెల16,17 తేదీలలో సిపిఎం మూడవ జిల్లా మహాసభలు ప్రాధాన్యత సంచరించుకుంటుందని అన్నారు. ఈజిల్లా మహాసభలలో ప్రజా పోరాటాలపై చర్చ జరిగి భవిష్యత్తు పోరాటాలకు ఈ జిల్లా మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు. సాగునీరు, తాగునీరు విద్యా, వైద్యంపై ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని జిల్లా మహాసభలను తీర్మానాలు తీసుకొని ప్రజా పోరాటలకు పిలుపునిస్తారని అన్నారు.సభా స్థలాన్ని పరిశీలించిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ అవ్వారు గోవర్ధన్, ఇరపాక ముత్యాలు, గంటెపాక శివ, ఆదిమూలం నందీశ్వర్, కొండే శ్రీశైలం, తిగుళ్ళ శ్రీను, బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియన్ ఫిల్టర్ కాఫీ హోటల్ ప్రారంభం

**చౌటుప్పల్, డిసెంబరు11 (నినాదంన్యూస్):** చౌటుప్పల్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో గుండెగోని లింగస్వామి గౌడ్ నూతనంగా ఏర్పాటుచేసిన సౌత్ ఇండియన్ ఫిల్టర్ కాఫీ హెూటల్‌ను మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి ,జిల్లా నాయకులు పబ్బు రాజుగౌడ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.



ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ,మండల అధ్యక్షులు బోయ దేవేందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్సీ సెల్ ఉదరి నరసింహ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్ , షాధిఖాన చైర్మన్ కరీం,మున్సిపల్ నాయకులు మోగదాల రమేష్ గౌడ్ , బొంగు జంగయ్య గౌడ్,బత్తుల విప్లవ్ గౌడ్ ,బొంగు రాజు గౌడ్ ,పెద్దగోని రమేష్ ,మాధగోని శేఖర్ గౌడ్ , తూర్పునూరి రవి గౌడ్,పోల్దాస్ ఉపేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయానికి గండి కొట్టే అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

**చౌటుప్పల్, డిసెంబరు11 (నినాదం న్యూస్):** చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన కూరగాయల మార్కెట్ ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి కొట్టే అక్రమార్కులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కమీషనర్‌కు బొడిగె భాస్కర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.కోర్టులో ఉన్నటువంటి మార్కెట్ కు సంబంధించిన కేస్‌ను త్వరితగతిన తీర్పు వెలువరించేలా చర్యలు చేపట్టాలని కోరారు. కూరగాయల మార్కెట్‌లోని ప్రభుత్వ మడిగెలలో ఉన్నటువంటి వారు చాలా సంవత్సరముల నుండి ప్రభుత్వానికి ఎలాంటి అద్దెలు చెల్లించకుండా ఇష్టారీతిన కొందరు దళారులు ఒక్కొక్క మడిగెను సుమారు నెలకు 30 వేల రూపాయల వరకు బయట వ్యక్తులకు కిరాయికి ఇచ్చి తమ జేబులు నింపుకుంటున్నారని తెలిపారు. మున్సిపాలిటీకి నెలనెలా చెల్లించవలసిన అద్దె చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో చాంద్‌పాషా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరం

- వెల్కమ్ ఫౌండేషన్ సిఎస్ఆర్ హెడ్ సురేఖ
- విల్సన్ ఫౌండేషన్, ఏబీవీ వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు




**చేవెళ్ల డిసెంబర్ 11(నినాదం న్యూస్):** ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ హెడ్ సురేఖ అన్నారు.చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం ముద్దేంగూడ గ్రామంలో వెల్సన్ ఫౌండేషన్, ఏబీవీ వైద్య శాల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత వైద్య ఏర్పాటు ద్వారా ప్రతి ఒక్కరూ తమ అనారోగ్యపరమైన సమస్యలను ముందస్తు పరీక్షలు చేసుకోవడం వల్ల చికిత్స తీసుకోవడానికి వీలుగా ఉంటుందనిఅన్నారు. ఉచిత వైద్య శిబిరానికి విజయం గూడెం గ్రామ ప్రజలు కాకుండా చుట్టుపలకల గ్రామ ప్రజలు కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారని, అన్నారు. దాదాపుగా 110 మంది ప్రజల వైద్య పరీక్షలు చేయించుకుని మందులు మరియు ఇంజక్షన్లు తీసుకున్నరు. పెద్దలందరికి బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామస్తులకు కీళ్ళ, సాధారణ సంబంధించిన వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అభివి హస్పిటల్ సిబ్బంది మరియు వెల్స్ ఫన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య బీసీఐ మేనేజర్ పవన్ కుమార్, శిరీష , రమేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## కురుమ సంఘం భవన్ ప్రారంభోత్సవానికి తరలిరావాలి

- మండల అధ్యక్షుడు కసిరే వెంకటేష్



**చేవెళ్ల, డిసెంబర్ 11(నినాదం న్యూస్):** కురుమ సంఘం భవన్ ప్రారంబోత్సవానికి అధిక సంఖ్యలో తరలిరావాలని మండల అధ్యక్షుడు కసేరే వెంకటేష్ అన్నారు. ఈ నెల 14న నగరంలో జరిగే తెలంగాణ కుర్మ సంఘం భవన్ ప్రారంబోత్స వానికి సంబంధించిన కర్ర పత్రాలను బుధవారం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుర్మ లంతా ఏకతాటిపైకి వచ్చి తమ హక్కుల సాధనకు పోరాటం చేయాలని సూచించారు. ఈ నెల 14న నగరంలోని కోకాపేటలో తెలంగాణ కుర్మ సంఘం నూతన భవనం ప్రారంభోత్సవానికి కుర్మలంతా అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోకురుమ సంఘం ఉపాధ్యక్షులు దండ సత్తి, ఎర్ర మల్లేష్, సాయినాథ్, కోశాధికారి పడమటి వెంకటేష్, కార్యదర్శి తిరుమల కుమార్ సలహాదారులు పెద్దోళ్ల ప్రభాకర్, సభ్యులు రాములు, గుడెపు ప్రవీణ్ శంకరయ్య, ఎర్ర శంకరయ్య, మల్లేష్, శ్రీనివాస్, మీడియా ఇన్చార్జ్ రాఘవేంద్ర,తదితరులు ఉన్నారు.

## పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




**అల్వాల్, డిసెంబర్ 11 (నినాదం న్యూస్):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్ కమ్యూనిటీ హాల్లో అగాపె ఫెల్లోశిప్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు. గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కలిసిక్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, క్రిస్టియన్ సోదరులకు ప్రభుత్వ స్థలంలో ప్రార్థన మందిరం ఏర్పాటు కొరకు కృషి చేస్తున్నానని, త్వరలోనే శుభవార్త వింటారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత యాదవ్, నాయకులు మేకల రాము, యాదవ్ రావుల అంజయ్య, సిద్ధిరాములు, బైరు అనిల్ ,పాస్టర్ ఎమాన్యూల్, సామ్యూల్, పాస్టర్ బక్క ఎలియ,పాస్టర్ ఆనంద్, వివిధ చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలుచేయాలి



**అల్వాల్, డిసెంబర్ 11( నినాదం న్యూస్):** ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చిన ఎం ఎస్ ఎఫ్. ఎమ్మార్పీ ఎస్ నాయకులు .ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతిని ఇస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన చారిత్రాత్మక తీర్పు ఆధారంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు వాటా దక్కేల రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని విజ్ఞప్తి చేశాము. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కు ఎస్సీ వర్గీకరణ మీద బహిరంగ విచారణకు వచ్చేసిన డాక్టర్ జస్టిస్ షామీమ్ అక్తర్ గారిని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ లో కలిసి తెలంగాణ రాష్టంలో ఎస్సీ వర్గీకరణ ను వెంటనే అమలు చేయాలనీ ఈరోజు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో షమీమ్ అక్తర్ గారిని కలిసి ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలనీ మాదిగ, ఉపకులాలాలకు న్యాయం చేయాలనీ మేడ్చల్ జిల్లా కమిటీ, ఆల్వాల్ నుండి కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎమ్మార్పీఎస్. ఎంఎస్ ఎఫ్ యాదగిరి, నవీన్ మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ బ్యాంకు విధానాలు అనుసరించడం వల్ల

# భారతదేశం వెనుకబడింది

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాలరాజ్







**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 11 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో జరుగుతున్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏఐటీయూసీ రెండవ రోజు రాజకీయ శిక్షణ తరగతులకు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాలరాజ్ ముఖ్యతితీగా హాజరై ప్రసంగించారు. బుధవారం జరిగిన రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా ప్రపంచీకరణ దాని దుష్పలితాల పై సింగు నర్సింగరావు,కమ్యూనిస్టు ప్రణాళిక పై పానుగంటి పర్వతాలు బోధించారు. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం ప్రపంచంలో ఒక వైపు పెట్టుబడిదారి వ్యవస్థ, మరో వైపు సోషలిస్టు వ్యవస్థ ఉన్న సందర్భంలో అప్పుడే స్వాతంత్ర్యం పొందిన భారతదేశం లాంటి దేశాలు మూడవ ప్రపంచ దేశాలుగా ఉండి వారికి సోషలిస్టు దేశాలు ఆండగా నిలిచి అనేక ప్రభుత్వ రంగ వ్యవస్థలను ప్రజల అవసరార్థం నెలకొల్పడానికి సహాయం అందించడం జరిగిందన్నరు. అనేక దేశాలు రష్యా సహకారంతో నడుస్తున్న సందర్భంలో అమెరికా నాయకత్వంలోని ప్రపంచ బ్యాంకు ఏదైనా దేశానికి ఆర్థిక అవసరం కావాలంటే కొన్ని షరతులతో సహాయం చేశారని పేర్కొన్నారు. రష్యా తన ప్రభావం కోల్పోయి, అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ఆర్థిక అవసరాల కోసం ప్రపంచ బ్యాంకు పైన ఆధారపడటం వల్లే నేడు ప్రభుత్వ రంగా వ్యవస్థలు ప్రైవేట్ పరం అయి పెట్టుబడిదారులు లాభం పొందటం జరిగిందన్నారు.ప్రజలు గత పోరాటాల వల్ల కలిగి ఉన్న కనీస వేతనం,8 గంటల పనిదినాలు,ఉద్యోగ భద్రత,మద్దతు ధర లాంటి అనేక హక్కులను కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకెమొ లాభాలు-పని చేసే కార్మికులేమో కష్టాలు పడటానికి గల కారణం ప్రపంచికరణ, ప్రైవేటీకరణ వల్లేనని నేడు అధికారంలో ఉన్న బీజేపీ,గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, అధికారంలో ఉన్న బూర్జువా పార్టీలు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ, వారికి అనేక సౌకర్యాలు కల్పిస్తాయని తెలిపారు. పేద ప్రజలకు మాత్రం ఎలాంటి సదుపాయం కల్పించవని అది నేడు మన కండ్ల ముందు కనిపిస్తుందని వీటికి సమాధానం కేవలం కమ్యూనిస్టు వ్యవస్థనే అని ,పెట్టుబడిదారి వ్యవస్థ అంతం అయ్యి సోషలిస్టు వ్యవస్థ వచ్చి చివరగా కమ్యూనిస్టు వ్యవస్థ రాక తప్పదని కార్లమర్క్స్ యెంగెల్స్ 1857లొనె కమ్యూనిస్టు ప్రణాళిక ద్వారా శాస్త్రీయంగా వివరించారని వాపోయారు. అందు కోసం కార్మికులు సిద్ధం కావాలని కోరారు. పెట్టుబడిదారులు,మత, రౌడీలు ప్రజాప్రతినిధులుగా ఎన్నికవడం వల్ల వాళ్లు ప్రజల కోసం,కార్మికుల కోసం ఏమిచేయ్యరని,కార్మికుల బాధలు,కష్టాలు కార్మికులకే తెలుస్తుందని వివరించారు. కార్మికరాజ్యం ఏర్పాటు కోసం ఏఐటీయూసీ నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొని ఆ రాజ్యం కోసం కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమనికి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ ముఖ్యతితీగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి ప్రిన్సిపల్ గా వ్యవహరించగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు ఏసురత్నం, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రామస్వామి, మేడ్చల్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, అధ్యక్షుడు హరినాథ్,ఏఐటీయూసీ నాయకులు పరమేష్, కృష్ణమూర్తి,శ్రీనివాస్, కృష్ణ,వెంకటరమణ, బాలాజీ ,కమలమ్మ, నిర్మల,దావీద,ప్రజానాట్యమండలి అధ్యక్షుడు భాస్కర్,సహాయ్ కార్యదర్శి దుర్గయ్య, సామెల్, నర్సింహరెడ్డి, యాదగిరి, ఎల్లయ్య పాల్గొన్నారు.

### మహనీయుల స్పూర్తితో

# సమాజ సేవ చేయాలి

- చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి



**అల్వాల్, డిసెంబర్ 11( నినాదం న్యూస్)**

మహనీయుల స్ఫూర్తితో సమాజ సేవ చేయాలని చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి చెప్పారు. బుధవారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురంలో హైదరాబాద్ అంబేద్కర్ బిఎస్ వెంకట్రావు 126 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. రామస్వామి , మాధరి ఆదయ్య , జెట్టి ఈశ్వరఅయన అడుగుజాడల్లో ఇంకా పేదలకి సేవలు చేయవలసిన బాధ్యత ఉందని చెప్పారు . సమాజంలో స్వార్థం లేకుండా సేవలందించిన వారికి ఎప్పటికీ చరిత్రలో గుర్తింపు ఉంటుందని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చెప్పారు . వారి ఆశయ సాధనలో భాగంగా తమ వంతు కృషి చేస్తామని చెప్పారు . చరిత్రలో గుప్పెడంత మంది సంఘ సేవకులు చరిత్రను మార్చి వేశారని కేంద్ర ప్రభుత్వ ఆధార్ సంస్థ మాజీ డైరెక్టర్ పి ఎస్ఎన్ మూర్తి చెప్పారు. మహాత్ముల ఆశయ సాధనలో సమ సమాజ నిర్మాణంలో తమ భూమిక ను పోషించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్ చెప్పారు. బి ఎస్ వెంకట్రావు విద్యార్థుల కోసం హాస్టల్ లు స్వయంగా ఏర్పాటు చేసి చదివించిన ఘనత ఉందని కీర్తించారు. నిజం ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి పదవులు నిర్వహించిన బిఎస్ వెంకట్రావు చరిత్ర విగ్రహాన్ని తన తండ్రి గద్దర్ వెంకటాపురంలో ఏర్పాటు చేసే వరకు ఇక్కడ ప్రాంత వాసులకు తెలియదని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్యకిరణ్ చెప్పారు . ఆయన ఆదర్శంగా తీసుకొని నేడు యువతరానికి సేవా త్యాగం గురించి తెలియజేయాలని చెప్పారు. కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి , బి ఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్ , రావుల అంజయ్య , జాతీయ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సీ.యల్ యాదగిరి, వినయ్ కుమార్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ బిట్ల వెంకటేశం అల్వాల్ జె ఏ సి నాయకులు సురేందర్ రెడ్డి , దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ , బి ఎస్ వెంకట్రావు కుటుంబ సభ్యులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డిబి దేవానంద్, జాతీయ అంబేద్కర్ యువజన సంఘం కోఆర్డినేటర్ ఎస్ వరుణ్ కుమార్ , డాక్టర్ ఎస్ సిద్దోజీరావు , సీనియర్ జర్నలిస్ట్ లు ఎడ్ల సంజీవ్ , ఆస శ్రీరాములు ఇతర నాయకులు బిఎస్ వెంకట్రావు 126 వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

## శ్రమజీవులకు అండగా సిపిఐ పార్టీ

- చేవెళ్లలో సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు
- ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేయాలి
- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి



**చేవెళ్ల, డిసెంబర్ 11( నినాదం న్యూస్):** శ్రమజీవులకు కార్మికులకు అండగా సిపిఐ పార్టీ ఎల్లప్పుడు ఉంటుందని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి హాజరై పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి పార్టీ సభ్యులకు సభ్యత్వ నమోదు కార్డును అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టజీవులకు కార్మికులకు కర్షకులకు అండగా ఎర్రజెండా ఉంటుందని ప్రతి కార్యకర్త పార్టీ సభ్యత్వ నమోదు కోసం సైనికులుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మండల మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల మండల పార్టీ సహాయ కార్యదర్శి ఎండి మక్బుల్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ బాబురావు యాదగిరి శ్రీకాంత్ పెంటయ్య లలిత వెంకటమ్మ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్24 పోటీలలో బొంరాస్ పేట్ విద్యార్థులు



**కొడంగల్, డిసెంబర్ 11( నినాదం న్యూస్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంరాస్ పేట్ మండల కేంద్రంలో రెండు రోజుల పాటు సిఎం కప్24 పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వాలీబాల్, లాంగ్ జంప్, షాట్ పుట్,100 మీటర్ల పరుగు పందెం వంటి తదితర పోటీలు నిర్వహించారు. రెండు రోజులు జరిగిన పోటీలలో బుధవారం విజేతలను ప్రకటించారు. లాంగ్ జంప్ ఆటలో కె.అనూష, (ఎంజెపి పాఠశాలబురాన్ పూర్),రన్నింగ్ లోఎం.పూజ (బొంరాస్ పేట్),లాంగ్ జంప్ బాలురు లో డి.విజయవర్ధన్, రన్నింగ్ లో కె.అశోక్ (దుప్పర్ల),షాట్ పుట్ బాలురు లో విజయవర్ధన్, రన్నింగ్ లో రూపేష్(బొంరాస్ పేట్)షాట్ పుట్ బాలికలు లో ఎస్.నవిత (కెజిబివి),రన్నింగ్ లో టి.క్రిష్ణవేణి, రన్నింగ్ 100 మీటర్ల పరుగు పందెం లో మస్రత్ బేగం, కె.అనుష,విజయం సాధించారనీ, విజేతలకు జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు పాఠశాల ఎంఈఓ హరిలాల్ తెలిపారు. త్వరలోనే జిల్లా స్థాయి పోటీలకు సంబంధించిన వివరాలు తెలియజేస్తామని, జిల్లా స్థాయిలో విజయం సాధించిన వారికి రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. రెండు రోజుల పాటు జరిగిన ఈపోటీలకు చివరి రోజు బుధవారం స్థానిక ఎంపిడిఓ వెంకన్ గౌడ్, తోపాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొని విద్యార్థుల ను అభినందించారు


## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 11 (నినాదం న్యూస్) :** పటాన్ చెరువు నియోజకవర్గం గుమ్మడిదలలోని యంపిఆర్ఆర్ గార్డెన్స్ లో బుధవారం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ 23వ కౌన్సిలర్ మాదాస్ వెంకటేశ కుమారుడు మాదాస్ ఆదిత్య వివాహ వేడుకల్లో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- వేడుకలకు హాజరైన సొంటి రెడ్డి పున్నారెడ్డి





**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 11 (నినాదం న్యూస్):** కూకట్పల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లా పుణ్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో స్వామియే శరణం అయ్యప్ప, మణికంఠ మం దారం, గురుస్వాములు బంగారం అంటూ కరిమళవాసుడు శ్రీ అయ్య ప్పస్వామిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. అయ్యప్ప భక్త సేవాసమాజం ఆధ్వర్యంలో సాంప్రదాయ పద్ధతిలో మహా పడిపూజ ఆలయ ప్రధాన అర్చకులు మన్య శ్రీ సత్యనారాయణ గురుస్వామి, బాలకృష్ణ స్వామి, ఆర్య ప్రణవ్ కత్తి స్వామి , సుధాకర్ రెడ్డి స్వామి,శ్యాం స్వామి ,నాగరాజు గురుస్వామి బాలాజీ స్వామి, సాయి తేజ స్వామి, కీర్తన. కాంగ్రెస్ కార్యకర్తలు పవన్, మార్లింగా. అయ్యప్ప స్వామి. పూజ మహోత్సవం లో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామి మాలధారణ స్వాములకు సొంటి రెడ్డి పున్నారెడ్డి స్వయంగా అన్న ప్రసాదాలు అందజేశారు.

# పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతా

- ట్రైనింగ్ టీచర్స్ కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతా
- ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం మద్దతు కోరిన పట్టభద్రుల ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్, డిసెంబర్ 11(నినాదం న్యూస్) :** పట్టభద్రుల ఓటరు అవగాహన కార్యక్రమం లో భాగంగా కామారెడ్డిలోని ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం పట్టభద్రుల సమావేశం అయి మద్దతు కోరడం జరిగింది పట్టభద్రుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల కాక చాలా కళాశాలలు మూతపడ్డాయని ఫీజు రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానని,22 సంవత్సరాలుగా ప్రజాసేవ ప్రజా సమస్యల కొరకు పనిచేస్తున్నానని అన్నారు. ట్రస్మా సంఘాన్ని స్థాపించి అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమలు చేశానని ముఖ్యంగా కరోనా టైంలో గురుదక్షిణ పేరుతో ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 2000 రూపాయలు 25 కిలోల బియ్యం ఇప్పించానని అన్నారు. అన్ ట్రైనింగ్ టీచర్స్ కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ట్రైనింగ్ ఇచ్చేలా కృషి చేసానని పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతుకనవుతానని ప్రభుత్వానికి పట్టభద్రులకు మధ్య వారధిగా ఉండి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.కేంద్ర ప్రభుత్వం విద్యా సుంకం పేరుతో లక్షల కోట్లు కూడా పెట్టి విద్య వ్యవస్థకు ఖర్చు పెట్టకుండా దానిని వేరే పద్దు కు మారుస్తున్నారని అన్నారు ప్రైవేట్ పాఠశాలల ద్వారా ఎంతోమంది ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న వారికి సంరక్షణ చట్టం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్ మరి హెల్త్ కార్డులకై కృషి చేస్తానని అన్నారు.పట్టభద్రుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్నానని ఎమ్మెల్సీగా కాదు మీకు సేవ చేసే సేవకుడిగా వస్తున్నాను అని అన్నారు. కనీస వేతన చట్టం అమలకు కృషి చేస్తానన్నారు. గ్రంథాలయాల బలోపేతం చేస్తాను అన్నారు ఈరోజుల్లో గ్రంథాలయాలను సరైన వసతులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు చాలా ఇబ్బందులకు గురవు తున్నారని,ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాను పాలకుడిగా కాదు సేవకుడిగా మీ ముందుకు వస్తున్న ,ఈ కార్యక్రమంలో ఆనంద్ రావు, శ్రీనివాసరాజారామ్, రమేష్, రాజశేఖర్, బాలాజీ, నీస్సి, ఇమిత్యాజ్, పాల్గొన్నారు.

# టీటీడీ బోర్డు మెంబర్ నర్సిరెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట, డిసెంబర్ 11 (నినాదం న్యూస్) :** తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు (టీటీడీబోర్డు మెంబర్ )నన్నూరి నర్సిరెడ్డి ని హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ హైదరాబాద్ లో కలిశారు. బుధవారం హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం టేకుల శ్రావణ్ మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా అందరితో కలిసి మెలిసి ఉండే మంచి మనసున్న వ్యక్తి నర్సిరెడ్డినీ చాలా రోజుల తర్వాత కలవడం ఆనందంగా ఉందని తిరుమల శ్రీవారి ఆశీస్సులతో వారు చేపట్టిన పదవికి పూర్తి న్యాయం చేయాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి చంద్రశేఖర్, అల్లెపు విజయ్, ఆకునూరి అజిత్,కమటం సందీప్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్‌ను కలిసిన ఇమ్రాన్



**జమ్మికుంట, డిసెంబర్ 11 (నినాదం న్యూస్) :** రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్.రియాజ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు, హై కోర్టు న్యాయవాది మహమ్మద్ ఇమ్రాన్. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న లైబ్రరీ లను పరిశీలించి తగిన బడ్జెట్ ని కరీంనగర్ జిల్లాకు కేటాయించాలని, ఎందుకంటే లైబ్రరీ అభివృద్ధి చెందుతే అక్కడ ఉన్న నిరుద్యోగ యువతకు ఎంతో లాభం చేకూరుతుందని చెప్పడం జరిగింది..అదే విధంగా లైబ్రరీ సిబ్బంది వచ్చి పర్యవేక్షణ చేసి ఎవరు అయితే విధులు సక్రమంగా చేయడం లేదో వారి పైన తగిన చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది..దీనికి స్పందించిన లైబ్రరీ రాష్ట్ర చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ తను త్వరలోనే కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు,హై కోర్టు న్యాయవాది మహమ్మద్ ఇమ్రాన్ గ్రేటర్ హైదరాబాద్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ,హై కోర్టు న్యాయవాది సయ్యద్ ఖమ్రోదిన్ పాల్గొన్నారు...

#### పారమిత పాఠశాలలో అంగరంగ వైభవంగ

## గీతా జయంతి వేడుకలు



**కరీంనగర్, డిసెంబర్ 11(నినాదం న్యూస్) :** నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో గీతాజయంతి పురస్కరించుకొని గీతాజయంతి వేడుకలు నయనానందకరంగా, వీనుల విందుగా జరిగాయి, ఇట్టి వేడుకలను పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విధ్యార్థులు చేసిన కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి ఇందులో భాగంగ భగవద్గీతలోని శ్లోకాలను విధ్యార్థులు ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, అదేవిధంగా భూలోకంలోకి భగవద్గీత ఆగమనం గురించి, మానవ సమాజం పై భగవద్గీత యొక్క ప్రభావం, ఏ ఏ దేశాలు భగవద్గీతను పాఠశాలల్లో పఠిస్థారు విధ్యార్థిని విధ్యార్థులు చక్కగా వివరించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నైతిక విలువలు పతనమౌతున్న నేటి సమాజంలో భగవద్గీత యొక్క సారాన్ని, అందులోని నైతిక విలువలను చెప్పిన విధ్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. భరత ఖండం పై జన్మించినందుకు మనమదరం ధన్యులము ఇట్టి జన్మ సార్ధకత చేసుకునేలా మహిమాన్వితమైన ఈ పవిత్ర గ్రంధాన్ని మన అందరి ఇళ్ళలో ఉండేలా మనమే ఒక నియమం ఏర్పరచుకొని రోజుకో పద్యం చొప్పున పఠించి అందులోని జ్ఞానాన్ని సంపాదించి, పది మందికి నైతిక విలువలను వివరిస్తూ ముందుకు సాగిపోవాలని విధ్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను అభినందించారు. పోషకులకు శ్రేయోభిలాషులకు గీతాజయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోద రావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విధ్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో క్రీడా దుస్తుల పంపిణీ

- ఉదారత చాటుకున్న 1979 బ్యాచ్ విద్యార్థులు
- విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు
- ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదానందం







**జమ్మికుంట, డిసెంబర్ 11 (నినాదం న్యూస్) :** జమ్మికుంట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం 1979 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న 25 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, ఈ మధ్యకాలంలో 1979 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల అందరం కూడా ఒక సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని ఆ సందర్భంలో మనం చదువుకున్న పాఠశాలకు ఏదైనా సహాయం చెయ్యాలి అనుకొని విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించాలని నిర్ణయించుకొని బుధవారం ఆటల్లో రాణిస్తున్న 25 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను అందించడం జరిగిందని రిటైర్డ్ ఉపాధ్యాయుడు అయిత సుధాకర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతోపాటు క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం ఈ సందర్భంగా తెలిపారు. గతంలో ఈ పాఠశాలలో చదువుకొని ఎంతోమంది ఉన్నత స్థాయికి చేరుకున్నారని అలాంటి వారిలో 1979 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు ఏదో చెయ్యాలనే సంకల్పంతో ఈ రకంగా విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేయడం సంతోషకరమని ఆయన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో 1979 వ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఐత సుధాకర్ చందా శివకుమార్ రాణా ప్రతాప్ మల్లికార్జున్ సురేందర్ వెంకటేశ్వర్లు రవీందర్, రవీందర్ రెడ్డి సదానందం తోపాటు పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మ వెంకన్న సేవలు మరువలేనివి

- తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్



**కరీంనగర్, డిసెంబర్ 11(నినాదం న్యూస్) :** మున్నూరు కాపు ముద్దుబిడ్డ, మాజీ శాసనసభ సభ్యులు స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ గారి జయంతి సందర్భంగా బొమ్మకల్ లోని మున్నూరు కాపు వసతి గృహంలో స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ గారి విగ్రహానికి పుల మాలవేసి నివాళులు అర్పించిన తెలంగాణ మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ .ఈ సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులను ఒక తాటిపైకి తీసుకువచ్చిన ఘనత బొమ్మ వెంకన్న గారికి దక్కుతుందని, మున్నూరు కాపులు అందరూ రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందేందుకు బొమ్మ వెంకన్న సేవలు మరువరావని అన్నారు. వారి ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. మున్నూరు కాపుల పేదల పెన్నిధి బొమ్మ వెంకన్న అని ప్రజా ప్రతినిధిగా ఎన్నో సంవత్సరాలు రాజకీయ జీవితంలో ప్రజల మన్నలు పొందారని ప్రజా శ్రేయస్సు కొరకు పాటుపడిన మహా నాయకుడు బొమ్మ వెంకన్నని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి వసతి గృహం ట్రస్టు చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కర్ర రాజశేఖర్, కాపువాడ సంఘం అధ్యక్షులు బొమ్మ రాతి రామచంద్రం మంకమ్మ తోట అధ్యక్షులు ముప్పిడి సునీల్, జిల్లా మున్నూరు కాపు సంఘం సమన్వయకర్త సత్తినేని శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం నాయకులు కర్ర సూర్య శేఖర్, కళ్యాడపు ఆగయ్య, విద్యార్థి వసతి గృహం ఇంచార్జ్ ముప్పిడి బాల కృష్ణ , మునిపల్లి పనిత అను రాజ్ కుమార్, దీపక్ ప్రశాంత్, కోల సంపత్ రెడ్డి బొల్లం లింగమూర్తి పసుల్ల మైపాల్ కుల బాంధవులు పాల్గొన్నారు.

# విశ్వ ప్రగతి పాఠశాలని తిరిగి కొనసాగించాలి

- ఎంఈఓకు తల్లిదండ్రుల వినతి



**జమ్మికుంట, డిసెంబర్ 11 (నినాదం న్యూస్) :** హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా విద్యాధికారి విశ్వ ప్రగతి పాఠశాలను మూసి వేయడం జరిగింది .దీంతో పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెంది విశ్వ ప్రగతి పాఠశాల నుండి ర్యాలీగా వెళు తూ హుజురాబాద్ ఎంఈఓ కి పాఠశాల ని తిరిగి కొనసాగించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా తమకు అకాడమీ ఇయర్ అయిపోయేంతవరకు పాఠశాల ని తిరిగి కొనసాగించాలని ఆందోళన చేశారు ఈ ఆందోళన భాగంగా ఎంఈఓ ని కదలనివ్వకుండా మా పిల్లల భవిష్యత్తు దృశ్య ఆలోచన చేసి పాఠశాల ని కొనసాగించాలని ఆందోళన చేశారు. పిల్లలు కూడా తమదైన శైలిలో ఎంఈఓ ని మా పాఠశాల ని తిరిగి కొనసాగించాలని వారు కోరారు పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇప్పుడు మాత్రం పిల్లలు వేరే స్కూలు అంత తొందరగా అలవాటుపడరు అని, ఒకటి నుండి 5వ తరగతి వరకు ఒక్కొక్క పాఠశాలలో ఒక్కొక్క రకమైన పబ్లిషర్ కు చెందిన పుస్తకాలు వాడతారు అందువల్ల మా పిల్లలు వేరే పాఠశాల కి వెళ్ళిన ఉపయోగం ఉండదని తెలిపారు. మధ్యంతరంగా పాఠశాలను మూసివేయడం వలన మా యొక్క పిల్లల మానసిక ధైర్యం కోల్పోయి, విద్యలో వెనకబడి పోతారని తెలియజేశారు.వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలను కొనసాగించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది కావున మీరు కేవలం ఈ ఒక్క అకాడమిక్ ఇయర్ కు అనుమతి ఇచ్చి మా పిల్లల జీవితాల కు ఇబ్బంది కలగకుండా చూడవలసిందిగా తల్లిదండ్రులు గా వారి ఆవేదనను తెలియజేశారు లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఎంఈఓ మాట్లాడుతూ మీరు ఇచ్చిన వినతి పత్రాన్ని పై అధికారులతో చెప్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు..

#### సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు సంఘీభావం


## తెలిపిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, డిసెంబర్ 11(నినాదం న్యూస్) :** సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కరీంనగర్ అదిలాబాద్ -నిజామాబాద్ -మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు ..బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రం లో గత కొన్ని రోజులు గా తమ డిమాండ్లు పరిష్కరించాలని చేపట్టిన సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సమగ్ర శిక్ష ఉద్యోగులకు రేవంత్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని.. ఎవరు ఆందోళన పడొద్దని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టు కుంటుందని , ఉద్యోగులందరికి న్యాయం జరిగే విధంగావారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయండి

**- మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్**



జమ్మికుంట, డిసెంబర్ 11 (నినాదం న్యూస్) : జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని12, 23, 24, 25,26, 27 పలు వార్డులలో స్వయంగా కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ పర్యటించారు. సర్వే చేస్తున్న తీరును ఆయన పరిశీలించారు. వార్డు ఆఫీసర్లు విధిగా ప్రతి దరఖాస్తు దారుని ఇంటికి వెళ్లి సర్వే పనులు అన్ లైన్ లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి తో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# వరి కొయ్యలను కాల్చొద్దు.. కలియదున్నండి

- వరి కొయ్యల దహనంతో నేలకు, పర్యావరణానికి తీవ్ర అనర్థాలు
- స్పష్టం చేస్తున్న నిపుణులు
- రైతులకు అవగాహన



**జమ్మికుంట డిసెంబర్ 11(నినాదం న్యూస్) :** జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి యూనివర్సిటీలో బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న విద్యార్థినిలు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ఆబాది గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా యంత్రాలతో వరి కోతలు ముగిసిన వెంటనే కొయ్యలను రైతులు దహనం చేస్తున్నారు. గత రెండేళ్లుగా ఊరూరా ఇదే ప్రక్రియ జరుగుతోంది. వరికోతలకు యంత్రాలను వినియోగిస్తుండడంతో.. పొలాల్లో ఎత్తయిన కొయ్యలు మిగిలిపోతున్నాయి. రెండో పంట వేసేందుకు వీలుగా.. వాటిని రైతులు తగలబెడుతున్నారు. దీంతో భూమిలో సేంద్రియ కర్బన శాతం తగ్గి.. కొంతకాలానికి నిస్సారంగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం వల్ల 10 కిలోల కార్బన్మోనాక్సైడ్ తో పాటు 1400 కిలోల కార్బన్డయాక్సైడ్ గాలిలో కలుస్తోందని.. దీంతో వాయు కాలుష్యం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కారణాలు నష్టాలు**

యంత్రాలు.. వరిని మొదలు భాగంలో కాకుండా 300 సెంటీమీటర్ల ఎత్తుతో కోస్తున్నాయి. దీంతోపాటు గడ్డి అక్కడే పడిపోతోంది పశువుల మేత కోసం ఎండుగడ్డిని, కట్టలు కట్టే ప్రక్రియ సరిగా సాగక 50 శాతం పొలంలోనే ఉండిపోతోంది. ఎకరాకు 2 టన్నుల మేర అలా పొలంలో మిగిలిపోతోంది. ఈ తరుణంలో అధిక శాతం రైతులు గడ్డిని, కొయ్యలను తగలబెడుతున్నారు. కొయ్యల దహనం వల్ల తదుపరి పంట సీజను సాగు సజావుగా సాగుతుందని బావిస్తున్నారు.. వరికొయ్యలను కాల్చే సమయంలో మంటలు చుట్టుపక్కల పొలాలకు అంటుకుంటున్నాయి. ఇతర పంటలకు నష్టం వాటిల్లుతుంది. రైతులు ప్రమాదాల భారిన పడుతున్నారు. గత ఏడాది ఒక రైతు చనిపోయారు.

**నిపుణులు ఏం చెబుతున్నారంటే...**

ఢిల్లీలో చలికాలంలో తీవ్రమవుతున్న వాయు కాలుష్య సమస్యకు వచ్చిన పంజాబ్, హరియానా రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడమే కారణమనే విషయం తెలిసిందే. రాష్ట్రంలోనూ ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని నిపుణులు చెబుతున్నారు. భూసారం తగ్గడంతో పాటు.. నేల పొరల్లో తేమశాతం ఆవిరై దిగుబడులపై ప్రభావం పడుతుందని స్పష్టంచేస్తున్నారు. "వరిని కోసిన వెంటనే నేలలో మిగిలిన తేమను ఉపయోగించుకొని దున్నడం వల్ల కొయ్యలు మట్టిలో కలిసి కుళ్లే ప్రక్రియ ప్రారంభమవుతుంది. దీంతో నేలలో పగుళ్లు వచ్చి.. వర్షపు నీరు నేలలోకి ఇంకుతుంది. తద్వారా నేల కోతకు గురికాదు. తదుపరి నాట్లు వేయడానికి ముందు దమ్ము చేసేటప్పుడు.. ఎకరాకు 50 కిలోల సూపర్ పాస్పేట్ వేయడం వల్ల కొయ్యలు తొందరగా కుళ్లి సేంద్రియ పదార్థంగా మారుతుంది. దీంతో దిగుబడి సైతం పెరుగుతుంది. టన్ను వరిగడ్డి పెరగడానికి భూమి నుంచి 6.2 కిలోల నత్రజని, 11 కిలోల భాస్వరం, 16.9 కిలోల పొటాషియంతో పాటు సూక్ష్మపోషకాలు అవసరం వరికొయ్యలను భూమిలో కలిపిదున్నడం వల్ల ఈ పోషకాలన్నీ తిరిగి నేలకు చేరతాయి. లేదంటే పంట వ్యర్థాలను కంపోస్ట్ పద్ధతితో సేంద్రియ ఎరువుగా మార్చవచ్చు" అని వ్యవసాయ శాస్త్రవేత్త ప్రభాకర్ రెడ్డి వివరించారు.

**రైతులకు అవగాహన కల్పిస్తాం**

రైతులు వరి వంట కోశాక.. కొయ్యలను కాల్చడం అన్ని విధాల నష్టదాయకం. వరి కొయ్యలు భూమిలో కుళ్ళి పోయేలా కలియదున్నాలని అవగాహన కలిపిస్తున్నాం. ఈ కార్యక్రమంలో రైతులు కొమురయ్య, రవీందర్, విద్యార్థినిలు వాసవి, ప్రవళిక ,మౌనిక,నవ్య, నిషిత,పావని,ప్రగతి, సాత్విక పాల్గొన్నారు.

#### ప్రజల అవసరాలకనుకూలంగా

# అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం

- మహిళా సమాఖ్య భవనానికి శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, డిసెంబర్ 11(నినాదం న్యూస్) :** ప్రజల అవసరాలకను కూలంగా అభివృద్ధికి సుడా నిధులు వెచ్చిస్తామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఇరవై రెండవ డివిజన్ పరిధిలోని శివాలయం పక్కన మహిళా సమాఖ్య భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అడిషనల్ కలెక్టర్ సుడా వైస్ చైర్మన్ ప్రవుల్ దేశాయ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, డివిజన్ లోని పద్నాలుగు వందల మంది మహిళా సమాఖ్య గ్రూపుల మహిళలకు ఉపయోగపడే విధంగా స్థానిక కార్పొరేటర్ గంట కల్యాణి శ్రీనివాస్ స్థానిక నాయకులు దండి రవీందర్,ముల్కల కవిత సమాఖ్య గ్రూపుల విజ్ఞాపన మేరకు ప్రస్తుతం పది లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందని అవి సరిపోకపోతే మరిన్ని నిధులు వెచ్చించయినా భవన నిర్మాణం పూర్తి చేసి అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఈ రాజేంద్ర ప్రసాద్,ఏఈ రమేష్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,సమైఖ్య సంఘాల అధ్యక్షులు జానం పేట అంజలి,హాజీరా సుల్తానా,రౌతు లలిత, రాచూరి స్రవంతి,సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ సేవలు చిరస్మరణీయం

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, డిసెంబర్ 11(నినాదం న్యూస్) :** గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ సేవలు చిరస్మరణీయమని కరీంనగర్ -నిజామాబాద్ -ఆదిలాబాద్ -మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం జగిత్యాల పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గణిత ఫోరం జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన టువంటి మాథ్స్ టాలెంట్ కార్యక్రమం లో పాల్గొని..పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాస రామానుజన్ సేవలు చాలా గొప్పవని అందించిన సేవలు చారిత్రాత్మకమైనవి గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ వారి రూపొందించిన అంశాలను ప్రాచుర్యంలో తీసుకురావడమే కాకుండా వారు ఏర్పరచుకున్న లక్ష్యాలను సాధించడమే ప్రణాళికగా ముందుకు సాగాలని సూచిస్తూ విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీరకాయలను
# తినడం లేదా..
### అయితే ఈ లాభాలను మీరు కోల్పోతారు..!

మార్కెట్‌లో మనకు రకరకాల కూరగాయలు అందుబాటులో ఉంటాయి. వాటిల్లో బీరకాయలు కూడా ఒకటి. బీరకాయలను చాలా మంది అంత ఇష్టపడరు. బీరకాయలతో మనం రకరకాల కూరలు చేసుకోవచ్చు. వీటితో పప్పు లేదా పచ్చడి చేసుకోవచ్చు. టమాటా లేదా శనగపప్పు వేసి వండి తినవచ్చు. బీరకాయలు రుచిగానే ఉంటాయి. కానీ వీటి రూపం కారణంగా వీటిని తినేందుకు కొందరు ఇష్టపడరు. అయితే బీరకాయలను తినడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. బీరకాయల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. బీరకాయలను రోజూ నేరుగా తినడం ఇష్టం లేకపోతే వాటిని జ్యూస్ చేసుకుని అయినా తాగవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి.



**జీర్ణ వ్యవస్థ పనితీరుకు..**

బీరకాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటి జ్యూస్‌ను తాగితే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీని వల్ల ఆహారం తక్కువగా తింటారు. దీంతో బరువు తగ్గడం తేలికవుతుంది. బీరకాయల్లో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. కొందరికి సీజన్లతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ శరీరంలో వేడిగా ఉంటుంది. దీంతో ఎల్లప్పుడూ చర్మం పగులుతుంది. అయితే అలాంటి వారు రోజూ బీరకాయ జ్యూస్‌ను తాగుతుంటే ఫలితం ఉంటుంది. బీరకాయ మన శరీరానికి చలువ చేస్తుంది. అందువల్ల వీటి జ్యూస్‌ను తాగితే శరీరంలోని వేడి మొత్తం తగ్గిపోతుంది. అలాగే చర్మం కాంతివంతంగా మారి మృదువుగా, తేమగా ఉంటుంది. చర్మం పగలదు.

**గుండె ఆరోగ్యానికి..**


బీరకాయల్లో జింక్, విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. బీరకాయల్లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. బీరకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు సైతం సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీంతో వ్యాధులు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా రక్షించుకోవచ్చు.

**రోగ నిరోధక శక్తికి..**

బీరకాయల్లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తులు, గొంతులో ఉండే కఫం మొత్తం కరిగిపోతుంది. బీరకాయల్లో అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల బీరకాయలను తీసుకోవడం వల్ల మనకు 0.91 గ్రాముల ప్రోటీన్లు, 0.14 గ్రాముల ఆరోగ్యకరమైన కొవ్వులు, 1.72 గ్రాముల పిండి పదార్థాలు లభిస్తాయి. అలాగే బీరకాయల్లో బయోటిన్, ఐరన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు కూడా సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల బీరకాయ జ్యూస్‌ను తాగితే బ్లడ్ షుగర్ లెవల్స్‌ను నియంత్రించవచ్చు. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా బీరకాయలతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక వీటిని తీసుకోవడం మరిచిపోకండి.

# అతినిద్ర కూడా అనర్థమే!

నిద్రలేమి మాత్రమే కాదు.. అతినిద్ర కూడా అనర్థమేనని పలు పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. పరిమితికి మించి పడుకున్నా.. లేనిపోని రోగాలు చుట్టుముడతాయని చెబుతున్నాయి. రోజుకు 7-8 గంటలు పడుకోవడం ఆరోగ్యకరమనీ, అంతకుమించితే.. మంచిదికాదనీ హెచ్చరిస్తున్నాయి.



గుండెకు చేటు: అతి నిద్ర.. గుండెకు చేటు చేస్తుందని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చెబుతున్నది. ఈ సంస్థ జర్నల్‌లో ప్రచురితమైన ఒక పరిశోధన ప్రకారం.. అతిగా నిద్రపోయే వ్యక్తుల్లో గుండె సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. రోజుకు తొమ్మిది గంటలు నిద్రపోయేవారిని.. కరోనరీ ఆర్టరీతోపాటు హార్ట్ ఫెయిల్యూర్ వంటి సమస్యలు చుట్టుముడతాయి.

వెన్నునొప్పి: ఎక్కువసేపు పడుకొని ఉండటం వల్ల వెన్ను సమస్యలు పలకరిస్తాయి. ఇక పడుకొనే పొజిషన్ సరిగ్గా లేకుంటే.. సమస్యలు తీవ్రతరం అవుతాయి. కండరాలు కూడా అలసటకు గురవుతాయి. ఎక్కువసేపు పడుకోవడం వల్ల శరీర బరువు నియంత్రణ కోల్పోతుందట. దాంతో బరువు పెరిగే అవకాశం ఉన్నదనీ, కాలక్రమేణా.. అది ఒబేసిటీకి దారితీస్తుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి.

తలనొప్పి: అతిగా నిద్రపోయేవారిని తలనొప్పి వేధిస్తుంది. ఎక్కువ సమయం నిద్రలోనే ఉండటం వల్ల 'సెరటోనిన్' స్థాయిలు తగ్గుతాయి. మెదడులో ఉత్పత్తయ్యే ఈ హార్మోన్.. మనిషి మానసిక స్థితితోపాటు గ్రహణ శక్తి, నేర్చుకునే సామర్థ్యం, జ్ఞాపకశక్తి నియంత్రణలో కీలకంగా ఉంటుంది. ఈ సెరటోనిన్ స్థాయిలు బ్యాలెన్స్‌డ్‌గా లేకుంటే.. మైగ్రెయిన్ లాంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి.

## షుగర్ కంట్రోల్
# అవడం లేదా..




నేటి ఉరుకుల పరుగుల బిజీ యుగంలో చాలా మంది నిత్యం ఒత్తిడి, ఆందోళనను ఎదుర్కొంటున్నారు. దీని వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయి. ముఖ్యంగా చాలా మంది చిన్న వయసులోనే డయాబెటిస్ బారిన పడుతున్నారు. ముఖ్యంగా చాలా మంది యువతకు టైప్ 2 డయాబెటిస్ వస్తోంది. అయితే కేవలం ఒత్తిడి, ఆందోళన మాత్రమే కాకుండా అస్తవ్యస్తమైన జీవన విధానం కూడా ఈ వ్యాధి వచ్చేందుకు కారణం అవుతోంది. చాలా మంది సరిగ్గా వేళకు భోజనం చేయడం లేదు. రాత్రి పూట ఆలస్యంగా తింటున్నారు.

ఆలస్యంగా నిద్రిస్తున్నారు. జంక్ ఫుడ్ తింటున్నారు. అలాగే వ్యాయామం సైతం చేయడం లేదు. ఇన్ని కారణాల వల్ల చాలా మందికి టైప్ 2 డయాబెటిస్ వస్తోంది. అయితే ఇది వస్తే డాక్టర్ ఇచ్చే మందులతోపాటు డైట్‌లోనూ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. అప్పుడు షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. మనం తీసుకునే ఆహారమే షుగర్ లెవల్స్‌పై బాగా ప్రభావం చూపిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.



**ఆకుకూరలు..**



ఆకుపచ్చని కూరగాయలను, ఆకుకూరలను ఆహారంలో భాగం చేసుకుంటే షుగర్ లెవల్స్‌ను సమర్థవంతంగా తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా పాలకూరను తీసుకోవాల్సి ఉంటుంది. ఆకుకూరలలో క్యాలరీలు, కార్బొహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. షుగర్ ఉన్నవారికి ఆకుకూరలు మంచి ఆహారం అని చెప్పవచ్చు. ఆకుకూరల్లో ఫైబర్, విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా ఆకుకూరల్లో లుటీన్ ఉంటుంది. ఇది షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. శరీరం ఇన్సులిన్‌ను వాడుకోవడాన్ని ఎక్కువ చేస్తుంది. దీంతో షుగర్ అదుపులో ఉంటుంది. అలాగే తృణ ధాన్యాలను రోజూ తీసుకోవడం వల్ల కూడా షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఓట్స్, బ్రౌన్ రైస్ ఈ జాబితాకు చెందుతాయి. షుగర్ ఉన్నవారు అన్నంకు బదులుగా వీటిని తింటే వీటిలో ఉండే ఫైబర్ వల్ల పిండి పదార్థాలు అంత త్వరగా గ్లూకోజ్‌గా మారవు. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. ఇలా షుగర్ ఉన్నవారికి తృణ ధాన్యాలు ఎంతో మేలు చేస్తాయి.


**నట్స్, సీడ్స్..**



బాదంపప్పు, వాల్ నట్స్, చియా సీడ్స్, అవిసె గింజలు వంటి నట్స్, సీడ్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కూడా షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ముఖ్యంగా ప్రోటీన్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుతాయి. ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. కనుక ఈ గింజలను తింటుంటే షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. శనగలు, రాజ్మా వంటి ఆహారాలను కూడా షుగర్ ఉన్నవారు తినవచ్చు. ఇవి కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అలాగే ఫైబర్ అధికంగా ఉంటుంది. దీంతో రక్తంలో షుగర్ లెవల్స్ అంత త్వరగా పెరగవు. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది.

**చిలగడదుంపలు..**

దుంపలన్నింటిలోనూ చిలగడదుంపలు భిన్నమైనవని చెప్పవచ్చు. ఇతర దుంపల్లో కార్బొహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. కనుక వాటిని తింటే షుగర్ లెవల్స్ అమితంగా పెరుగుతాయి. కానీ చిలగడదుంపల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. కనుక ఈ దుంపలను తింటే షుగర్ లెవల్స్ పెరగవు. షుగర్ తగ్గుతుంది. కనుక షుగర్ ఉన్నవారు చిలగడదుంపలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే కొవ్వు తీసిన పెరుగును ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కూడా షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. పెరుగు ప్రో బయోటిక్ ఆహారం. అంటే జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాకు మేలు చేస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు.




## వరుసగా రెండో రోజూ
# ఫ్లాట్‌గా స్టాక్ మార్కెట్స్

నినాదం మార్కెట్

దేశీయ స్టాక్ మార్కెట్‌లు వరుసగా రెండో రోజూ ఫ్లాట్‌గా ముగిశాయి. బుధవారం ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన మార్కెట్‌లు రోజంతా తీవ్ర ఒడిదొడుకులకు లోనయ్యాయి. ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి.

వరుసగా రెండో రోజూ ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్స్ దేశీయ స్టాక్ మార్కెట్‌లు వరుసగా రెండో రోజూ ఫ్లాట్‌గా ముగిశాయి. బుధవారం ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన మార్కెట్‌లు రోజంతా తీవ్ర ఒడిదొడుకులకు లోనయ్యాయి. ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్‌బీఐలో విక్రయాలు స్టాక్ మార్కెట్ సూచీలపై ఒత్తిడి తెచ్చాయి.




బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఉదయం 81,568 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. తర్వాత స్వల్ప నష్టాల్లోకి జారుకుని, అనంతరం లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 81,742 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకింది. చివరకు 16 పాయింట్ల లాభంతో 81,526 వద్ద ముగిసింది. నిఫ్టీ 31.75 పాయింట్ల లాభంతో 24,641 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 84.84 గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఇన్ఫోసిస్ మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభపడ్డాయి. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, ఎస్‌బీఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా షేర్స్ నష్టాలు మూటగట్టుకున్నాయి.

## ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు
# స్వీకరించిన సంజయ్ మల్హోత్రా

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన గవర్నర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి, రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు. ఆర్బీఐ 26వ గవర్నర్‌గా బుధ వారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకూ గవర్నర్‌గా సేవలందించిన శక్తికాంత దాస్ పదవీకాలం మంగళవారం (డిసెంబర్ 10)తో ముగిసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయన స్థానంలోకి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా పనిచేస్తున్న సంజయ్ మల్హోత్రాను మోదీ సర్కారు తీసుకొచ్చింది. నిన్న దాస్ పదవీ విమరణ చేయడంతో.. ఆర్బీఐ తదుపరి గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా ఇవాళ బాధ్యతలు స్వీకరించారు. నేటి నుంచి మూడేండ్లపాటు ఆర్బీఐ గవర్న ర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతల్ని నిర్వర్తించనున్నారు.



కాగా, ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్‌ను పూర్తిచేసిన సంజయ్ మల్హోత్రా.. అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీని సైతం పొందారు. 33 ఏండ్ల తన కెరియర్‌లో ఎన్నో ప్రభుత్వ రంగ శాఖల్లో మరెన్నో బాధ్యతల్ని నిర్వ హించారు. రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తిం చారు. విద్యు త్తు, ఆర్థిక, పన్నులు, ఐటీ, గనులు తదితర రంగాల్లో సమర్థవం తంగా పనిచేశారు. ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా పనిచేస్తుండగా, అంతకు ముందు ఆర్థిక సేవల కార్యదర్శిగా ఉన్నా రు. ముఖ్యంగా ప్రత్యక్ష, పరోక్ష పన్నులకు సంబంధిం చిన నిర్ణ యాల్లో కీలకంగా వ్యవహరించారు.

**దాస్ పదవీ విరమణ**

ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మంగళవారం పదవీ విరమణ చేశారు. రిజర్వ్ బ్యాంక్ 25వ గవర్న ర్‌గా 6 ఏండ్లు పనిచేసిన ఆయన.. అప్పటి గవర్నర్ ఊర్జిత్ పటేల్ అనూ హ్య రాజీనామాతో 2018 డిసెంబర్ 12న ఈ పదవిలోకి వచ్చారు. 1980 తమిళనాడు కేడర్ ఐఏఎస్ అధికారి అయిన దాస్.. కేంద్ర ఆర్థిక శాఖలోని వివిధ హోదాల్లో పనిచేశారు. ఈ క్రమంలోనే 8 కేంద్ర బడ్జెట్లలో భాగస్వాములయ్యారు. ఇక అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్‌లో రెండుసార్లు టాప్ సెంట్రల్ బ్యాంకర్‌గా దాస్ అగ్రస్థానాల్లో నిలవడం విశేషం.

## మ్యూచువల్ ఫండ్స్‌లో తగ్గిన పెట్టుబడులు.. వెల్లడించిన డేటా..!




గత నవంబర్‌లో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి నెలవారీ ప్రాతిపదికన 14 శాతం పతనమై.. రూ.35,943 కోట్లకు చేరుకుంది. పలు ఆర్థికపరమైన అంశాలకు తోడుగా.. వివిధ దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరగడం, అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల కారణంగా ఏర్పడిన అస్థిరత కారణంగా పెట్టుబడులు తగ్గినట్లుగా అంచనా. అయినా కూడా ఈక్విటీ ఆధారిత ఫండ్స్‌లో నికర పెట్టుబడులు పెరగడం గమనార్హం. నికర పెట్టుబడులు నవంబర్‌లో వరుసగా 45వ సారి పెరిగాయి. ఇది పెట్టుబడిదారుల్లో మ్యూచువల్ ఫండ్స్‌పై పెరుగుతున్న ఆకర్షణకు సూచన అని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే, సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (%ూ×ూ%)లో పెట్టుబడులు స్థిరంగా కొనసాగుతున్నాయి.

అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. గత నెలలో సిప్‌లో రూ.25,320 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అంతకుముందు నెల అక్టోబర్‌లో రూ.25,323 కోట్లుగా ఉన్నాయి. డేటా ప్రకారం.. గత నెలలో మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీలో మొత్తం రూ.60,295 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అక్టోబర్‌లో రూ.2.4 లక్షల కోట్లతో పోలిస్తే ఈ సంఖ్య దాదాపు 75 శాతం తక్కువ. డెట్ ఫండ్ ఇన్వెస్ట్‌మెంట్ భారీగా తగ్గడమే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొంటున్నారు. అక్టోబర్‌లో రూ.1.57 లక్షల కోట్లతో పోలిస్తే నవంబర్‌లో కేవలం రూ.12,915 కోట్లు మాత్రమే డెట్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేశారు. పెట్టుబడులు తగ్గినప్పటికీ, మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ నిర్వహణలో ఉన్న నికర ఆస్తులు అక్టోబర్‌లో రూ.67.25 లక్షల కోట్ల నుంచి రూ.68.08 లక్షల కోట్లకు పెరగడం గమనార్హం.

## బడ్జెట్‌లో ఐటీ రిలీఫ్?
### జీరో ట్యాక్స్ శ్లాబును పెంచే అవకాశం
### రూ.3-7 లక్షల శ్రేణిని కుదించవచ్చన్న అంచనాలు

**న్యూఢిల్లీ:** రాబోయే బడ్జెట్‌లో మధ్యతరగతి వేతన జీవులకు ఆదాయ పన్ను (ఐటీ) ఊరట లభించే అవకాశాలున్నాయన్న అంచనాలు వినిపిస్తున్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలోనే కొత్త పన్ను విధానంలో ఐటీ రిలీఫ్ చాన్స్ ఉందన్న అంచనాలు వస్తున్నాయి. ప్రస్తుతం పాత, కొత్త పన్ను విధానాలు అమల్లో ఉన్న విషయం తెలిసిందే. అయితే గత కొన్నేండ్లుగా పాత పన్ను విధానంలో పెద్దగా మార్పులు చేయని మోదీ సర్కారు.. కొత్త పన్ను విధానాన్నే సవరిస్తున్నది. ఇందులో భాగంగానే ఈసారి జీరో ట్యాక్స్ శ్లాబును పెంచే అవకాశాలున్నట్టు చెప్తున్నారు.

# రెడ్డి మెస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే




**సుల్తానాబాద్, డిసెంబర్ 11 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పూసాల రోడ్డు లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నోముల శ్రీనివాస్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్డి మెస్, ధమ్ బిర్యాని కర్రీ సెంటర్ ను స్థానిక నాయకులతో కలి సి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయ న యాజమాన్యనికి శు భాకాంక్షలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కౌన్సిలర్లుదున్నపోతుల రాజయ్య, కాం గ్రెస్ నేతలు సాయిరి మహేందర్, పట్టణ అధ్యక్షు డు అబ్బాయి గౌడ్, కుమార్ కిషోర్ తో పాటు కాం గ్రెస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య



**సుల్తానాబాద్, డిసెంబర్11 (నినాదం న్యూస్) :** విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించాలని మండలవి ద్యాధికారిఆరెపల్లి రాజయ్య నిర్వాహ కులకు సూచించారు.బుధవారం సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల కోసం తయారు చేసిన టిఫిన్,వంటగది,స్టోర్ రూమ్,డా ర్మెటరీ రూములు,తరగతి గదులను పరిశీలించా రు.విద్యార్థుల స్నానాలకు వేడి నీరు అందిస్తున్నా రా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వి ద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ, చదువు లో మంచి మార్కులు సాధించి ఉన్నతస్థాయికి వె ళ్ళాలని విద్యార్థులకు సూచించారు.

## సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ నియామకం



**సుల్తానాబాద్, డిసెంబర్ 11(నినాదం న్యూస్):** కోర్టు సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రే ట్ గా సీనియర్ న్యాయవాది నేరెళ్ళశంకరయ్య ను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు బుధవారం జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ సమక్షంలో శంకరయ్య పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి గణేష్ తో కలిసి పలువురు న్యాయవాదులు శంకరయ్య ను సన్మా నించారు.ఈ కార్యక్రమంలో బార్ అసో సియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు,కార్యదర్శి జోగుల రమేష్,ఏజీపీదూడంఆంజనేయులుతో పాటు ప లువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్

- మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి




**మంథని టౌన్ డిసెంబర్ 11 (నినాదం న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సీఎం కప్ అని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి అన్నారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం ముఖ్యమంత్రి క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేద విద్యార్థులు పాఠశాలల్లో క్రీడా ఉపాధ్యాయులతో నిత్యం క్రీడలను నేర్చుకోవడం వలన మండల స్థాయి ,నుండి డివిజన్ స్థాయి ,జిల్లా స్థాయి ,రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని మంచి భవిష్యత్తును పొందవచ్చని అలాగే ఉపాధ్యాయులకు ,తల్లిదండ్రులకు,దేశానికి మంచి పేరు తెచ్చే విధంగా ఆటల పోటీలలో పథకాలను సాధించి దేశం గర్వపడేలా యువతి యువకులు సన్మార్గంలో నడుచుకొని దేశానికి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ .మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్లు వీకే రవి, చొప్పకట్ల హనుమంతరావు, నాయకులు గుండా పాపారావు, గౌట్ హైస్కూల్ హెచ్ఎం సురేష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఘనంగా గీతా జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, డిసెంబర్ 11(నినాదం న్యూస్) :** గీత జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సు ల్తానాబాద్ వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో స్థా నిక శ్రీ వేణు గోపాల స్వామి వారి ఆలయంలో ఘ నంగా వేడుకలు నిర్వహించారు.ఆలయంలో ప్ర త్యేక పూజలు నిర్వహించి భగవద్గీత గ్రంథాలకు పూజలు చేసి గీత పారాయణాన్ని మహిళలంతా కలిసి సామూహికంగా నిర్వహించారు.ప్రతి ఒక్క రూ కుల మతాలకు అతీతంగా భగవద్గీతను పా రాయణం చేయవచ్చని ఇది మతాలకు కులాలకు అతీతంగా ఉంటూ మానవుల జీవన విధానాన్ని సక్రమ మార్గాన్ని జీవిత ఔన్నత్యాన్ని చాటి చెపు తుందని వికాస తరంగిణి సుల్తానాబాద్ శాఖ అ ధ్యక్షులు సాదుల సుగుణాకర్ మహిళా ప్రతినిధు లు పల్లా సదాలక్ష్మి, రాజమణి, కొమురవెల్లి లత, నగునూరి లక్ష్మి, ఐతు మానస తదితరులు అన్నా రు. భగవద్గీతను కొన్ని సందర్భాల్లోనే గుర్తు చేసు కోవడం ఒక తప్పుడు ఆనవాయితీగా కొనసాగు తుందని అలా కాకుండా ఇది నిత్య పారాయణం చేసే ఒక మంచి గ్రంథమని వారు సూచించారు అనంతరం భక్తులకు పండ్ల పంపిణీ నిర్వహించా రు. ఈ కార్యక్రమం లో పొదిల్లా రమేష్, ఎస్ఎంసి వనజ,పల్లా లలిత,,లెక్కల పల్లవి,యాంశాని రమా దేవి, వసుధ, ధనలక్ష్మి, వసంత సంతోషిని విజయ కాసం లిఖిత సౌమ్య ప్రసాద్ రేవతి తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నుకోబడిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పిట్ కమిటీ



**8ఇంక్లైన్ కాలనీ, డిసెంబర్11,నినాదం న్యూస్ :** శావల్ అండ్ డ్రిల్ సెక్షన్‌లో నూతనంగా ఎన్నుకోబడిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పిట్ కమిటీని జనార్దన్‌కి పరిచయం చేసిన వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్ అనంతరంతో మాట్లాడుతూ మా నాయకులు మీ దృష్టికి కార్మిక సమస్యలు ఎప్పటికప్పుడు మీ దృష్టికి తీసుకు వస్తుందని టీబీజీకేఎస్ యూనియన్ మీకు ఉత్పత్తి ఉత్పాదకతలో దోహధడుతుందని చెప్పడం జరిగింది... నూతనంగా నియామకమైన కమిటీ సలహాదారుగా కొప్పుల శ్రీనాథ్ ఫిట్ ఫిట్ కార్యదర్శి గా దాసరి శ్రీనివాస్ అసిస్టెంట్ కార్యదర్శులు గా గెల్లు సదయ్య ప్రవీణ్ రావు సెక్షన్ ఇంచార్జిలుగా లింగారెడ్డి రాజమౌళి ఆర్గనైజింగ్ సెక్రెటరీగా తోట కొమురయ్య వెన్నం సురేష్ ఆర్గనైజింగ్ కార్యదర్శిలుగా కందుల కుమార్ మంత్రి రవీందర్ కొత్తపెల్లి రాజేశం బి అశోక్ బి రాములు ప్రభాకర్ రెడ్డి బాలరాజు మరికొంతమందిని ఎన్నుకున్నారు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్మిక వర్గ హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తూ వారి సంక్షేమం కోసం యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో బొడ్డు రవీందర్ రత్నాకర్ శ్రీనివాస్ ఇతర నాయకులు కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు

## పట్టణంలో 10గంటలకే పాన్ షాప్‌లు బంద్

- ఏసీపీ కృష్ణ యాదవ్



**పెద్దపల్లి, డిసెంబర్11 (నినాదం) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పాన్ షాప్‌లను రాత్రి 10గంటల లోపే మూసి వేయాలని పెద్దపల్లి ఏసిపి కృష్ణ పాన్ షాప్ యాజమానులను ఆదేశిం చారు. ఈ సంధర్భంగా ఏసిపి మట్లాడుతూ, ఆపరేషన్ చబూత్రలో భాగంగా రాత్రి వేళలో తిరుగుతున్న ఆకతాయిలు, యువకులకు అడ్డుకట్ట వేసే ఉద్దేశ్యంతో పట్టణంలో ఉన్న పాన్ షాప్‌లను రాత్రి 10 గంటల లోపే మూసివేయాలని పాన్ షాప్ యాజమానులను పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ అన్నారు.అలాగే ఎలాంటి నిషేధిత మత్తు పదార్థాలు అమ్మడంకాని, హుక్కా పాయింట్‌లు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెద్దపల్లి పట్టణంలో రాత్రి వేళలో ఆపరేషన్ చబూత్ర నిర్వహిస్తూ పట్టణం లో రాత్రి వేళలో తిరుగుతున్న ఆకతాయిలను పట్టుకొని కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## ఆదివాసి కొలావార్లపై దుష్ప్రచారం చేస్తే సహించం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 11(నినాదం న్యూస్) :** ఆదివాసి కొలవార్ల తెగవారు ఎస్టీలు కాదంటూ కొలాం సంఘ నాయకులు దుష్ప్రచారం చేయడం సమంజసం కాదని సహించేది లేదని ఆదివాసి కొలవార్ల సంఘం నాయకులు హెచ్చరించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని కొలావార్ల సేవా సంఘం భవనంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆదివాసి కొలావార్లు ఎస్టీలు కాదని కరపత్రాలు పంచడం, ఈనెల 16న ఉట్నూర్ ఐటిడీఏ ముందు ధర్నాకు పిలుపునివ్వడం కోలాం సంఘ నాయకులకు తగదని, తీవ్రంగా ఖండిస్తున్నామని ఆదివాసీ కొలావార్ల సంఘం నాయకులు విలేకరుల సమావేశంలో తెలిపారు. 1950 సంవత్సరం నుండి నేటి వరకు ఎస్ టీ హోదాలోనే అత్యంత వెనుకబడిన తెగగా జీవిస్తున్నామన్నారు. 2003 లో కేంద్ర ప్రభుత్వం మన్నేవార్లకు బదులుగా కొలావార్ లుగా పార్లమెంట్ లో చట్ట సవరణ చేసిందని వారు తెలిపారు. మా సమాజాన్ని అవమానపరిచి, కించపరిచి, మా ఆత్మ గౌరవాన్ని అవహేళన చేసి భంగం కలిగిస్తే, మా పరువు ప్రతిష్టకు నష్టం కలిగిస్తే చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు. మా ఆదివాసి కొలావార్లపైన అసత్య ఆరోపణలు, దుష్ప్రచారాన్ని ఉమ్మడి జిల్లా అదిలాబాద్ ప్రజాప్రతినిధులు, ఇతర తెగల సమాజం ఇలాంటి చర్యలను ఖండించాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కొలవార్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పారి పల్లి పోశం, వ్యవస్థాపక అధ్యక్షుడు మెర్పల్లి సదాశివ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మెర్పల్లి బ్రహ్మయ్య, రాష్ట్ర కార్యదర్శి తుమ్మిడి అశోక్, రాష్ట్ర కోశాధికారి మండిగ శ్రీనివాస్, వివిధ మండలాల సంఘం నాయకులు టేకం బిక్షపతి, బిబ్బెర భూమయ్య, నాయిని ప్రభాకర్, పార్పెల్లి నరసింహులు, పెద్దల శంకర్, సిహెచ్. సత్తయ్య, బుర్స నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.నరసింహులు, పెద్దల శంకర్, సిహెచ్. సత్తయ్య, బుర్స నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ ఆంక్షలు ఉల్లంఘించిన ఇద్దరు మహిళలకు జైలు శిక్ష

**8ఇంక్లైన్ కాలనీ, డిసెంబర్ 11 (నినాదం న్యూస్) :** రామగుండం మండలం రామయ్య కాలనీకి చెందిన దేదావత్ మారు మరియు మాలోత్ మంజుల అనే మహిళలు బైండోవర్ ఆంక్షలు ఉల్లంఘించి నాటుసారా విక్రయించినందుకు జైలు శిక్ష విధించినట్లు ఎక్సైజ్ సీఐ మంగమ్మ తెలిపారు.గతంలో రామగుండం తహశీల్దార్ ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేయడం జరిగిందన్నారు.ఇటీవల ఈ ఇద్దరు మహిళలు బైండోవర్ ఆంక్షలను ఉల్లంఘించి నాటుసారా అమ్మకాలు చేయడంతో కేసు నమోదు చేసి రామగుండం తహశీల్దార్ ఎదుట హాజరుపరిచగా లక్ష రూపాయలు జరిమానా విధించగా జరిమానా కట్టనందుకు రామగుండం తహశీల్దార్ జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.ఎవరైనా నాటుసారా విక్రయించినా, రవాణా చేసినా, తయారు చేసినా లక్ష రూపాయలు జరిమానా లేదా ఏడాది జైలు విధించబడుతుందనని సీఐ మంగమ్మ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బంది ఖాదిర్,శ్రీలత, శ్యామల,నరేష్ పాల్గొన్నారు.

## పాలకుర్తిలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

- ముఖ్యఅతిథిగా మనాలి ఠాగూర్



**గోదావరిఖని, డిసెంబర్11 (నినాదం న్యూస్) :** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకుకళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులు ఎమ్మార్వో, అధికారులతో కలిసి పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్. మనాలి ఠాగూర్ మాట్లాడుతూ పాలకుర్తి మండలం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రోజున వివిధ గ్రామాలకు చెందిన 34 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముభారఖ్ లబ్ధిదారులకు, రూ. 34లక్షల 3944 విలువ గల చెక్కులను స్థానిక ఎమ్మార్వో అధికారులతో కలిసి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, పాలకుర్తి మండలంలో 2 వ సారి కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకా రం చేసిన వెంటనే 6 గ్యారంటీలను దశల వారిగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ 10 లక్షలు, 500/- గ్యాస్, ఇవ్వడం జరుగుతుంది.బిఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీ జరగలేదని, రైతుబంధు ఇవ్వలేదని కేటీఆర్ పిలుపు ఇవ్వడంతో, ఆయన తాబేదారులు అక్కడక్కడ ధర్నాలు చేశారని అన్నారు. ధర్నాలు చేసే "ముందు ఒక్కసారి ఆలోచించాలని, గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు రైతు రుణమాఫీ చేస్తామని, మోసం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70 శాతం పైగా రైతులకు రుణమాఫీ చేశామని అన్నారు.అనంతరం లబ్ధిదారులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాలకుర్తి మండల తహసీల్దార్, ఎంపిడిఓ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వకీల్‌పల్లి గనిలో ఘనంగా 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు



**8ఇంక్లైన్ కాలనీ,ఆర్జీ-2 ఏరియా, డిసెంబర్11 (నినాదం న్యూస్) :** వకీల్‌పల్లి గని నందు సింగరేణి స్థాయి 55 వ రక్షణ పక్షోత్సవాలు నిర్వహించడం జరిగినది. ఇట్టి రక్షణ పక్షోత్సవాలకు ముఖ్య అతిథులుగా శ్రీ హబీబ్ హుస్సేన్ జిఎం హెచ్‌ఆర్డి ప్రోగ్రాం కన్వీనర్, ఆర్జీ.2 ఏరియా జియం శ్రీ. బి.వెంకటయ్య మరియు జిఎం రక్షణ ఆర్జి రీజియన్ కేహెచ్‌ఆర్ గుప్తా హాజరు అయి రక్షణ జెండాను ఆవిష్కరించటం జరిగింది. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించి రక్షణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగింది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇట్టి రక్షణ పక్షోత్సవాలు సింగరేణి వ్యాప్తంగ తేది.09.12.2024 నుండి 17.12.2024 వరకు నిర్వహించబడతాయని. ఈ రక్షణ వారోత్సవాలను ప్రతి సంవత్సరము మనం మర్చిపోకుండా గుర్తుచేయుటకు ఒక సమీక్షా లాంటిదని ప్రతి ఒక్కరు రక్షణలో ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. చేసే పనిలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని రక్షణపై అవగాహనతో పనులు చేసి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. రక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయటం జరిగింది. సేఫ్టీ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి రక్షణ మెరుగు పరుచుటకు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో గనిలో రక్షణ మెరుగుపరచుటకు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి చర్చించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఏజీఎం ఎం కనకయ్య, ఎస్ఈ బి చంద్రశేఖర్, సర్వే అధికారి బి దేశాయ్, ఎస్ఎస్ఓ రెహమత్ అలీ, టి సత్యనారాయణ, కే అమర్నాథ్, డాక్టర్ కి పద్మ కి కమలాధర్, బి చంద్రమౌళి, బి రవీందర్ ఎస్ సాయి చరణ్, వకీల్ పల్లి ప్రాజెక్టు అధికారి ఏ నెహ్రూ, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, గని మేనేజర్ రవి కిరణ్, గని రక్షణాధికారి రామ్ కుమార్, డివైపిఎం శ్యాంప్రసాద్ ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, వఖిల్ పల్లి గని ఉద్యోగులు ఇతర అధికారులు ఉద్యోగుల పాల్గొన్నారు.

## శాంతినగర్‌లో సీఎం కప్ క్రీడా పోటీల ప్రారంభం



**కోదాడ(అనంతగిరి),డిసెంబర్ 11 (నినాదం న్యూస్) :** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంశాంతినగర్ గ్రామంలో సీఎం కప్ క్రీడా పోటీలను మండలఎమ్మార్వో హిమబిందు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ...గ్రామస్థాయి యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని ఈ పోటీలు ప్రభుత్వం ప్రతిభచాటి నున్నట్లుగా తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభచాటే క్రీడాకారులను జిల్లాస్థాయికి ఎంపిక చేస్తారని తెలిపారు. జిల్లాస్థాయిలో 20 క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించి అక్కడ ప్రతిభ చాటే క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేయనునట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుష్మ, మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ, తదితరులు పాల్గొన్నారు.

## గ్యారెంటీల గారడితో అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం..

- ఇచ్చిన హామీలు అమలు చెయ్యకుండా విజయోత్సవాలా.?
- బీజేపీ నాయకులు



**గోదావరిఖని డిసెంబర్ 11 (నినాదం న్యూస్):** రామగుండం నియోజకవర్గ యాత్ర ప్రముఖ్ మెరుగు హనుమంతు గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమ అతిథిగా రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, విశిష్ట అతిథిగా గోమాస శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలను నిరసిస్తూ భాజపా ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. రామగుండం నియోజకవర్గంలోని వివిధ మండలాలకి చెందిన సీనియర్ నాయకులు ,కార్యకర్తలు కార్యక్రమం పాల్గొన్నారు. ఎన్.టీ.పీ.సి నుండి బయలుదేరిన ర్యాలీ గోదావరిఖని చౌరస్తా మీదుగా, 5 ఇంక్లైన్ చౌరస్తా, విఠల్ నగర్,తిలక్ నగర్,రమేష్ నగర్,అడ్డగుంట పల్లి,మార్కండేయ కాలని,జి.ఎం కాలనీలలో ర్యాలీగా కొనసాగి లక్ష్మీనగర్ చౌరస్తాలో ముగించుకోవడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలు పూర్తిగా మోసపూరితమైనవని, అవి ప్రజలను మభ్యపెట్టడమే లక్ష్యంగా చేయబడ్డాయని రామగుండం నియోజకవర్గ నేతలు విమర్శించారు..ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మరియు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి ఏడాది కాలం గడచినప్పటికీ వారు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు.రైతు భరోసా, మహిళలకు రూ.2500, రూ. 4 వేల పించన్తోపాటు యువతి యువకులకి ఇచ్చిన ఇతర హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు.. ప్రభుత్వాలు ఏర్పడితే ప్రజల తలరాతలు మారాలి కాని, ఇక్కడ విగ్రహాల రూపాలు మారుతున్నాయని అన్నారు.. నియోజకవర్గం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ వాగ్దానాల వెనుక దాగిన వాస్తవాలను తెలియజేయడానికి, వారికి బీజేపీ ఆదర్శాలను చేరువ చేసేందుకు ఈ ర్యాలీ నిర్వహించబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాత్ర ప్రముఖ్ కాశీపేట శివాజీ, రామగుండం యాత్ర సహ ప్రముఖ్ పిడుగు కృష్ణ, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య, పెద్దపల్లి రవీందర్ ,మహావాది రామన్న,జక్కుల నరహరి,జనగామ శివరాం,బూడిద రమేష్ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీశ్,కోడూరి రమేష్, గుండబోయిన భూమన్న ,గోపగాని నవీన్ గౌడ్,బాణాల స్వామి నాయకులు సిలువేరు అంజి,ఈదునూరి చిరంజీవి,పళ్ళికొండ నర్సింగ్ ,తోట కుమారస్వామి,అందె రాజ్ కుమార్, పంగ రవి, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు...



# విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- అట్టహాసంగా జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రారంభం
- వాస్తవిక దృక్పథం, శాస్త్రీయ దృక్పథం, పర్యావరణ సహిత బోధనను ఉపాధ్యాయులు అమలు చేయాలి
- రాష్ట్ర పంచాయితి రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క





**ములుగు ప్రతినిధి (నినాదం):** విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలనీ, ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధన చేసే సందర్భం లో వాస్తవిక దృక్పథాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకొని బోధించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. బుధవారం ములుగు జిల్లా జాకారం లోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో ములుగు జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ ప్రదర్శనను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిసరాల నుండి శాస్త్రీయ విజ్ఞానాన్ని నేర్చుకోవాలని, గతంలో శాస్త్రవేత్తలు అంతా కూడా సమాజాన్ని, ప్రకృతిని పరిశీలించి అనేక రకాల ఆవిష్కరణలు చేయడం జరిగిందని, అందులో భాగంగా విమానాన్ని తయారు చేయడం, ఓడలు తయారు చేయడం. ఇవన్నీ కూడా సహజసిద్ధంగా పక్షులు మరియు చేపల యొక్క జీవన విధానాన్ని అధ్యయనం చేసి ఆవిష్కరణ చేశారనీ అన్నారు. నేటి విద్యార్థులు కూడా మన భారతీయ శాస్త్రవేత్తల జీవితాలను, వారి ఆవిష్కరణను ఆదర్శంగా తీసుకొని నిత్యము పరిసరాలను పరిశీలి స్తూ సహజ సిద్ధ పరిస్థితులను గమనిస్తూ తద్వారా శాస్త్రీయ విజ్ఞా నాన్ని నేర్చుకొని భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని మంత్రి పేర్కొన్నారు. జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహి స్తున్న నిర్వాహకులను మంత్రి అభినందించారు. ములుగు జిల్లాలో కూడా అత్యంత ప్రతిభా వంతులైన విద్యార్థులు మట్టిలో మాణిక్యాలుగా ఉన్నారని, అటు వంటి మాణిక్యాలను వెలికి తీసే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేశారు.

**నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు త్వరగా పరిష్కారం : కలెక్టర్ దివాకర టి.ఎస్**

సైన్సు, గణితములను ఇష్టపడి చదివినవారు తమ సృజనతో నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు త్వరగా పరిష్కారం చూపగలగుతారని కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. సమస్యకు పరిష్కారం చూపడం, ఆలోచన చేయడానికి సైన్స్, గణితము ఎంతగానో దోహదపడతా యన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన జిల్లా వైజ్ఞానిక సదస్సులో భాగస్వాములైన విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగేలా ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో మన జిల్లా ఖ్యాతిని పెంచాలని సూచించారు. ఈ బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్ మనక్ ప్రదర్శ నను జిల్లా నలుమూలల నుండి 500 మంది విద్యార్థులు సందర్శిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాసులు, స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ ఏ వెంకటేశ్వర్లు, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు వివిధ సంఘాల జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు ఎన్.పి.ఏ అవార్డు

## 2022-23 సంవత్సరానికి మహిళా ఫ్రెండ్లీ పంచాయతీలలో ఉత్తమ పంచాయతీగా ఎంపికైన చిల్లపల్లి గ్రామం

**పెద్దపల్లి,డిసెంబర్ 11(నినాదం):** జిల్లాలోని మంథని మండలం చిల్లపల్లి గ్రామానికి వచ్చిన జాతీయ పంచాయతీ అవార్డు ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా స్వీకరించారు.బుధవారం ఢిల్లీలో నిర్వహించిన జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధాన తో కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. 2022-23 వ సంవత్సరంలో మహిళా ఫ్రెండ్లీ పంచా యతీలలో దేశంలోనే మంథని మండలం చిల్లపల్లి గ్రామపంచాయతీ ఉత్తమ పంచాయతీగా ఎంపిక కావడం జరిగింది. గ్రామంలోని ఆరు సంవత్సరాల పిల్లలందరినీ ఐసిడిఎస్ లో రిజిస్టర్ చేయడం,గ్రామ సభలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం, స్వ శక్తి మహిళా సంఘాలకు రుణాలు అందడం, మాతా శిశు మరణాలు సున్నాకు తగ్గడం, బాలికల విద్య ప్రోత్సా హం వంటి కార్యక్రమాలు అమలు చేసినందుకు చిల్లపల్లి గ్రామం ఉత్తమ గ్రామంగా ఎంపికైయ్యారు. ఉత్తమ మహిళా ఫ్రెండ్లీ గ్రామంగా ఎంపికైన చల్లపల్లి గ్రామానికి 65 లక్షల రూపాయల నగదు బహుమతి వచ్చిందని, ఈ నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో ఇదే రీతిలో మహిళల అభ్యున్నతి కొరకు గ్రామంలో పనులు జరగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఓ.వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్రెడ్డి, డి.ఆర్.డి.ఓ.రవీందర్, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్, ఎంపిడిఓ పూర్ణ చందర్ రావు, మండల పంచాయతీ అధికారి శేషా సూరి, డి.పి.ఎం



రజాక్, పంచాయతీ కార్యదర్శి రాం కిషోర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ - జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ**



**భూపాలపల్లి, డిసెంబర్ 11 (నినాదం న్యూస్):** విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవా రం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశ్రమ పాఠశాల లోని విద్యార్థుల కోసం తయారు చేసిన భోజ నం, వంటగది, స్టోర్ రూమ్, డార్మెటరీ రూము లు, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముకాముఖి అయ్యారు. డైనింగ్ హాల్‌లో నిరుప యోగంగా ఉన్న ఆర్ఓ ప్లాంటును వెంటనే మరమ్మత్తులు చేపించి వినియోగంలోకి తేవాలని హెచ్ఎంను ఆదేశించారు. విద్యార్థుల స్నానా లకు వేడినీటి కోసం సోలార్ వాటర్ హీటర్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. డైనింగ్ హాలు పరిశీలించారు. 8వ తరగతి విద్యార్థు లకు డిజిటల్ బోధన ద్వారా జరుగుతున్న హిందీ పాఠాన్ని పరిశీలించారు. అర్థం అవుతుందా లేదా విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. కంప్యూటర్లు పరిశీలించి, విద్యార్థులు కంప్యూటర్‌లో ఏవేమి నేర్చుకున్నారని అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల క్రితమే కంప్యూ టర్ ఉపాధ్యాయులు విధుల్లో చేరారని చెప్పగా మంచి పరిజ్ఞానం సాధించాలని కంప్యూటర్ విద్యార్థుల భవిష్యత్తుకు అత్యంత ముఖ్యమని సూచించారు. అనంతరం 10 పదవ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న ఫిజిక్స్ పాఠాన్ని విద్యా ర్థులతో చదివించి అభినందించారు. గ్రంధాల యానికి తాళం వేసి ఉండటం గమనించిన జిల్లా కలెక్టర్ ఓపెన్ చేయాలని, ప్రతి రోజు విద్యార్థులకు పుస్తక పఠనం అలవాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు చదువులో బాగా రాణించాలని మంచి మార్కులు సాధించి ఉన్నతస్థాయికి వెళ్ళాలని సూచించారు.

విద్యా ర్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పరి శుభ్రత పాటిం చాలనీ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని వార్డెన్‌ను ఆదేశిం చారు. ఎంతమంది విద్యార్థులు, సిబ్బంది ఉన్నా రని హెచ్ ఎం ను వివరాలు అడిగి తెలుసు కున్నారు. పాఠశాలలో ప్రస్తుతం 190 మంది విద్యార్థులు, 13 మంది సిబ్బంది ఉన్నారని హెచ్ ఎం తెలిపారు. ఏమైనా సమ స్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావా లన్నారు. అనంతరం తనిఖీ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు రాజరత్నం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**బిజెపి ఎలక్షన్ ఆఫీసర్ సమ్మిరెడ్డి**



**జమ్మికుంట, డిసెంబర్ 11 (నినాదం న్యూస్) :** బిజెపి పార్టీ పటిష్టత కోసం ప్రతి కార్యకర్త నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేసే పార్టీ నిర్మాణం కోసం పాటుపడాలని బిజెపి ఎన్నికల అధికారి సమ్మిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన బిజెపి సభ్యత్వ నమోదు ప్రక్రియను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుండి మండలంలో బూత్ కమిటీ లను ఎన్నుకుంటామని అదేవిధంగా పార్టీ నిర్మాణం కోసం రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేసే విధంగా ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు మండల సభ్యత ఇంచార్జ్ ఆకుల రాజేందర్ రుద్రవరం శివానంద చారి పొట్టల మల్లేష్ హరీష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కంబ్యాక్‌లో బుట్టబొమ్మ మనసు గెలిచిన చిత్రం!

టాలీవుడ్ ని కాదని బాలీవుడ్‌కి వెళ్లిన పూజాహేగ్డే అలియాస్ బుట్టబొమ్మ ఎంత వేగంగా వెళ్లిందో అంతే వేగంగా మళ్లీ పెవీలియన్ చేరిన సంగతి తెలిసిందే. లక్కీగా అమ్మడు అక్కడ ఎక్కువ సమయం వృద్ధా చేయకుండా సౌత్ ఇండస్ట్రీకి తిరిగి వచ్చింది. సాధారణంగా ఇలా వెళ్లి వచ్చిన వారికి తిరిగి అవకాశాలు ఇవ్వడం అన్నది అంత వీజీ కాదు. ఎంతో అదృష్టం ఉంటే తప్ప సాధ్యం కాదు. ఆవిషయంలో బుట్టబొమ్మ లక్కీ గాళ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. కంబ్యాక్ లో స్టార్ హీరోలతోనే అవకాశాలు అందుకుంటుంది. తెలుగులో నాగచైతన్యతో ఓ సినిమాకి సైన్ చేసింది. కోలీవుడ్ లో సూర్య 44వ చిత్రంలోనూ ఈ అమ్మడే హీరోయిన్. దళపతి విజయ్ 69వ చిత్రంలో సైతం పూజానే హీరోయిన్. ఇవి చేతిలో అధికారికంగా ఉన్న ప్రాజెక్ట్ లు. అనధికారంగా ఇంకా మూడు నాలుగు సినిమాలకు కమిట్ అయినట్లు సమాచారం. అమ్మడు మాలీవుడ్ కి కూడా ఎంట్రీ ఇస్తుంది. అయితే వీటన్నింటిలో కల్లా బుట్టబొమ్మ మనసుకు దగ్గరైన రోల్ ఏది అంటే సూర్య 44వ చిత్రం అంటోంది. ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమా గురించి విషయాలు పంచుకుంది.

నినాదం సినిమా

# బన్నీ నా బంగారం రాజేంద్రప్రసాద్



అల్లు అర్జున్ నటించిన పుష్ప చిత్రంపై నటకిరీటి రాజేంద్రప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మ్యాగీ దర్శకత్వంలో శ్రీరామ్, మౌనిక రెడ్డి, అర్జున్ అంబటి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వెబ్ సిరీస్ హరికథ ఇందులో రాజేంద్రప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. అయితే ఈ సిరీస్ ప్రీ రిలీజ్ వేడుకలో పాల్గోన్న నటకిరీటి మాట్లాడుతూ.. కలియుగంలో వస్తున్న కథలు చూస్తున్నారు కదా.. నిన్న కాక మొన్న చూశాం.. వాడెవడో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే దొంగ (పుష్ప సినిమాలో అల్లు అర్జున్ పాత్ర).. వాడు హీరో.. హీరోల్లో అర్థాలు మారిపోయాయి.. నాకున్న అదృష్టం ఏంటంటే 48 సంవత్సరాలుగా నేను సమాజంలో మన చుట్టూ ఉన్న ట్వంటి పాత్రలతో డిఫరెంట్ హీరో అనిపించుకున్నా.. అంటూ కామెంట్ చేశాడు. అయితే రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలు పుష్ప 2 ది రూల్ మూవీని ఉద్దేశించి చేసినవే ఈ వ్యాఖ్యలు అంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. దీంతో ఈ వివాదం ముదరడంతో తాజాగా క్లారిటీ ఇచ్చాడు. తాను అల్లు అర్జున్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయలేదని తెలిపాడు. అల్లు అర్జున్ నా కొడుకు లాంటి వాడు. అతడిని అలా అంటానా. బన్నీ నువ్వు నా బంగారం లవ్ యూ అంటూ రాజేంద్రప్రసాద్ తెలిపాడు.

# నాన్న అంటే ఎంతో ఇష్టం : మంచు మనోజ్




ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు.. అతడి కుమారుడు మంచు మనోజ్‌ల మధ్య గొడవ జరుగుతున్న విషయం తెలిసిందే. కుటుంబ వివాదం నేపథ్యంలో ప్రస్తుతం మోహన్ బాబు ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. అయితే తాజాగా మీడియాతో మాట్లాడిని మంచు మనోజ్ నాన్న అంటే తనకు ప్రాణం అని. మా నాన్న నాకు ఎప్పటికి దేవుడే అంటూ ఎమోషనల్ అయ్యాడు. అంతేగాకుండా.. మా నాన్నను అన్న విష్ణు.. వినయ్ అనే వ్యక్తి కలిసి ట్రాప్ చేసి.. నా నుంచి అతడిని దూరం చేస్తున్నారని తెలిపాడు. అయితే మోహన్ బాబు ప్రస్తుతం ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. మంగళవారం జరిగిన దాడిలో అస్వస్థతకు గురవ్వడంతో మోహన్ బాబు ఆస్పత్రిలో చేరాడు. ఇదిలావుంటే మంచు మనోజ్‌కి తన నాన్నంటే ఎంత ప్రేమనో చెప్పడానికి అతడు క్రియేట్ చేసిన ఒక పాత వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.




# పెళ్లికి సిద్ధమైన సమంత

## 2025 ప్రేమించే భాగస్వామి అంటూ పోస్టు

స్టార్ నటి సమంతతో విడాకుల అనంతరం అక్కినేని నాగచైతన్య రెండో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గతవారం శోభితతో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో సమంత సైతం మరో పెళ్లికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు సామ్ షేర్ చేసిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. 2025లో నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని, పిల్లల్ని కోరుకుంటున్నట్లు ఆ పోస్ట్‌లో ఉంది. వృషభ, కన్య, మకర రాశి వారు 2025లో వీటిని పొందే అవకాశం ఎక్కువగా ఉంది అంటూ సామ్ ఓ పోస్ట్ తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. ఆ పోస్ట్‌లో 2025 ఏడాదిలో ఈ మూడు రాశుల వారికి ఎలా ఉందో తెలియజెప్పే జాబితాను పంచుకుంది. ఈ మూడు రాశుల వారు వచ్చే ఏడాది బిజీబిజీగా గడుపుతారని సామ్ షేర్ చేసిన జాబితాలో ఉంది. అంతేకాదు ఈ రాశుల వారు వృత్తిపరంగా మెరుగుపడతారని, బాగా డబ్బులు సంపాదిస్తారని కూడా ఉంది. ఇంకా నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని పొందుతారట. పిల్లల్ని కూడా పొందుతారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న లక్ష్యాలను కూడా పూర్తి చేస్తారట. ఆదాయ మార్గాలు పెంచుకోవడం, మరిన్ని అవకాశాలు సొంతం చేసుకుని మానసికంగా, శారీరకంగా బలంగా ఉంటారని అందులో ఉంది. ఇందులో ఉన్నవన్నీ జరగాలని కోరుకుంటున్నట్లు సామ్ ఈ సందర్భంగా తెలిపారు.



# పెళ్లిలో అదిరిపోయే స్టెప్పులేసిన శోభిత



అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ జంట ఈ నెల 4న వివాహంతో ఒకటయ్యారు. అన్నపూర్ణ స్టూడియోలో కొద్దిమంది బంధువులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రస్తుతం శోభితకు సంబంధించిన వీడియో నెట్టింట్ వైరల్‌గా మారింది. పెళ్లి కూతురు గెటప్‌లో ఉన్న శోభిత పాటకు స్టెప్పులేసింది. అల్లు అర్జున్ 'సరైనోడు' చిత్రంలోని 'బ్లాక్ బస్టర్' సాంగ్‌కు స్టెప్పులేసింది. ఈ సందర్భంగా శ్రద్ధా నాకు పెళ్లవుతోంది.. నాకు సిగ్గేస్తోందంటూ.. అదే సమయంలో ఈ పాట ప్లే కావడంతో శోభిత స్టెప్పులేసింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతున్నది. ఈ వీడియోను చూసిన పలువురు శోభితను ప్రశంసించారు. పెళ్లిని బాగా ఎంజాయ్ చేశారని.. సంతోషంగా కనిపిస్తున్నారని పలువురు కామెంట్స్ చేయగా.. సింప్లీ సూపర్బ్ డ్యాన్స్ అంటూ మరికొందరు స్పందించారు.



# అభిమానులకు అజిత్ విజ్ఞప్తి

తమిళ అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్ తన అభిమానులకు మరోసారి విజ్ఞప్తి చేశాడు. తనను (కడవులే అజిత్) దేవుడు అజిత్ అని పిలవవద్దని తెలిపాడు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా స్పెషల్ నోట్ విడుదల చేశాడు. ఇటీవల మూవీ ఈవెంట్‌లలో లేదా మీటింగ్స్‌లలో నన్ను (కా.. అజితే) కడవులే అజిత్ అని పిలుస్తున్నారు. ఈ పిలుపు నాకు ఇబ్బందిగా అనిపిస్తుంది. నేను ఇలాంటివి జీర్ణించకోలేకపోతున్నాను. దయచేసి ఇలా పిలవడం ఆపండి. నేను నా పేరుతో మాత్రమే పిలవడానికి ఇష్టపడతాను. అజిత్ అని పిలవండి చాలు.. ఇతరులను ఇబ్బంది పెట్టకుండా కష్టపడి పని చేయండి. మీ ఫ్యామిలీని జాగ్రత్తగా చూసుకోండి మరియు చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఉండండి. అంటూ అజిత్ రాసుకొచ్చాడు. అయితే అజిత్ ఇంతకుముందు కూడా ఇలాంటి ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. తనను తలా అని పిలవవద్దంటూ అభిమానులను కోరాడు.

# మోహన్‌బాబు స్థిమితంగా లేరు : ఆస్పత్రి వైద్యులు



మంచు మోహన్ బాబు మంగళవారం రాత్రి ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులు ఇవాళ హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. మోహన్ బాబు ఆరోగ్య పరిస్థితి స్థిమితంగా లేదని తెలిపారు. 'మోహన్ బాబు స్థిమితంగా లేరు. మానసికంగా బాధపడుతున్నారు. ఏం జరుగుతోందో అర్థం చేసుకోలేని స్థితిలో ఉన్నారు. ఆయన ఎడమ కంటి కింద కమిలినట్టు గాయమైంది. కుడి వైపు కంటి కింద వాపు గుర్తించాం. ఇవాళ సిటిస్కాన్ చేయబోతున్నాం. ఆయన హైబీపీతో బాధపడుతున్నారు. హార్ట్ రేట్ కూడా ఎక్కువగా ఉంది. మరో రెండు రోజులు ఆయనకు ఆసుపత్రిలో చికిత్స చేయాల్సిన అవసరం ఉంది' అని కాంటినెంటల్ వైద్యులు వెల్లడించారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741